Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఏలూరు ELURU | సంపుటి : 01 | సంచిక : 299 | గురువారం | నవంబర్ 20, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :299 | Thursday | 20 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




బాబా శతజయంతి

## ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరం

- పుట్టపర్తి- శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ
- శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- శ్రీసత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని విడుదల చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
- హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగించిన ప్రధాని మోదీ



ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి : శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.బుధవారం శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" శ్రీ సత్యసాయిబాబా పాటించిన ప్రేమ, సేవా భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోంది.ఆయన జీవితమే వసుదైవ కుటుంబకం అనే భావనతో నడుస్తోంది .ఆయన శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 నాణెం, తపాలా బిళ్లలను విడుదల చేశాం.

2 పేజీలో..




ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి :

సేవ పరమో ధర్మః అనేది మన మూల జీవన విధానంలోనే ఉందని..లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించారని... బోధించడమే కాకుండా తాను ఆచరించడంతో పాటు ఆయన సంస్థలూ అదే పాటించేలా శ్రీ సత్యసాయి బాబా అందరిలోనూ స్ఫూర్తి నింపారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరయ్యారు.



## కరుణ, శాంతి, కర్మ అనే అంశాలపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలి



### భుజ్ భూకంపం సమయంలో సత్యసాయి బాబా చేసిన సేవలను మరువలేను : ప్రధాని మోదీ

- సత్యసాయి బోధించారు... చదివించారు... సేవలందించారు: సీఎం చంద్రబాబు
- మానవ సేవే మాధవ సేవ అని ఆచరించారు : సీఎం
- శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్
- శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

వీరితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, సవిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి చేరుకున్న ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు.

2 లో

రైతును రాజును చేసే బాధ్యత

## కూటమి ప్రభుత్వానిది



### హామీ మేరకు అన్నదాత సుఖీభవతో రూ.20 వేలు ఇస్తున్నాం

- భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా మారుద్దాం
- అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ చెక్కుల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : రైతును రాజుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుం టామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని మాచవరం మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పలు పంటలను పరిశీలించారు. ప్రాజెక్టు – కూరా సహకారంతో బొర్రపోతుపాలెం వాస్తవ్యురాలు కొక్కా ప్రభావతి పండించిన వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రతి క్షణం రైతులకు తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. డ్రిప్ ఇరిగేషన్, జీరో బడ్జెట్ ఫార్మింగ్ వంటి వ్యవసాయ పద్దతుల్ని కూడా ప్రోత్సహిస్తున్నాం.

2 లో



## చలి పంజా విసురుతుంటే

- భారీ వర్షాల అలర్ట్ ..!

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా విసురుతున్న వేళ. వాతావరణశాఖ మరో వాన వార్త చెప్పింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలను చలితో వణికిపోతున్నాయి.

- మిగతా 2లో..

ఇక్కడకు వచ్చినపుడల్లా బంగారూ అని

## బాబా పిలచినట్లుగా అన్పిస్తుంది

- మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు సత్యసాయి బాబా మనమధ్యే ఉంటారు
- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన బాటలో మనమంతా నడవాలి
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు
- భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి: ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయం... ఇక్కడికి వచ్చినప్పు డల్లా "బంగారు" అని బాబా గారు నన్ను పిలిచినట్లుగా అనిపిస్తుంది... మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ బాలీవుడ్ సినీనటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.

2 పేజీలో..



## టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెను ప్రమాదం

ప్రజాభూమి ప్రతినిధి, పెందుర్తి (విశాఖ) : విశాఖ సమీపంలో టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో విద్యుత్ లైన్ పనులు జరుగుతుండగా విద్యుత్ పోల్ పక్కకు ఒరిగింది. అదే సమయంలో ఆ మార్గంలో టాటానగర్ ఎక్స్‌ప్రెస్ వస్తుంది‌% లోకో పైలట్ అప్రమత్తమై రైలును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లపై స్తంభం పడటంతో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో దాదాపు గంట పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. రైల్వే సాంకేతిక నిపుణులు ఆ మార్గంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు.



## ఒక వ్యక్తి పదవులు మూడు



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి :

ఒక ప్రభుత్వ ఉద్యోగి మూడు కీలక పదవులు చేపట్టి రీజినల్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, అదే వ్యక్తి ఐదు జిల్లాలకు టూరిజం రీజినల్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ నెలల తరబడి కార్యాలయాలకు హాజరు కాకుండా వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేస్తున్నారని ప్రజలు, ప్రజ సంఘాలు, విమర్శకులు మండిపడుతున్నారు.

### కార్యాలయాల పనితీరు పతనం

- ఐదు జిల్లాలకు ఒక్కరే అధికారి
- నెలల తరబడి కార్యాలయాలకు డుమ్మా
- సమస్యలపై అసలు పట్టించుకోని వైఖరి

పలు కార్యాలయాల్లో జరుగుతున్న సమస్యలు, లోపాలు, సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులు ఏవీ తన దృష్టికి రావనట్టుగా వ్యవహరిస్తున్న ఈ అధికారి పై అధికారులను ప్రసన్నం చేసుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్లక్ష్యం, అసమర్థం, బాధ్యతారాహిత్యంతో ఆయన పాలనలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలే మూతపడే పరిస్థితికి చేరాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి.

2 పేజీలో..

## సంపాదకీయం


### కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ!



మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితుల య్యారు. కానీ ఇప్పడా పరిస్థితి లేదు. సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌం టర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాది మంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్దాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్లు భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్థానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

# ఒక వ్యక్తి పదవులు మూడు

స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తవుతున్నా, అడ్మిషన్లపై కనీస శ్రద్ధ చూపక కళాశాలను మూతబడే స్థాయికి తీసుకొచ్చారు. అంతేకాక, హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి 23 నెలలుగా వేతనాలు విడుదల చేయకపోవడంతో బాధిత సిబ్బంది కళాశాల గేటు ఎదుట నిరసనకు దిగారు.అయితే, ఈ పరిస్థితుల మధ్య కూడా ఆయన "తనకేమీ తెలియదు" అన్నట్టుగా వ్యవహరించడం ప్రజల్లో మరింత ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. తమకేమీ తెలియదు తమకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తూ కళాశాలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశారని ఆయనపై ఆరోపణలు. ప్రభుత్వ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో సీటులు ఖాళీ లేవని చెప్పే స్థాయిలో సంస్థను ఎదగనివ్వాల్సిన అధికారి అడ్మిషన్లు పడిపోవడం, సిబ్బంది సమస్యలు విషయంలో పూర్తిగా విఫలమైందేకాక, ప్రైవేట్ సంస్థలకు సహకరిస్తున్నారా? లేక వ్యవస్థను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విధమైన నిర్లక్ష్య వైఖరి, ప్రభుత్వ సంస్థల పతనానికి, ప్రైవేటు సంస్థల పెరుగుదలకు దారితీస్తుందంటూ విమర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ తరాల విద్య, అవకాశాలపై ఇలాంటి అధికారుల నిర్లక్ష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని, వెంటనే చర్యలు తీసుకుని బాధ్యతారాహిత్యానికి పాల్పడుతున్న వారిని పదవుల నుంచి తప్పించి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



### కరుణ, శాంతి, కర్మ అనే అంశాలపై

# ప్రతి ఒక్కరూ ఆలోచించాలి



ఆ తర్వాత కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ..."సత్యసాయి బాబా మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణ అభివృద్ధి, ప్రజలకు వైద్యం లాంటి సేవల్ని అందిస్తున్నారు. శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్ల మంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవా దళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తున్నాయి. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారు. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారు. సుకన్య సమృద్ధి యోజన కోసం వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోంది ట్రస్టు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ఉన్నాయి. రూ. 3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేల మంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. శ్రీసత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషంగా ఉంది. పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా పెను మార్పు వస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికి పైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారు అయ్యాయి. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులు ఉన్నాయి. గోవుల దానం లాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. గోసంపద ద్వారా పాల ఉత్పత్తి, పోషకాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలి. "అని ప్రధాన మంత్రి సూచించారు.

**బంగారూ...అంటూ భక్తులను పిలిచే శ్రీ సత్యసాయి బాబా సేవలు ఆదర్శనీయం: ముఖ్యమంత్రి**


ఈ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపం. లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన దారి. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో బాబా జీవించారు. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నాం. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్నే బోధించారు... ఆచరించారు... ఫలితం చూపించారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉన్నారని బాబా బోధించారు. నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారు. వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారు మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీసత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ'... అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుంది. బాబాతో నాకు ఎన్నో అనుభవాలు ఉన్నాయి. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారు. 102 సత్యసాయి విద్యాలయాలు...60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయి. రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారు. చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడర్నైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి స్ఫూర్తిని, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి. రాష్ట్రప్రభుత్వం భగవాన్ శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. "అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### బాబా శతజయంతి ఉత్సవాలు

# జరుపుకోవటం మనకు ఓవరం

మొదటి పేజీ తరువాయి

మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. వీటన్నిటినీ శ్రీసాయిబాబా బోధించారు. సేవా పరమో ధర్మః అనేని మన మూల జీవన విధానంలోనే ఉంది. లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని బోధించారు. ఆయనతో పాటు ఆయన సంస్థలూ అదే పాటిస్తూ వస్తున్నాయి . బాబా మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణ అభివృద్ధి, ప్రజలకు వైద్యం లాంటి సేవల్ని అందిస్తున్నారు. కోట్ల మంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు. సమాజం, ప్రజలను నిరంతరం ఆదుకోవటానికి సత్యసాయి నిరంతరం తపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవా దళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తున్నాయ. తాగునీరు, వైద్యం, విద్య, విపత్తు నిర్వహణ లాంటి. 3 వేలకు కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ప్రజలకు దాహార్తి తీర్చార. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలు బాబా నిర్మించారు .సుకన్య సమృద్ధి యోజన కోసం వేల మంది బాలికలకు ట్రస్ట్ ఆర్థికసాయం అందిస్తోంద. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ఉన్నాయి. రూ. 3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేల మంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వంద గిర్ జాతి గోవులను శ్రీసత్యసాయి ట్రస్టు పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషిస్తున్నాను. పేద ప్రజల జీవితాల్లో ఈ గోవుల ద్వారా పెను మార్పు వస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికి పైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారు అయ్యాయి. సమీపంలోని రైతులకు పెయ్యలను కూడా ఉచితంగా ఇస్తున్నాం. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులు ఉన్నాయి. గోవుల దానం లాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. తద్వారా పాల ఉత్పత్తి, పోషకాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయ. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయాల్సి ఉంది. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాల"ని ప్రధాని మోదీ అన్నారు.



# చలి పంజా విసురుతుంటే

ఎపి, తెలంగాణలో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక రాబోయే రెండు, మూడు రోజులు సాధారణ స్థాయి కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని ఐఎండి చెబుతోంది. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో అల్ప పీడనంతో దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన చేశారు. ఈ నెల 22 నుంచి రాష్ట్రంలో పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇప్పటికే తిరుపతి, తిరుచానూరు, తిరుమలలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఎపిలోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వాతావరణం మారింది. కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంనే వాతావరణం మారిందని అధికారులు చెబుతున్నారు. పుదుచ్చేరికి రెడ్ అలర్ట్ జారీ అయింది. తీరప్రాంతంలో అలలు ఎగసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లద్దని అధికారుల ఆదేశాలు జారీ చేశారు. పుదుచ్చేరి, కారేకాల్‌లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అటు తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాగపట్నంలో అత్యధికంగా 16 సెం.మీ వర్షపాతం నమోదయింది.

# రైతును రాజును చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

మచిలీపట్నం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 7526 మంది రైతులకు రూ.3.76 కోట్లు, పీఎం కిసాన్ ద్వారా 7217 మంది రైతులకు రూ.1.44 కోట్లు చొప్పున మొత్తంగా రూ.5.21 కోట్లు జమ చేశాం. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకోవడానికి మొన్నటి మొంథా తుపాను పరిహారం ప్రకటనే ప్రత్యక్ష నిదర్శనం. తుపాను సమయంలో ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు మేము సాయ శక్తులా ప్రయత్నించాం. తుపాను ప్రభావిత కుటుంబానికి రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందించాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో మేము ప్రజల్లోనే ఉండి అండగా నిలిచాం. మన నియోజకవర్గంలో 11వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని గుర్తించి, ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ.11.42 కోట్లు నష్టపరిహారం ఇవ్వబోతున్నాం.
రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. విశాఖలో జరిగిన పెట్టుబడి సదస్సులో సుమారు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారు. అది చంద్రబాబు బ్రాండ్. ఒకప్పుడు అనంతపురంకు కియాను తీసుకొస్తే.. గతంలో ఎకరం లక్ష ఉన్న ప్రాంతంలో ఇప్పుడు కోటికి పెరిగిపోయింది. మళ్లీ ఏపీకి పెట్టుబడులు తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు అనేక రకాలుగా ప్రయత్నించారు. 25 రకాల పాలసీలు తీసుకొచ్చారు. పరిశ్రమలకు అనుమతుల గురించి స్పష్టంగా వివరించడంతో గూగుల్ లాంటి కంపెనీ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏపీకి వచ్చింది. ఐటీని తీసుకొచ్చి మన యువతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారు. అటువంటి నాయకుడి అడుగుజాడల్లో నడవడం మన అదృష్టం. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. హామీ మేరకు పెన్షన్లను తొలి నెలలోనే రూ.4000కు పెంచాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలన్నీ పక్కాగా అమలు చేసి చూపించాం. ఈ రోజు అన్నదాతసుఖీభవ పథకం కింద 48 లక్షల మంది రైతులకు రూ.7 వేల చొప్పున రెండో విడత జమ చేశాం. గుంతలు లేని రోడ్లు సాకారం చేసి చూపించాం. ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా చంద్రబాబు నాయుడు క్షణక్షణం రాష్ట్ర అభివృద్ధికి తాపత్రయపడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ జడ్పీటిసి లంకే నారాయణ ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇక్కడకు వచ్చినపుడల్లా బంగారూ అని బాబా పిలచినట్లుగా అన్పిస్తుంది

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈరోజు కేవలం వేడుక కాదు, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణం. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణం. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చారిత్రాత్మక శతాబ్ది ఉత్సవాల నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు. బాబా గారి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టం. మనం నిజం మాట్లాడితే, సత్యసాయిబాబా మనతోనే ఉంటారు. భగవాన్ చెప్పినట్లు.. సేవే కులం... సమానత్వమే మతం...ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు పవిత్రమైనవి. సత్యసాయి చూపించిన మార్గం 'అందరినీ ప్రేమించు %–% అందరికి సేవ చేయి'... 'ఎప్పటికీ సహాయం చేయి – ఎవరినీ బాధించకు'.. ఆయన చూపిన బాటలో మనమంతా నడవాలి. "నా జీవితం నా సందేశం" అని ఆయన జీవితాన్ని మనకు పాఠంగా నేర్పారు.

ఒక మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం... నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతిరూపంగా విరాజిల్లుతోంది. బాబాగారి జీవితం...ఖండాలు, సంస్కృతులు, విశ్వాసాలు, వయసుతో సంబంధం లేకుండా లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోంది. బాబా గారి బోధనలు ప్రపంచ ప్రేమ, సమత, స్వార్థరహిత సేవను నిర్వచిస్తూ ప్రతి మనిషికి సందేశం అందిస్తుంది. భగవాన్ చూపిన పవిత్ర మార్గాన్ని అనుసరిస్తూ, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు సమాజానికి విశేషమైన సేవలను అందిస్తున్నాయి. బాబా చూపిన కరుణను మార్గదర్శకంగా తీసుకొని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాదిమందికి పునర్జన్మ నిస్తున్నారు.

సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా సేవలందిస్తున్నాయి. సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను, పట్టణాలు, గ్రామాలు,




మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయి. నేటి యువత సాంకేతికత ం కరుణ, ఆవిష్కరణ ం సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలి. మీరు నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలి. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్ లకు నేడు నైతిక మేథస్సు అవసరం.

**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యువతకు ఇచ్చిన సందేశం ఇదే.**

పేదలకు ప్రేమతో సహాయం అందించాలి అని బాబా చెప్పిన మాటలు నాకు స్ఫూర్తి. భగవాన్ చెప్పినట్లుగా %–% పిల్లలకు చిన్నప్పటి నుండే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో దేవుడుని చూశారు భగవాన్. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడు అయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. ఇది భగవాన్ కి మనం శతజయంతి సందర్భం గా ఇచ్చే ఘన నివాళి. కేంద్ర ప్రభుత్వం భగవాన్ సత్యసాయి పేరుతో ప్రత్యేకంగా రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి... ఏపీ ప్రజలు, సత్యసాయి భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు.

# జిల్లాను వెట్టి చాకిరీ రహిత జిల్లాగా మారుద్దాం

**వెట్టి చాకిరి చేయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**
**వెట్టి చాకిరి నిర్మూలనకై జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
వెట్టి చాకిరి నిర్మూలనకై జిల్లాస్థాయి నిఘా & పర్యవేక్షణ సంఘాన్ని (విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ) ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ చెప్పారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వెట్టి చాకిరి నిర్మూలనపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... జిల్లాస్థాయి కమిటీ కి కలెక్టర్ చైర్పర్సన్ గా, జాయింట్ కలెక్టర్ కన్వీనర్ గా ఉంటారని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, పిడి డిఆర్డిఏ, పిడి డ్వామా, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ, పోలీస్ శాఖ ల ప్రతినిధులు, ఇద్దరు సామాజిక కార్యకర్తలు, ఎస్సీ లేదా ఎస్టి వర్గాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కమిటీకి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ఈ కమిటీ గ్రామాలు, పట్టణాలలో వెట్టి చాకిరి బాధితులను గుర్తించి, సంబంధిత వ్యక్తులపై చర్యలకై జిల్లా కలెక్టర్ కు నివేదిస్తుందని, ఆ బాధితుల పునరావాసానికి సూచనలిస్తుందని చెప్పారు. ఋణం వసూలుకై వేసిన కేసుల విషయంలో బాధితులకు మద్దతుగా నిలుస్తుందన్నారు.

వెట్టి చాకిరి చేయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో వెట్టి చాకిరి లేకుండా చర్యలు చేపట్టాలని, వెట్టి చాకిరి నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ సంఘం నోడల్ అధికారి & కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ జి. ధనలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, డిఆర్డిఏ పిడి నాంచారరావు, డిపిఓ లావణ్య కుమారి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రియాంక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ కీర్తి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఊడవ గండ్లలో కొత్త మార్గాలు..



## ప్రజాస్వామ్యంతో ముందడుగు వేసిన గ్రామసభ!

ప్రజాభూమి తొండూరు:
స్వామిత్వ పంచాయతీ రాజ్‌తో గ్రామాభివృద్ధికి నూతన దిశ ఊడవగండ్ల గ్రామంలో నిర్వహించిన స్వామిత్వ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక గ్రామసభ గ్రామానికి కొత్త ఊపునిచ్చింది. గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమా ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో, విస్తృత ప్రజాస్పందన కనిపించింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, “గ్రామాభివృద్ధి కోసం మా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. గ్రామంలో ఎదురయ్యే సమస్యలకు తక్షణమే స్పందిస్తానని, ప్రజావసరాల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాననీ” హామీ ఇచ్చారు.గ్రామస్తులు కూడా తమ సమస్యలు, అభిప్రాయాలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో ధైర్యంగా వెల్లడించారు.



రహదారుల అభివృద్ధి, త్రాగునీటి లోటు, విద్యా సదుపాయాల మెరుగుదల వంటి ముఖ్యాం శాలు గ్రామసభలో చర్చకు వచ్చి, కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహం తీసుకొచ్చాయి.నిర్వాహకులు మాట్లాడుతూ, ఇటువంటి స్వామిత్వ పంచాయతీ రాజ్ గ్రామ సభలు భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మార్గదర్శకాలు అవుతాయని, ఊడవగండ్ల ప్రజల ఆశయాలను నెరవేర్చే దీపస్తంభాలుగా నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక ఒకటవ సచివాలయంలో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా 21వ విడత నిధులు విడుదల చేశారని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా 11 కోట్లు పైగా రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ విడత కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రూ.2000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. ఈ విడతతో దేశంలోని 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని అన్నారు. పీఎం కిసాన్ యోజన ప్రారంభం నుండి ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులు నేరుగా జమ చేయబడ్డాయని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఐదు వేల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వాడి మన దేశ ఆర్థిక ప్రగతిని పెంపొందించాలని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ శక్తి సామర్థ్యాలను చూపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రెడ్డి వాణి, శివరంజని హార్టికల్చర్ అసిస్టెంట్ అసిస్టెంట్ మహేష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.




## దళితు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు ఆపాలి

### -రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్
దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు పెచ్చు పెరిగిపోయాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూ పురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఆపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో లౌకిక విధా నాన్ని కాపాడాలని, మత విద్వేషాలు ఆపి ప్రజలందరికీ స్వేచ్ఛ కల్పించి, రాజ్యాంగ హక్కులను కాపా డాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. దళితులు,గిరిజనులు, మైనార్టీలపైనా దాడులు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని దుయ పట్టారు. ఈ మేరకు రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హిం దూపురం సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు చౌలురు రవికుమార్, నరసింహమూర్తి, చాంద్ బాషా, శ్రీనివాసులు ముత్యాలప్ప, సురేష్, మాబ్జాన్, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రంథాలయ అధికారి ఏవి ప్రకాష్ రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు



58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీమతి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా పుట్లూరు శాఖ గ్రంథాలయం నందు శ్రీమతి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి . సరోజ , మండల ప్రజా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయుడు నాగేశ్వర్ రెడ్డి, పెద్ద నారాయణరెడ్డి , పాల్గొని వారు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఉండే పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు అలవర్చుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా జాప్ 33 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి
అనకాపల్లి:



అనకాపల్లి జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) 33 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి రొట్టెలు పళ్ళు పంచడం జరిగింది. జాప్ ఫౌండర్ ఉప్పల్ లక్ష్మణ్ గారు రాష్ట్ర అధ్యక్షులు రవితేజ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ కృష్ణారావు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ తాడి రామకృష్ణ మరియు అధ్యక్షులు డాడీ వెంకట్రావు కార్యదర్శి ఎన్.అజయ్ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు వివిధ వర్గాల వారు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లకు అండగా జాప్ ఘనంగా 33 వ స్థాపక దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,
విజయవాడ :



జర్నలిస్టులకు అండగా జర్నలిస్ట్స్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఉంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. వి. ఎస్.ఆర్. పున్నం రాజు పేర్కొన్నారు. జాప్ 33వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకల్లో భాగంగా బందర్ రోడ్డు ఆకాశవాణి ఎదురుగా ఉన్న విజయవాడ యూనియన్ ప్రధాన కార్యా లయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వ హించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుం చి వచ్చిన జాప్ రాష్ట్ర నేతలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్నంరాజు మాట్లాడుతూ ,మాట్లాడుతూ యూనియన్ భాగస్వామ్యంతో విలేకరుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల జర్నలిస్టులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఎక్రిడిటేషన్ కమిటీలను త్వరగా ఏర్పాటు చేయడంతో పాటు పాత్రికేయుల భీమా సదుపాయాన్ని విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.




జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ కమిటీలలో ఎప్పటినుంచో జాప్ కు ప్రాతినిధ్యం ఉందని చెప్పారు. అన్ని రకాలుగా నిరాదరణకు గురవుతున్న పాత్రికేయలను ఆదుకునేందుకు ప్రభుత్వం పాత్రికేయులకు పెన్షన్ పథకాన్ని కూడా వర్తింపజేయాలని కోరారు. ప్రెస్ అకాడమీ అందర్నీ కలుపుకుపోవాలిరాష్ట్రంలో ప్రెస్ అకాడమీ ఒక యూనియన్ జేబు సంస్థలా పని చేయటాన్ని సమావేశం ఖండించింది. అన్ని యూనియన్లను కలుపుకొని పాత్రికేయులు అందరికీ సంక్షేమానికి పాటుపడాల్సిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ప్రెస్ అకాడమీ పాలక వర్గం కేవలం ఒక యూనియన్ కే వంత పాడటం విడ్డూరమని సమావేశం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి దీనిని సరిదిద్దాలని కోరింది. జాప్ రాష్ట్ర కోశాధికారి ఏడుకొండలు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డి వెంక రెడ్డి , రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడుకొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, వేణు వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
మేజర్ కాలువలో పూడికతీత పను లను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ బుధవారం లాంఛనంగా ప్రారం భించారు.జగ్గయ్యపేట మండలం మల్కాపురం వద్ద నుండి ఇందుగుపల్లి వైపు ప్రవహించే మేజర్ కాలువలో తూటికాడలు, సిల్ట్ భారీగా పేరుకుపోవడం వల్ల ఆయకట్టు పరిధిలోని మల్కాపురం, ఇందుగుపల్లి, రామచంద్రాపురం వంటి గ్రామాల చివరి పొలాలకు నీరు చేరక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఆయా గ్రామాల రైతులు మరియు రైతు నాయకులు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి తెలియజేయగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాలువ పూడికతీత కోసం నీటి సంఘం అధ్యక్షులు మేడూరి రమేష్ ని ఆదేశించారు. బుధవారం పూడికతీత పనులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కొబ్బరికాయ కొట్టి పూడికతీత పనులను ప్రారంభించారు. త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి రాబోయే పంట సీజన్‌కు రైతులకు తగినంత నీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాజగో పాల్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి అధికారులు , డిసి కెనాల్ చైర్మన్ ఏలూరి గోపాలరావు, వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, కొఠారి రాంబాబు, చావా నాగేశ్వరరావు, మొుల కృష్ణారావు, అలసకాని నవీన్, గుత్త నాగేశ్వరరావు, పల్లెబోయిన నాగరాజు, అత్తులూరి కృష్ణ, అలాగే వివిధ గ్రామాల రైతులు, రైతు నాయకులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట 14వ వార్డులో సి ఆర్ డి ఏ మరియు 15వ ఫైనాన్స్ నిధులు సుమారు 30 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ బుధవారం పరిశీలించారు. పనుల నాణ్యత పురోగతి ప్రజలు కలిగే ప్రయోజనాలను సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు నకరికంటి వెంకట్, ఎన్ ఎస్ పి ,డిసి కెనాల్ చైర్మన్ ఏలూరు గోపాలరావు మాజీ కౌన్సిలర్ మారేపల్లి సౌరి మాజీ మార్కెట్ యార్డ్ కౌన్సిలర్ మల్లెల కొండయ్య, నేతలు కర్ల జ్యోజి, మల్లెల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# మామిళ్లపల్లె నరవ దళితులకు సిపిఐ అండగా ఉంటాం



**రెవిన్యూ కార్యాలయాన్ని అవినీతికి కేరాఫ్ గా మార్చడం సిగ్గుచేటు**
**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ రెవిన్యూ అధికారులపై ఆగ్రహం**

ప్రజాభూమి పోరుమామిళ్ల:
కలసపాడు మండలం మారేళ్ళ పల్లె నరవ దళితులకు. కుత వేటు దూరములో ఉన్నటువంటి 2707/లో సుమారు 285 ఎకరాలు ప్రభుత్వ బంజరు భూమి ఉండగా ,, గత ప్రభుత్వంలో ఉన్నటువంటి వైసీపీ నాయకులు యదేచ్ఛగా రాత్రికి రాత్రి జెసిబిలు , డోజర్లు పెట్టి చదును చేసి, బొప్పాయి ,జామ, మామిడి తోటలు పండిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు కనపడలేదా అని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికేఎంయు) కడప జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం సిపిఐ - వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కబ్జా అయిన ప్రభుత్వ భూములను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండలు పిండిని చేస్తూ మండల ప్రముఖ వైసీపీ నాయకులు అయినా పురుషోత్తం రెడ్డి , రెవెన్యూ అధికారులను లోపరుచుకుని అధికార ఆర్థిక అండదండలతో, భూములు కొల్లగొట్టినప్పటికీ ఎందుకు రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని తక్షణమే ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి , సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేకుంటే సోమవారం నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.



మండలంలో ఇదేవిధంగా అన్ని గ్రామాల్లో కూడా భూ అక్రమంలో జరుగుతున్నాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి భూములను కాపాడుతామని, ఒకవైపు ప్రగల్బాలు పలుకుతా ఉంటే దాదాపు 280 ఎకరాల అటవీ భూమికి రెక్కలు వస్తే రెవెన్యూ అధికారులు కానీ అటవీ అధికారులు చోద్యం చూస్తున్నారు అని వాస్తవానికి నరవ దళిత దళిత వాడలో 50 సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ ఏ ఒక్క దళితునికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి మూడు సెంట్లు స్థలం దక్కలేదని ఆ దళితులకు భూములు ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు అవిశ్రాంత పోరాటం నిర్వహిస్తామని రెవిన్యూ అధికారులు ఇవ్వక పోతే ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి ప్రతి పేద వాడికి మేమే పద్దుతామని ఆయన హెచ్చరించారుకలసపాడు రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో, ఆర్ ఐ, తాసిల్దారి వరకు ముడుపులు తీసుకోవడం పరిపాటిగా మారిందని , అందుకే ఇంత పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరుగుతున్నాయని వీటిపై బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఒక టాస్ స్పోర్ట్స్ టీం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సహాయ కార్యదర్శి పి.వి.రమణ, కలసిపాడు మండల కార్యదర్శి సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, సనమాల చెన్నయ్య, సఫా, చాంద్ భాష, చిన్నప్ప,,, గ్రామ ప్రజలు హృదయ రాజు, బాలయ్య, వీరేంద్ర చంద్రశేఖర్, అభినయ్, పెద్ద నాగయ్య, మరియమ్మ, జ్యోతి, రమేష్ కొత్తపల్లి భాస్కరు అదేక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

గురువారం 20, నవంబర్ 2025


# నష్టాల ఊబిలో కూరుకుపోతున్న సొసైటీలు

- ప్రభుత్వం మించి, రైతుల నుంచి బకాయిలు చెల్లిస్తేనే గట్టెక్కేది
- జప్తు విధానం తీసుకురావాలని డిమాండ్

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

అన్నదాతకు పెట్టుబడులు పెట్టి సాగుకు సహకరించాలనే సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో గ్రామీణ ప్రాంతాల లో స్థాపించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు అటు రైతుల నుంచి, ఇటు ప్రభుత్వం నుంచి సరైన సహకారం కొరవడడంతో కొన్ని సొసైటీలు నష్టాలు ఊబిలో కూరుకు పోతున్నాయి. ఒకవైపు సహకార సంఘాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ధాన్యం కమిషన్ సొమ్ములు రాకపోవడం మరొకవైపు రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించుక పోవడం తో సహకార సంఘాలు నష్టాల్లో కూరుకు పోయి, లక్ష్యాలును చేరకోలేకపోతున్నాయి. ఇదే కోవలోకి పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం కాజ వ్యవసాయ సహకార పరపతి సంఘం కూడా వచ్చిందని చెప్పొచ్చు. ఈ సొసైటీ కి ధాన్యం కమిషన్



సొమ్ములు ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు రూ. 40 లక్షలు, జిల్లాలు విడిపోయాక మరో నాలుగు లక్షలు రూపాయలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఇక రైతుల నుంచి రావాల్సిన బకాయి సొమ్ములైతే రూ. 50 లక్షలు రావాల్సి ఉంది. ఈ మొత్తం 94 లక్షలు రూపాయలు సొసైటీకి రైతుల నుంచి, ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది అని తెలిసింది. ఈసొమ్ములు రాకపోవడంతోను, సొసైటీ నిర్వహణ ఖర్చులు తప్పకపోవడంతో ప్రస్తుతం ఈ సొసైటీకి రూ. 20 లక్షలు వరకు నష్టాలు వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం మీద సొసైటీలు నష్టాలు ఊపులోకి చేరుకోవడానికి ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు రుణాలు తీసుకున్న రైతులేనని చెప్పక తప్పదు అంటున్నారు పలువురు రైతులు.

**జప్తు విధానం తీసుకొస్తే తప్ప మొండి బకాయిలకు మోక్షం లేదు**

రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలు చెల్లించకుండా ఉండి మొండికేయడంతో రుణాలు పేరుకు పోతున్నాయి. గతంలో మాదిరిగా ఆస్తులపై జప్తు విధానం తీసుకొస్తే తప్ప మొండి బకాయిలు వసూలు కావని పలువురు చెబుతున్నారు. ఈ విధానం వల్ల రుణాలు తీసుకున్న రైతులు బకాయిలు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తారని భయంతో సకాలంలో రుణాలు చెల్లించే వారిని చెబుతున్నారు. ఈ విధంగా ప్రస్తుత కాలం లో అమలు చేయకపోవడంతో రైతులు బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం అవలంబిస్తున్నారని అంటున్నారు.

**తక్షణమే ధాన్యం కమిషన్ సొమ్ములు విడుదల చేయాలి**

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీలకు రైతులు నించి ధాన్యం కొనుగోలు చేసినందుకుగాను రావాల్సిన కమిషన్ సొమ్ములు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సొసైటీలు నష్టాలు ఊబిలో కూరుకు పోవడానికి ఓ విధంగా ప్రభుత్వం కూడా ఈ విధంగా కారణం అవుతుందని పలు సొసైటీల చైర్మన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం నుంచి రావాల్సిన ధాన్యం కమిషన్ సొమ్ములు అయినా పూర్తి స్థాయి లో తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని పలు సొసైటీల చైర్మన్లు కోరుతున్నారు.

## మండలంలో గ్రంధాలయ వారోత్సవాలు

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**



పెదపాడు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం సందర్భంగా"మహిళా సాధికారత పై చర్చ" పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు జూనియర్ కాలేజీ లెక్చరర్లు కె.సుమతి సివిక్స్,కె.ఉదయలక్ష్మి ఒకేషనల్, కాలేజీ లైబ్రేరియన్ జి. పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా విద్యార్థినిలు క్రమశిక్షణ కలిగిన పౌరులుగా మెలగాలని,చెడు అలవాట్లకు పోకుండా, మంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని, మహిళలు ప్రతి విషయంలోనూ విజయం సాధించాలని, ఉద్యోగంలో, రాజకీయాలలో, కుటుంబ బాధ్యతలలో మహిళలు సాధికారత సాధించాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.అనంతరం జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు "తుఫానులు - వాటి వలన కలుగు నష్టాలు - తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు" గురించి"వ్యాసరచన" మరియు "వక్తృత్వం" పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలను డి. విజయలక్ష్మి హిస్టరీ లెక్చరర్,బి.భాను కుమారి ఇంగ్లీష్ లెక్చరర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పెదపాడు గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రంథాలయ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### సఫాయి కర్మ చారి వృత్తిలో ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు
## వాహనాలు మంజూరు చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సఫాయి కర్మచారి వృత్తిలో వున్న నిరుద్యోగ యువతకు వైస్ చైర్మన్ మరియు మేనేజింగు డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ షెడ్యుల్డు కులముల సహకార ఆర్థిక సంస్థ, తాడేపల్లి, అమరావతి ఆదేశాలు మేరకు, 2024వ సం.లో పంపిణీ చేసిన వాహనములలో ఏలూరు మునిసిపాలిటిలో పంపిణి చేసిన 4గురు (నాలుగు) వాహనముల లబ్దిదారులు యస్.సి కార్పోరేషన్ కార్యాలయమునకు చెల్లించవలసిన నెలవారి వాయిదాలు సక్రమముగా చెల్లించకపోవుటచే డిఫాల్టర్ అయినందున సదరు 4 వాహనములను స్వాధీనము చేసుకొనుట జరిగినది. కావున, సదరు వాహనములు ఆసక్తి కలిగి సఫాయి కర్మచారి వృత్తిలో వున్న నిరుద్యోగ యస్.సి./యస్.టి యువతకు మంజూరు చేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడ మైనది. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పథకం విలువ రూ.31,67,326/-లలో 45% సబ్సిడీ రూ.14,16,831/-లు పోను మిగిలిన ఋణము రూ.17,50,495/-లను 6% వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో ఒక్కొక్క వాయిదా నెలకు సుమారుగా రూ.32,250/-ల చొప్పున క్రమం తప్పకుండా యస్.సి కార్పోరేషన్, ఏలూరు కార్యాలయమునకు చెల్లించవలసి యున్నది.అభ్యర్ధులు అందరు యస్.సి./యస్.టి. కులమునకు చెందిన వారై ఉండవలెను. ఒక వాహనమును 5 గురు అభ్యర్థులు గ్రూపుగా ఏర్పడిన వారికి మాత్రమే వాహనం మంజూరు చేయబడును.5 గురు గ్రూపు సభ్యులు వారి యొక్క రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రములు ధరఖాస్తునకు జత పరచవలెను. 5 గురు గ్రూపు సభ్యులు సఫాయి కర్మచారి సర్టిఫికెట్లు తప్పనిసరిగా కలిగి ఉండవలయును.5 గురు గ్రూపు సభ్యులలో ఒకరికి హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి వుండవలయును.ప్రభుత్వ ఉద్యోగి ఒకరు హామీదారునిగా వుండవలెను.ఆసక్తి కలిగి, అనుభవం మరియు అర్హతలు గల అభ్యర్థులు నేరుగా, కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ, ఏలూరు కార్యాలయమునందు స్వయంగా గాని లేదా పోస్ట్ ద్వారా గాని ది.27-11-2025వ తేది లోగా ధరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది. జిల్లా లోని సఫాయి కర్మచారి నిరుద్యోగ యువత ఈ ఋణ అవకాశములను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందవలెనని కోరడమైనది. మరిన్ని పూర్తి వివరములకు మొబైల్ నెంబరు యం.శ్రీనివాసరావు, జె ఎ 9849842059 లేదా కె.సుగుణరావు, ఎ ఈ ఒ 9701355337 వారలను సంప్రదించవలసినదిగా కోరడమైనాది.

## ఎనిమిది మందిని అరెస్టు
## పదివేల రూపాయలు స్వాధీనం
## కోడి పందాల శిబిరంపై మెరుపు దాడి

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ములుగులంపల్లి గ్రామంలో కోడిపందాలు పైన రైడింగ్ చేసి 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై వి క్రాంతి కుమార్ చెప్పారు. వీరి నుండి పదివేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వాడితో పాటు రెండు కత్తులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల నిర్వహించిన, జోధాలు మట్కాలు నిర్వహించిన స్టేషన్కు తగు సమాచారం అందజేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. వీరి పైన గ్యాంబ్లింగ్ యాక్ట్ పైన కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## పేద వృద్ధురాలు దహన సంస్కారాల నిమిత్తం అయిదు వేలు నగదు అందించిన డాక్టర్ మనోజ్



**ప్రజా భూమి ప్రతినిధి - ముదినేపల్లి**

ముదినేపల్లి మండలంలోని పేరూరు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వీర్ల అంకమ్మ(80) వృద్ధాప్య సమస్యల వల్ల ఈరోజు తెల్లవారు జామున మరణించారు. నిరుపేద రాలైన అంకమ్మ మరణ వార్త విన్న అమరా వతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా 5,000/- వేల రూపాయలు నగదును.. మరణించిన అంకమ్మ సన్నిహితులకు దహన సంస్కారాల నిమిత్తం అందించారు.

## నరేగా నిధులతో సిసి రోడ్లను ప్రారంభించిన కామినేని



**ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి**

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలం సంఖర్షణపూరం, పెనుమల్లి మరియు గురజ గ్రామాలలో నరేగా నిధులుతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు మరియు పెనుమల్లి గ్రామములో దాతల సహకారంతో అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పని తీరుతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో పరుగులు పెడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సమస్యలు తీర్చేది... జాప్



**ప్రజా భూమి ప్రతినిధి -తణుకు**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో జాప్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తణుకు పట్టణంలోని సంధ్యా జ్యోతి ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి జాప్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆశ్రమంలోని తల్లులకు పండ్లు అందజేసి తమ వంతు సహాయంగా యూనియన్ పేరుతో కొంత మొత్తాన్ని నగదు రూపంలో విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని, అలాంటి వారికి చేయూతను అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృద్ధులను చేరదీసి, వారిని కంటికి రెప్పలా కాపాడుతూ, వారికి సేవలందిస్తున్న ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది సేవలు అమోఘం అన్నారు. అంతకుముందు పాలంగి లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం వద్ద సాయి మినీ ఫంక్షన్ హాలులో జాప్ యూనియన్ ఉమ్మడి జిల్లాల సర్వ సభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ కె. నరసింహారావు అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ముత్యాల పవన్ కుమార్ , ఆర్. అయ్యపరాజు, అట్లూరి సంజయ్, నాగరాజు, పి.పవన్, సుస్మిత తదితరులు మాట్లాడుతూ జిల్లాలో యూనియన్ మరింత గా బలోపేతం అయ్యేదిశగా పలు సూచనలు చేసారు. అలాగే 33ఏళ్ళుగా జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జాప్ ఫౌండర్ ఛైర్మన్ ఉప్పల లక్ష్మణ్ నేతృత్వంలో సాగుతున్న జాప్ ప్రస్థానాన్ని, వారి నిబద్ధత ను కొనియాడారు. వక్తలను జర్నలిస్ట్ ఎన్. శ్రీనివాసరావు వేదికపైకి ఆహ్వానించగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. సమావేశం అనంతరం ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు నూతన కమిటీలను సభ్యులందరి ఏకగ్రీవ ఆమోదంతో ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరి కరతాళ ధ్వనుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కాగా సమావేశం నిర్వహణకు తన వంతు సహకారన్నందించి భోజన, వసతి సౌకర్యం కల్పించిన ఉపాధ్యక్షులు నాగరాజుకి సమావేశం ధన్యవాదాలు తెలిపింది.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత ఎంపిపి రామి శెట్టి



**ప్రజా భూమి ప్రతినిధి-ముదినేపల్లి**

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో థీమ్-5, క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ నిరంతర ప్రక్రియగా కొనసాగిననాడే ఫలితాలు కనిపిస్తాయన్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో చెత్తను రోడ్ల ప్రక్కన వేస్తున్నారని దీనిపై స్థానిక గ్రామ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా చూసుకోవా లన్నారు. పారిశుధ్య పరిరక్షణతోనే ఆరోగ్య వంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అశోక్, ఏవో రమణారావు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీల పరిశుభ్రతపై వర్క్ షాప్



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

ప్రిన్సిపల్, డీపీర్క్ , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఏలూరు జిల్లా, ఏలూరు వారి ఆదేశానుసారం గ్రామ పంచాయతీల యందు పరిశుభ్రత అను అంశముపై కామవరపుకోట మండలంలోని అందరూ సర్పంచులకు, అందరూ ఉప సర్పంచులకు, అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్, వారికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కామవరపుకోట వారి అధ్యక్షతన ఒక రోజు శిక్షణా కార్యక్రమ నిర్వహించారు. శిక్షణా కార్యక్రమమునకు అందరూ సర్పంచ్లు, అందరూ ఉప సర్పంచ్లు, అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ , మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు , డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.సరళ కుమారి, పరిపాలనాధికారి యస్.యన్.బి సత్యవేణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ కొవ్వలి క్రీడాకారులు

**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**



2025/2026 నవంబర్, డిసెంబర్ లో జరుగు 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలలో బాస్కెట్బాల్, టేబుల్ టెన్నిస్, హాకీ, క్రీడల్లో జిల్లా పరిషత్ కొవ్వలి హైస్కూల్ కి చెందిన 13 మంది విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొంటున్నారని ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ, పిడి లు జె, సురేష్ కుమార్ ,గవ్వ శ్రీనివాసరావుతెలియజేశారు, వీరిని పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# సర్ సి.ఆర్.రెడ్డి కళాశాలలో ఘనంగా "మహిళా పారిశ్రామిక దినోత్సవం"

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



స్థానిక సర్ సి. ఆర్. రెడ్డి కళాశాల, సి.ఐ.ఐ.ఇ., ఈ.డి.సి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎం.బి.ఏ. మరియు ఐ.క్యూ.ఏ.సి., వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు మహిళా పారిశ్రామికవేత్తల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త, అపర్ణ జూట్ క్రియేషన్స్ అధినేత దర్శి అపర్ణ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలగా ఎదగాలని అందుకు మనకు ఆత్మవిశ్వాశం, నమ్మకం, నిర్దిష్టమైన ప్రణాళిక నైపుణ్యాలోచనలతో పాటు ఓర్పు కలిగి ఉండాలని అన్నారు. అలాగే సాంఘిక, సామాజిక, మార్కటింగ్ పరమైన అవగాహనతో ఉండి ఎదురయ్యే ప్రతీ సవాళ్ళను ధీటుగా ఎదురుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అనేకమైన ప్రోత్సాహకాలు మరియు బ్యాంకింగ్ రంగం ద్వారా ఋణాలు, సబ్సిడీలు మొదలయినవి అందిస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని విద్యార్ధులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె తను ఏవిధంగా పారిశ్రామికవేత్తగా జీవితాన్ని ప్రారంభించి ఎదిగిన విదానాన్ని విద్యార్ధులకు తెలియచేశారు.ఈ సందర్భంగా ఏ.పి. చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ స్కిల్ డెవలెప్మెంట్ చైర్పర్సన్ రాధిక మాట్లాడుతూ మన్ కుటుంబ వ్యవస్థలో నుంచి వచ్చే అలోచనలనే చిన్నచిన్న వ్యాపారాలుగా మలుచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగ వచ్చు అని అందుకు మీకు కావలసిన శిక్షణను మా స్కిల్ డెవలెప్మెంట్ ద్వారా అందిస్తున్నామని దానిని అంది పుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో బహుమతులు పొందిన పిజి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విద్యార్థులకు సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ మరియు పి.జి కళాశాలల కరస్పాండెంట్స్ డా. కె.ఎస్. విష్ణుమోహన్, శ్రీ కానాల శ్రీనివాసరావు, కళాశల ప్రిన్సిపాల్ డా. కె.ఏ. రామరాజు, పి.జీ డైరెక్టర్ డా. వి.ఆర్.ఎస్. బాబు యలమర్తి, సి.ఐ.ఐ.ఇ., ఈ.డి.సి, కో ఆర్డినేటర్ పాలి సుబ్బారావు, ఐ.క్యూ.ఏ.సి. కన్వినర్ డా. జి. రాము, డా. తేరా రాజేష్, ఈ.డి.సి సభ్యులు అధ్యాపకులు వి. శ్రీనివాస రావు, ఎం. ఉపేంద్ర, ఎం.బి.ఏ. డైరెక్టర్ డా. ఆర్. శ్రీనివాసరావు, డా. వై. సౌజన్య, యస్. శ్రీలత, యం. రాజు, పి. అపర్ణ ముఖ్య అతిధులైన మహిళా పారిశ్రామికవేత్తలను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న

# ఎంపీ భరత్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- రూ.1.16 కోట్లతో నిర్మించనున్న టెన్జెల్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.
- ఆధ్యాత్మిక పర్యాటకంలో భాగంగా శరవేగంగా వాడపల్లి అభివృద్ధి.






ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - భారతదేశంలో పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, వైజాగ్ ఎంపీ మతుకుమిల్లి భరత్ అన్నారు. బుధవారం ఆయన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడుతో కలిసి వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికారు. ఎంపీ భరత్, ఎమ్మెల్యే బండారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వారికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం వద్ద రూ.1.16 కోట్లతో నిర్మించనున్న టెన్జెల్ షెడ్ నిర్మాణానికి ఎంపీ భరత్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ, వాడపల్లి ఆలయం గతంలో కన్నా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీంలో రూ.96కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎమ్మెల్యే బండారు తెలిపారు. వాడపల్లి చారిత్రక నాటి ఆలయంగా కనిపిస్తుందని, స్థానిక నాయకుల కృషితో గణనీయంగా అభి వృద్ధి చెందుతుందని ఎంపీ శ్రీ భరత్ అన్నారు. గతంలో ఒకే క్యూలైనుకు అవకాశం ఉన్న ద్వారాలను వెడల్పు చేయడం ఇందుకు నిదర్శ నమన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకులను ఆకర్షించడంలో దేశంలో 3వ స్థానంలో ఏపీ ఉందని, ఎక్కువగా ఆధ్యాత్మిక పర్యాటకానికి మన రాష్ట్రానికి పర్యాటకులు వస్తున్నారన్నారు. తిరుమల, సింహాచలం, విజయవాడ మొదలైన దేవాలయాలతో పాటు వాడపల్లి కూడా ఆస్థాయిలో అభివృద్ధి సాధించడం ఖాయమ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ప్రభుత్వం ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని జనసేన సభ్యత్వానికి రాజీనామా.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

న్యాయవాది జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో కలపాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తూ తన జనసేన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజనసేన పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తూ గత సార్వత్రిక ఇన్నికలలో కూటమి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన నేను రామచంద్రపురం నియోజిక వర్గాన్నికి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష, అభీష్టం మేరకు కాకినాడ జిల్లాలో కుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా జనసేనపార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే త్వరలో వందలాదిమంది కార్యకర్తలతో జరుగనున్న ఉద్యమంలో కీలక పాత్ర పాంక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శి నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంటరీ) ఎన్నికైన వంటెద్దు వెంకన్ననాయుడు నివాసంలో బుధవారం జరిగిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముమ్మిడివరం మండపేట పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను మట్టపర్తి నాగేంద్ర, గొవ్వల రాజేష్ రాజులపూడి మురళి దొంగ చిన్న తిరుకోటి సతీష్ ములపర్తి శ్రీను గోపి రాజీరమేష్ దూడల ఫణి .ముషిని రాఘవేంద్ర .కేత భానుతేజ కల్వకోలను ఉమా.ములపర్తి శ్రీను. చెల్లుబోయిన నాని ఈతకోట శ్రావణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ డి ఎస్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

స్థానిక రేఖపల్లి ఏ.ఎస్.డి.ఎస్ కార్యాలయ ఆవరణ వద్ద ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి గాంధీబాబు ఆధ్వర్యంలో బుధవారం బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాల దినోత్సవం సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన విద్యార్థినిలు పలు గిరిజన పాటలకు, దేశభక్తి పాటలకు, పలు సాంస్కృతి కార్యక్రమాలకు నృత్యాలను ప్రదర్శించారు. చిన్నారులు చేసిన నృత్యాలు వీక్షక పాఠకులందరినీ అలరించాయి. ఈ బాలల దినోత్సవం వేడుకల్లో నాలుగు మండలాల్లోని వివిధ పాఠశాలల్లో క్రీడల్లో, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, పలువురు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందికి, ప్రశంసా పత్రాలు మెమొంటోలు, అదేవిధంగా పలువురు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ డాక్టర్, ఉత్తమ టీచర్, ఉత్తమ ఐసిడిఎస్ స్టాఫ్, ఉత్తమ విద్యార్థులు మరియు ఇతర రంగాలలో సర్వీస్ అందించిన 61 మందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఏ ఎస్ డి ఎస్ అధినేత ఫౌండర్ డైరెక్టర్ వి. గాంధీబాబు నీ అభినందించారు. ఈ సందర్భంగా వి.గాంధీ బాబు మాట్లాడుతూ బాలల వారోత్సవాలను సంస్థ నుండి ప్రతి సంవత్సరం వేడుకలుగా జరుపుతుందని, బాలల వికసించే పువ్వులు వారి హక్కుల ఉల్లంఘన లేదా భంగం కలుగకుండా అన్నీ ప్రభుత్వ శాఖలతో కలసి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టువంటి జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవిస్తూ, వారి మార్గదర్శకత్వంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పెరుగుతున్న వేధింపులను తట్టుకోని నిలబడాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసు కోవాలని, పిల్లల హక్కుల గురించి మరియు బాల్య వివాహం చేసుకుంటే వారి జీవితాలు ఎలా పాడవుతాయని విషయంపై వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా స్తానిక తహసిల్దార్ వై సరస్వతి మాట్లాడుతూ పిల్లల మనోవికాసం పెంపొందించే విధంగా 4 మండాలలోని పిల్లల డాన్సులు బాగున్నాయి అని, ఏ ఎస్ డి ఎస్ సంస్థ ప్రతి సంవత్సరం ఈ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించటం చాలా గొప్ప విషయమని అన్నారు. జరిగిన ఈ బాలల దినోత్సవం వద్ద అంగన్వాడీ టీచర్స్ పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు, రేఖపల్లి పి హెచ్ సీ వారు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీ నారాయణ, కూనవరం, ఐ.సి.డి.ఎస్ సీడీపీఓ వి. మల్లికా, సూపర్వైజర్ పద్మావతి, నాయోమిరాణి, వనజాక్షి, చింతూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ వి సత్యవతి, వెలుగు సీసీ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, కార్యదర్శి పాయం రామారావు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య, బీరపు ప్రకాశరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో సంచలనం రేపిన అమలాపురం పట్టణం, ఐ-మైండ్స్ స్కూల్ విద్యార్థిని కిడ్నాప్ ఉదంతంలో ముద్దాయికి 14 రోజుల రిమాండ్ విధింపు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

10.11.2025వ తేదీన, స్కూల్ నుంచి వస్తున్న 10సం.ల వయస్సు గల బాలికను, వరసకు మావయ్య అయిన మట్టపర్తి దుర్గా నాగ సత్యమూర్తి అలియాస్ చంటి అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి, బాలికను కిడ్నాప్ చేసి, అటునుంచి ఆమెను కాకినాడ తీసుకెళ్లి, బాలిక క్షేమంగా తిరిగి రావాలి అంటే తను పంపిన UPI QR code scanner కి డబ్బులు పంపించాలని, తల్లిదండ్రులను బెదిరించి, డబ్బులు గుంజుకున్న ముద్దాయి. అనంతరం, బాలిక తండ్రి కముజు వెంకటరమణ పిర్యాదు మేరకు, అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ కేసు నమోదు చేసిన అనంతరం, అమలాపురం డీఎస్పీ టి.ఎస్. ఆర్.కె.ప్రసాద్ యొక్క స్వీయ పర్యవేక్షణలో, పట్టణ సి.ఐ వీరబాబు , ఎస్సైలు టి.శ్రీనివాస్, జోషి లు మూడు టీంలుగా ఏర్పడి, కాకినాడ పరిసర ప్రాంతాలు, పి.గన్నవరం మండలం ముంగండ, పోతవరం, కారుపల్లి గ్రామాలలో రాత్రి సమయంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, కేసు నమోదు చేసిన 11 గం.లలోనే, కిడ్నాప్ కాబడిన బాలిక ఆచూకీ గుర్తించి, బాలికను ఆమె తల్లిదండ్రులకు క్షేమంగా తిరిగి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే.సదరు కేసులో బాలికను వదిలి పరారైన పి.గన్నవరం మండలం, ముంగండ గ్రామానికి చెందిన ముద్దాయి మట్టపర్తి దుర్గా నాగ సత్యమూర్తి అలియాస్ చంటి (25 సం.లు)ను, బుధవారం ఉదయం అమలాపురం పట్టణ సి.ఐ వీరబాబు పర్యవేక్షణలో ఎస్సై టి.శ్రీనివాస్ మరియు సిబ్బంది పోతవరం గ్రామంలో అరెస్ట్ చేసి, ముద్దాయి నుంచి నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, 2 సెల్ ఫోన్లు, బాలిక యొక్క స్కూల్ బ్యాగ్, లంచ్ బ్యాగ్, జత స్కూల్ షూలు స్వాధీన పరచుకొని, రిమాండ్ నిమిత్తం, అమలాపురం గౌరవ ఆడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు ముద్దాయి హాజరు పర్చగా, కోర్టు ముద్దాయి 14 రోజుల రిమాండ్ విధించటం జరిగింది. నిందితుడిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. ఈ కేసులో త్వరితగతిన స్పందించి, కిడ్నాప్ కాబడిన బాలిక ఆచూకీ గుర్తించి, ఆమె తల్లిదండ్రుల వద్దకు చేర్చి, వెను వెంటనే పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్ చేసి, కోర్టు ముందు హాజరుపర్చిన అమలాపురం పట్టణ సీఐ వీరబాబు, ఎస్సైలు శ్రీనివాస్, జోషి మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సి.ఐ. పి. వీరబాబు.

## ఉక్కు మహిళ భారతరత్న ఇందిరాగాంధీ 108వ జయంతి

### జగ్గంపేటలో నిర్వహణ-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట అంబేద్కర్ నగర్ నందు గల ఇందిరాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మరియు గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ఇందిరాగాంధీ విగ్రహాలకు జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ పూలమాల అలంకరించి అంజలి ఘటించారు. శ్రీమతి ఇందిరాగాంధీ అమర్ రహే అని నినదించారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రూపురేఖలు మార్చింది ఇందిరా గాంధీ అని, ల్యాండ్ సీలింగ్ చట్టాలను తీసుకువచ్చి భూ సంస్కరణ ద్వారా బడుగు బలహీన వర్గాలకు భూములు పంచి పక్కా గృహాలు నిర్మాణం చేయించి సమసమాజ స్థాపనకు పాటుపడింది శ్రీమతి ఇందిరా గాంధీ అని, బ్యాంకుల జాతీయం చేసింది శ్రీమతి ఇందిరా గాంధీ అని, కుల వివక్ష రూపుమాపే దానికి అనేకసార్లు చట్టాల్లో మార్పు తీసుకొచ్చింది శ్రీమతి ఇందిరా గాంధీ అని, ప్రపంచంలోనే అతి శక్తివంతమైనది భారతదేశము అని నిరూపించినది ఇందిరా గాంధీ అని కొనియాడారు. కాబట్టి లౌకిక మతసామరస్య సమసమాజం కావాలంటే రావాలంటే కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకు తెచ్చుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై భారతదేశంలో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడ చైతన్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేడుక ఏదైనా కొంత మేర సేవ కూడా చేయాలి.

### -డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

వేడుక ఏదైనా కొంతమేర సేవకుడా చేయాలని కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక పరివర్తన హోమ్ లో జరిగిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఈమేరకు సభ్యులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మరొక హెల్త్ అవేర్ సభ్యురాలు బాల త్రిపుర సుందరి కుమార్తె సాయి జయ మాధురి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి చిన్నారు ల మధ్య ఆనందంగా చిరంజీవి సాయి జయ మాధురి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి చిన్నారుల మధ్య ఆనందంతో జరుపుకోవటమ్ పిల్లలు ఆనంద పడ్డారు. ఈసందర్భంగా 60 జతలు బట్టలు,బిస్కెట్స్ స్వీట్స్ పంపిణీ చేశారు కార్యక్రమంలో బాల త్రిపుర సుందరి రామ దేవు దుర్గాప్రసాద్ లక్ష్మి దీపు, వీరబాబు మల్లుల పరివర్తన హోం నిర్వాహకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంస్కారం సంప్రదాయం,సంస్కృతి వంటి అలవాట్లను తప్పక చేసుకుని ముందుకు వెళ్లాలని డాక్టర్ చప్పిడి సూచించారు.

## దొమ్మలపాటి రాజీనామా



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని ప్రజాఅభీష్టం, కోరిక మేరకు కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం నాయకులు, రామ చంద్రపురం నియోజకవర్గం న్యాయవిభాగం కార్యనిర్వక కార్యదర్శి దొమ్మలపాటి సత్యనారాయణ తమ పదవికి రాజీనామా ప్రకటించారు. దీంతో విషయాన్ని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

## వి.ఎస్.ఎం కాలేజీ ప్రాంగణంలో విద్యార్థులుచే సంతకాలు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతృత్వంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం రామచంద్రపురం వివిఎస్ఎం కాలేజీ ప్రాంగణంలో వైయస్సార్ సిపి శ్రేణులు విద్యార్థులుచే సంతకాలు సేకరించారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యువజన ,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని, విద్యార్థులు, కార్యకర్తలతో కలిసి సంతకాలు సేకరించారు. అలాగే రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వం వైఖరి గురించి ఈసందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం ఎంపీపీ అంబటి భవాని, మున్సిపల్ చైర్పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి,కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, గాదం శెట్టి శ్రీధర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గొల్లపల్లి నవీన్,ఆలమూరు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఈదర తేజ, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారుబాబు, జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వెన్నేటి సుందర్ రామ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి,కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు పర్యాయపదం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా

- మంత్రి కందుల దుర్గేష్
- రాజమహేంద్రవరంలోని శ్రీ సత్యసాయి గురుకులం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవకు పర్యాయపదం, ప్రతిరూపమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్స్ సమీపంలోని గురుకులం రోడ్డులో ఉన్న శ్రీ సత్యసాయి గురుకులం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల హర్షధ్వానాల మధ్య మంత్రి కందుల దుర్గేష్ కార్యక్రమంలో ఉత్సాహవంతంగా గడిపారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు శ్రీ సత్యసాయి చిత్రపటాన్ని మంత్రి దుర్గేష్‌కు బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించి 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తోన్న శత జయంతి ఉత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తనను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు కమిటీ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రపంచ మానవాళికి ప్రవచనాలు బోధించడమే కాకుండా మానవసేవ కార్యక్రమాలని పెద్దఎత్తున నిర్వహించారన్నారు. వైద్యం, విద్య కోసం వైద్యాలయాలు, విద్యాలయాలు స్థాపించి ఎందరికో ఆరోగ్యాన్ని, విద్యను ప్రసాదించారన్నారు. పుట్టపర్తి మొదలుకొని రాష్ట్రంలో నీటి వసతి లేని మెట్ట ప్రాంతాల వరకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన మహానుభావులు సత్యసాయిబాబా అని వెల్లడించారు. సమాజ హితం కోసం, భవిష్యత్ జీవితాలు అందంగా తీర్చిదిద్దుకునేందుకు శ్రీ సత్యసాయి బాబా చూపించిన మార్గం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు బాల్యదశ నుండే సత్యసాయి ఆలోచన దృక్పథాన్ని అలవరుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి పిల్లల భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం భావితరాలకు మార్గదర్శకమని, ఆయన చూపించిన మార్గం అనుసరణీయమన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పుట్టపర్తికి వచ్చారన్నారు. 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వస్తున్నారని వెల్లడించారు. నవంబర్ 23న ఏపీ ప్రభుత్వం అధికారికంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు పెద్దఎత్తున నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీలో తాను ఒక సభ్యుడిని కావడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అంతకుముందు శ్రీ సత్యసాయి గురుకులం ఇంగ్లీష్ మీడియం పాఠశాలుకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు కమిటీ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు.

# అతిరథ మహారథులు, ప్రముఖులతో హిల్ వ్యూ స్టేడియం వేదిక కళకళ

### - పుట్టపర్తిలో ప్రశాంతంగా సాగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాల సంబరాలు

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల్లో భాగంగా బుధవారం పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అతిరథ మహారథులతో, హేమాహేమీలతో కళకళలాడింది. హిల్ వ్యూ స్టేడియంలోని ప్రధాన వేదికపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసీనులయ్యారు. పీఎంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి





కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ చక్రవర్తి, గ్లోబల్ సత్యసాయి ట్రస్టు అధ్యక్షులు నిమీష్ పాండ్య, ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ, ప్రసిద్ధ సినీనటి ఐశ్వర్యరాయ్, ప్రముఖ భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, రాష్ట్ర నోడల్ అధికారులు యం.టి. కృష్ణ బాబు, జి.వీర పాండియన్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సింగనమల రాప్తాడు ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, పరిటాల సునీత, ట్రస్టు సభ్యులు, అధికారులు, పెద్దఎత్తున విద్యార్థులు, సాయి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక నగర్ లో నూతన విద్యుత్తు లైట్లను ఏర్పాటు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని 25 వ వార్డు ప్రియాంక నగర్ నందు విద్యుత్ లైట్లు పడక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని వార్డ్ ఇన్చార్జ్ శారదమ్మకు తెలిపారు. ప్రియాంక నగర్ వార్డు ఇన్చార్ శారదమ్మ పర్యటించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్య ఉందని తెలపడంతో సచివాలయం సిబ్బందికి, విద్యుత్ అధికారుల సిబ్బందికి సమాచారాన్ని అందజేశారు. వార్డు సచివాలయం, విద్యుత్ అధికారులు స్పందించి వార్డులో విద్యుత్తు చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జ్ శారదమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచనల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ సూచనలతో వార్డులోని సమస్యలను పరిష్కరించామన్నారు. అనంతరం విద్యుత్ లైట్లు వేయడంతో వార్డులోని ప్రజలందరూ మంత్రి సత్య కుమార్ కు, హరీష్ బాబు, చంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీవీఎస్ పాఠశాల విద్యార్థి సునీల్ ఖోఖోలో రాష్ట్రస్థాయికి ఎంపిక

ప్రజాభూమి, ముదిగుబ్బ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలుర ఖోఖో జట్టు ఎంపికలో పీవీఎస్ పాఠశాల విద్యార్థి సునీల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం స్థానికంగా హర్షాతిరేకాలను రేపింది. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలకు చెందిన దాదాపు వందమంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఎంపికల్లో తీవ్రమైన పోటీ మధ్య తనదైన శైలి, వేగం, చురుకుదనం, వ్యూహాత్మక ఆటతో సునీల్ అందరి దృష్టిని ఆకర్షించాడు. చివరకు మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి జట్టులో స్థానం దక్కించుకుని పాఠశాల ప్రతిష్ఠను మరోసారి నిలబెట్టాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వెంగమనాయుడు మాట్లాడుతూ... "సునీల్ క్రీడల్లోనూ, చదువులోనూ సమాన ప్రతిభ చూపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అతని కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ప్రశంసనీయం. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అతడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల, తల్లిదండ్రుల పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్తాడని నమ్మకం ఉంది" అని తెలిపారు. అదేవిధంగా పీవీఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ మనీషా, ప్రధానోపాధ్యాయురాలు శోభ, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి యాదవ్, ఉపాధ్యాయుల బృందం సునీల్‌ను అభినందిస్తూ, అతడు జాతీయస్థాయికి ఎదగాల్సిన సామర్థ్యం ఉన్న క్రీడాకారుడని పేర్కొన్నారు. శిక్షణలో అతని క్రమశిక్షణ, క్రీడపై అంకితభావం, జట్టును నడిపించే నాయకత్వ లక్షణాలు ప్రత్యేకంగా నిలిచాయని వారు అభిప్రాయపడ్డారు. సునీల్ రాష్ట్రస్థాయి ఎంపికకు నిలవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. సహవిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అతనిపై గర్వాన్ని వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. స్థానిక క్రీడా వర్గాలు కూడా సునీల్ ప్రదర్శనపై ప్రశంసలు కురిపించి, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఆయన రాణించాలని ఆకాంక్షించాయి. రాష్ట్రస్థాయి పోటీలు వచ్చే నెలలో నిర్వహించనుండగా, సునీల్ అందుకు ప్రత్యేక శిక్షణను ప్రారంభించినట్లు పాఠశాల వర్గాలు వెల్లడించాయి. "ముదిగుబ్బ మండలం నుండి రాష్ట్రస్థాయికి ఇలాంటి ప్రతిభావంతులు వెలువడటం యువతలో క్రీడాస్ఫూర్తిని రెట్టింపు చేస్తుంది" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## వైయస్ జగన్ ను కలిసిన వైకాపా నేతలు

### -కార్యాలయంపై దాడి గురించి వివరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హిందూపురంలోని వైకాపా కార్యాలయం పై టిడిపి నాయకులు చేసిన దాడి సంఘటన, అనంతరం పరిణామాలు తదితర అంశాలను నేతలు అధినేతకు వివరించారు. అధైర్య పడకుండా పార్టీ పూర్వ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పార్టీ నేతలు అందరూ పార్టీ నేతలు అందరూ అండగా ఉంటారని, కార్యకర్తల్లో మనోధైర్యాన్ని మరింత నింపేందుకు కృషి చేయాలని అధినేత జిల్లా నేతలకు సూచించారు.

## సంస్కృతి, సంప్రదాయాలు, మన వారసత్వాన్ని కాపాడే బాధ్యత అందరిదీ

### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



తరతరాలుగా మన పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, మన వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు -2025లో భాగంగా హెరిటేజ్ వాక్ ను నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెరిటేజ్ వాక్ మార్గంలో వారసత్వ నడక సాగిన దారిలో కలెక్టరేట్, విక్టోరియా హాస్పిటల్, ఆర్ట్స్ కాలేజ్, జైల్, టవర్ క్లాక్, పీస్ మెమోరియల్ హాల్, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల మార్గాన్ని సందర్శించడం అభినందనీయమన్నారు. వృత్తి, ఉద్యోగ పని ఒత్తిడి నుండి శారీరకంగాను, మానసికంగాను ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే మన నిత్య జీవితము కోసం తగిన సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురము నగర మధ్య భాగానఉన్న పాత జైల్ 1882 సంవత్సరంలో ప్రారంభం కాగా, ఇది బ్రిటిష్ కాలపు కారాగార నిర్మాణ శైలికి ప్రతిబింబంగానూ, భారత స్వతంత్ర్య పోరాట కాలంలో రాయలసీమ స్వతంత్ర్య నిర్బంధ కేంద్రంగా ప్రాచుర్యం పొందిన ఈ జైల్ మన దేశ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కొన్ని సంవత్సరాల తరువాత మూసివేయబడిందన్నారు. హీనమైన స్థితిలో ఉన్న ఈ కట్టడాన్ని 143 సంవత్సరాల తరువాత జిల్లా కలెక్టర్ వారు ప్రజల సందర్శన కొరకు పునరుద్ధరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఈ జైల్ ను తీర్చిదిద్దారు. ఈ హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ చారిత్రక కట్టడాల గురించి ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.స్వామి నాయక్, జిల్లా పర్యాటక శాఖాధికారి జయకుమార్ బాబు, డిఈఓ ప్రసాద్ బాబు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ డి.పావని, డీఆర్డీఏ పిడి శైలజ, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ అనిల్ కుమార్, ఇంటాక్ కన్వీనర్ రామకుమార్, సభ్యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత వ్యవసాయం వైపు అడుగులు వేయాలి : పరిటాల శ్రీరామ్ పిలుపు

- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వవిడత చెక్కుల పంపిణీలో పాల్గొన్న శ్రీరామ్
- ధర్మవరం నియోజకవర్గంలో 39వేల మంది రైతులకు రూ.26.50 కోట్ల లబ్ది
- త్వరలోనే హెచ్చెల్సీ-హంద్రీనీవాను అనుసంధానం చేస్తాం
- పరిశ్రమలు ఎంత అవసరమో.. వ్యవసాయం కూడా అంతే అవసరమన్న శ్రీరామ్



ప్రజా భూమి, ధర్మవరం



వ్యవసాయం అన్నది రోజు రోజుకు తగ్గిపోతుందని... ఇది దేశానికే ప్రమాదకరమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గొట్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ పార్థసారథి, జనసేన ఇన్ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డి, రైతులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎంతో ఇబ్బంది పడ్డారని.. అలాంటి కష్టాల నుంచి సూపర్ సిక్స్ అనే ఒక బలమైన అస్త్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. దీనిపై ప్రజలు కూడా నమ్మి కనీవినీ ఎరుగని రీతిలో మనకు విజయాన్నందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టిందన్నారు. ఇందులో భాగంగా పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండో విడత కింద మరో 7వేల రూపాయలు అందుతుందన్నారు. దీనివలన రైతులు జీవితాలు బాగుపడతాయని తాము చెప్పడం లేదని.. కానీ రైతులకు ఎంతో కొంత సాయంగా ఇది ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో వ్యవసాయ భూమి ఎక్కువగా ఉందన్నారు. కానీ ఇటీవల చాలామంది రైతులు వ్యవసాయంలో గిట్టుబాటు ధరలురాక, పంటలు పండక.. సాగుకు దూరమవుతున్నారన్నారు. తమ భూములను ఏవైనా పరిశ్రమలకు ఇచ్చేద్దామా అన్న ఆలోచన ఎక్కువగా ఉందన్నారు. మనకి పరిశ్రమలు, ఐటి ఉద్యోగాలు వంటివి ఎంత ముఖ్యమో వ్యవసాయం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. ముఖ్యంగా యువత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గంలో చాలా ప్రాంతాలకు సాగునీరు అందుతోందన్నారు. ప్రస్తుతం హెచ్చెల్సీ నీరు తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాలకు అందడం లేదన్నారు. మంత్రి సత్య కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో హంద్రీనీవా, హెచ్ఎల్సీ కాలువలు అనుసంధానం చేసి మూడు మండలాలకు సాగునీరు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇది త్వరలోనే సాధ్యమవుతుందని పరిటాల శ్రీరామ్ అన్నారు....

## బటన్లు నొక్కి రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదు ఇది

- అన్నదాత సుఖీభవ 2వ విడత చెక్కుల పంపిణీలో పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గంలో 51,487మంది రైతులకు రూ.35.98 కోట్ల లబ్ది
- రైతులకు ఉలవలు పంపిణీ, రైతులతో ముఖాముఖి
- గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే
- మనకు జరిగిన మంచిని పదిమందికి చెప్పాలన్న పరిటాల సునీత



ప్రజా భూమి, ధర్మవరం

గత ప్రభుత్వంలో లాగా ఓవైపు బటన్లు నొక్కి.. ఇంకోవైపు రైతులను మోసం చేసే ప్రభుత్వం ఇది కాదని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2వ విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు రైతులు, నాయకులు అంతా ఆకుపచ్చ కండువాలు ధరించి పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. అనంతరం రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రైతు నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో చెరువుకు నీరు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే చెరువు నిండటం వలన పొలాలకు వెళ్లే దారుల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. కల్వర్టులు నిర్మిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. అనంతరం ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు సబ్సిడీపై ఉలవలు అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇటీవల ప్రధాని చేతుల మీదుగా సత్కారం అందుకున్న బత్తలపల్లి మండలం రాఘవపల్లికి చెందిన గంగమ్మకు అనే మహిళా రైతును ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడే గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ వంటి పంటలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రస్తుతం పంటల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈరోజు రైతుల కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇటీవల 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అందించామని.. ఇప్పుడు మరోసారి 7వేలు అందుతుండటంపై రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరో 6వేలు కూడా వారికి అందుతుందన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి పథకాలు అందించారన్నారు. ముఖ్యంగా రైతులకు చేసే సాయం విషయంలో చాలా నిబంధనలు పెట్టడమే కాకుండా కాగితాల్లో చూపి వారిని మోసం చేశారని అన్నారు. ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ అందుతోందన్నారు. రైతు సోదరులకు జరిగిన ఈ సహాయాన్ని ఎవరు మర్చిపోవద్దని.. పదిమందికి చెప్పాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రైతులంతా ఒకే రకమైన పంటలు సాగు చేసి నష్టపోతున్నారని.. అలా అంతా ఒకే పంట వేయకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉలవలు సబ్సిడీతో అందిస్తోందని... అవసరమైన రైతులు తీసుకోవాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు కావాలని వ్యవసాయ శాఖ మంత్రిని అడిగామని.. త్వరలోనే వాటిని అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వల్ల నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లోని చెరువులకు నీరు అందాయని భూగర్భ జలాలు కూడా గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. మేడాపురం గ్రామానికి సాగునీరు ఇచ్చేందుకు భూమి కూడా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడ రైతు భూమి ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని అభినందించారు. ప్రస్తుతం కొంతమంది రైతులకు ఈ పథకం అందలేదన్న ఆందోళన ఉందని.. అయితే ఇది గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే జరిగిందన్నారు. త్వరలోనే రీ సర్వే చేసి అందరికీ పథకం వర్తించేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు...

## శ్రీ సత్యసాయి బాబా సమాజానికి సూచించిన మార్గం స్ఫూర్తిదాయకం

### శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడి

ప్రజాభూమి, అనంతపురము



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సూచించిన మార్గం సమాజంలోని మానవాళి అంతటికీ స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పుట్టపర్తికి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హిల్ వ్యూ స్టేడియంలో కనువిందుగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశంలో సామాన్య భక్తుని వద్ద నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు కొలిచే ఏకైక దైవం సత్యసాయి బాబానే అని అన్నారు. సత్య సాయి బాబా సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను ఎప్పటికీ మరువలేమన్నారు. లక్షలాది మందికి బాబా సేవా కార్యక్రమాలు అందుతున్నాయన్నారు. ఆ మహనీయుని ఆశీస్సులు మనందరిపై ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### -శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోటీ తత్వానికి అనుగుణంగా విద్యా ర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా చైతన్య పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో వైజ్ఞానిక, శాస్త్ర విభాగాలదే అగ్రస్థానమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఆయా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కొనియాడారు. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపిక కావడం పట్ల అభినందించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు నాసాకిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, ఏ.ఓ. ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, నాసా ఇన్చార్జ్ శ్రీనివాసరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అతిరథ మహారథులు, ప్రముఖులతో హిల్ వ్యూ స్టేడియం వేదిక కళకళ

## - పుట్టపర్తిలో ప్రశాంతంగా సాగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవాల సంబరాలు

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాల్లో భాగంగా బుధవారం పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అతిరథ మహారథులతో, హేమాహేమీలతో కళకళలాడింది. హిల్ వ్యూ స్టేడియంలోని ప్రధాన వేదికపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసీనులయ్యారు. పీఎంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి





కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ చక్రవర్తి, గ్లోబల్ సత్యసాయి ట్రస్టు అధ్యక్షులు నిమీష్ పాండ్య, ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ, ప్రసిద్ధ సినీనటి ఐశ్వర్యరాయ్, ప్రముఖ భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, రాష్ట్ర నోడల్ అధికారులు యం.టి. కృష్ణ బాబు, జి.వీర పాండియన్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సింగనమల రాప్తాడు ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, పరిటాల సునీత, ట్రస్టు సభ్యులు, అధికారులు, పెద్దఎత్తున విద్యార్థులు, సాయి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక నగర్ లో నూతన విద్యుత్తు లైట్లను ఏర్పాటు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని 25 వ వార్డు ప్రియాంక నగర్ నందు విద్యుత్ లైట్లు పడక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని వార్డ్ ఇన్చార్జ్ శారదమ్మకు తెలిపారు. ప్రియాంక నగర్ వార్డు ఇన్చార్ శారదమ్మ పర్యటించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్య ఉందని తెలపడంతో సచివాలయం సిబ్బందికి, విద్యుత్ అధికారుల సిబ్బందికి సమాచారాన్ని అందజేశారు. వార్డు సచివాలయం, విద్యుత్ అధికారులు స్పందించి వార్డులో విద్యుత్తు చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జ్ శారదమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచనల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ సూచనలతో వార్డులోని సమస్యలను పరిష్కరించామన్నారు. అనంతరం విద్యుత్ లైట్లు వేయడంతో వార్డులోని ప్రజలందరూ మంత్రి సత్య కుమార్ కు, హరీష్ బాబు, చంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీవీఎస్ పాఠశాల విద్యార్థి సునీల్ ఖోఖోలో రాష్ట్రస్థాయికి ఎంపిక

ప్రజాభూమి, ముదిగుబ్బ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలుర ఖోఖో జట్టు ఎంపికలో పీవీఎస్ పాఠశాల విద్యార్థి సునీల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం స్థానికంగా హర్షాతిరేకాలను రేపింది. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలకు చెందిన దాదాపు వందమంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఎంపికల్లో తీవ్రమైన పోటీ మధ్య తనదైన శైలి,



వేగం, చురుకుదనం, వ్యూహాత్మక ఆటతో సునీల్ అందరి దృష్టిని ఆకర్షించాడు. చివరకు మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి జట్టులో స్థానం దక్కించుకుని పాఠశాల ప్రతిష్ఠను మరోసారి నిలబెట్టాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వెంగమనాయుడు మాట్లాడుతూ... "సునీల్ క్రీడల్లోనూ, చదువులోనూ సమాన ప్రతిభ చూపుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అతని కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ప్రశంసనీయం. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అతడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల, తల్లిదండ్రుల పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్తాడని నమ్మకం ఉంది" అని తెలిపారు. అదేవిధంగా పీవీఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ మనీషా, ప్రధానోపాధ్యాయురాలు శోభ, వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి యాదవ్, ఉపాధ్యాయుల బృందం సునీల్‌ను అభినందిస్తూ, అతడు జాతీయస్థాయికి ఎదగాల్సిన సామర్థ్యం ఉన్న క్రీడాకారుడని పేర్కొన్నారు. శిక్షణలో అతని క్రమశిక్షణ, క్రీడపై అంకితభావం, జట్టును నడిపించే నాయకత్వ లక్షణాలు ప్రత్యేకంగా నిలిచాయని వారు అభిప్రాయపడ్డారు. సునీల్ రాష్ట్రస్థాయి ఎంపికకు నిలవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. సహవిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అతనిపై గర్వాన్ని వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. స్థానిక క్రీడా వర్గాలు కూడా సునీల్ ప్రదర్శనపై ప్రశంసలు కురిపించి, భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఆయన రాణించాలని ఆకాంక్షించాయి. రాష్ట్రస్థాయి పోటీలు వచ్చే నెలలో నిర్వహించనుండగా, సునీల్ అందుకు ప్రత్యేక శిక్షణను ప్రారంభించినట్లు పాఠశాల వర్గాలు వెల్లడించాయి. "ముదిగుబ్బ మండలం నుండి రాష్ట్రస్థాయికి ఇలాంటి ప్రతిభావంతులు వెలువడటం యువతలో క్రీడాస్ఫూర్తిని రెట్టింపు చేస్తుంది" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వైయస్ జగన్ ను కలిసిన వైకాపా నేతలు

## -కార్యాలయంపై దాడి గురించి వివరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హిందూపురంలోని వైకాపా కార్యాలయం పై టిడిపి నాయకులు చేసిన దాడి సంఘటన, అనంతరం పరిణామాలు తదితర అంశాలను నేతలు అధినేతకు వివరించారు. అధైర్య పడకుండా పార్టీ పూర్వ అభివృద్ధి కోసం కృషి చేయాలని, పార్టీ నేతలు అందరూ పార్టీ నేతలు అందరూ అండగా ఉంటారని, కార్యకర్తల్లో మనోధైర్యాన్ని మరింత నింపేందుకు కృషి చేయాలని అధినేత జిల్లా నేతలకు సూచించారు.

# సంస్కృతి, సంప్రదాయాలు, మన వారసత్వాన్ని కాపాడే బాధ్యత అందరిదీ

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

తరతరాలుగా మన పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు, మన వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు -2025లో భాగంగా హెరిటేజ్ వాక్ ను నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెరిటేజ్ వాక్ మార్గంలో వారసత్వ నడక సాగిన దారిలో కలెక్టరేట్, విక్టోరియా హాస్పిటల్, ఆర్ట్స్ కాలేజ్, జైల్, టవర్ క్లాక్, పీస్ మెమోరియల్ హాల్, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనశాల మార్గాన్ని సందర్శించడం అభినందనీయమన్నారు. వృత్తి, ఉద్యోగ పని ఒత్తిడి నుండి శారీరకంగాను, మానసికంగాను ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే మన నిత్య జీవితము కోసం తగిన సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురము నగర మధ్య భాగానఉన్న పాత జైల్ 1882 సంవత్సరంలో ప్రారంభం కాగా, ఇది బ్రిటిష్ కాలపు కారాగార నిర్మాణ శైలికి ప్రతిబింబంగానూ, భారత స్వతంత్ర్య పోరాట కాలంలో రాయలసీమ స్వతంత్ర్య నిర్బంధ కేంద్రంగా ప్రాచుర్యం పొందిన ఈ జైల్ మన దేశ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కొన్ని సంవత్సరాల తరువాత మూసివేయబడిందన్నారు. హీనమైన స్థితిలో ఉన్న ఈ కట్టడాన్ని 143 సంవత్సరాల తరువాత జిల్లా కలెక్టర్ వారు ప్రజల సందర్శన కొరకు పునరుద్ధరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఈ జైల్ ను తీర్చిదిద్దారు. ఈ హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ చారిత్రక కట్టడాల గురించి ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.స్వామి నాయక్, జిల్లా పర్యాటక శాఖాధికారి జయకుమార్ బాబు, డిఈఓ ప్రసాద్ బాబు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ డి.పావని, డీఆర్డీఏ పిడి శైలజ, డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ అనిల్ కుమార్, ఇంటాక్ కన్వీనర్ రామకుమార్, సభ్యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# యువత వ్యవసాయం వైపు అడుగులు వేయాలి : పరిటాల శ్రీరామ్ పిలుపు

- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వవిడత చెక్కుల పంపిణీలో పాల్గొన్న శ్రీరామ్
- ధర్మవరం నియోజకవర్గంలో 39వేల మంది రైతులకు రూ.26.50 కోట్ల లబ్ది
- త్వరలోనే హెచ్చెల్సీ-హంద్రీనీవాను అనుసంధానం చేస్తాం
- పరిశ్రమలు ఎంత అవసరమో.. వ్యవసాయం కూడా అంతే అవసరమన్న శ్రీరామ్



ప్రజా భూమి, ధర్మవరం



వ్యవసాయం అన్నది రోజు రోజుకు తగ్గిపోతుందని... ఇది దేశానికే ప్రమాదకరమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గొట్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ పార్థసారథి, జనసేన ఇన్ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డి, రైతులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎంతో ఇబ్బంది పడ్డారని.. అలాంటి కష్టాల నుంచి సూపర్ సిక్స్ అనే ఒక బలమైన అస్త్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. దీనిపై ప్రజలు కూడా నమ్మి కనీవినీ ఎరుగని రీతిలో మనకు విజయాన్నందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టిందన్నారు. ఇందులో భాగంగా పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండో విడత కింద మరో 7వేల రూపాయలు అందుతుందన్నారు. దీనివలన రైతులు జీవితాలు బాగుపడతాయని తాము చెప్పడం లేదని.. కానీ రైతులకు ఎంతో కొంత సాయంగా ఇది ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో వ్యవసాయ భూమి ఎక్కువగా ఉందన్నారు. కానీ ఇటీవల చాలామంది రైతులు వ్యవసాయంలో గిట్టుబాటు ధరలురాక, పంటలు పండక.. సాగుకు దూరమవుతున్నారన్నారు. తమ భూములను ఏవైనా పరిశ్రమలకు ఇచ్చేద్దామా అన్న ఆలోచన ఎక్కువగా ఉందన్నారు. మనకి పరిశ్రమలు, ఐటి ఉద్యోగాలు వంటివి ఎంత ముఖ్యమో వ్యవసాయం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. ముఖ్యంగా యువత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ సహకారంతో ధర్మవరం నియోజకవర్గంలో చాలా ప్రాంతాలకు సాగునీరు అందుతోందన్నారు. ప్రస్తుతం హెచ్చెల్సీ నీరు తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాలకు అందడం లేదన్నారు. మంత్రి సత్య కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో హంద్రీనీవా, హెచ్ఎల్సీ కాలువలు అనుసంధానం చేసి మూడు మండలాలకు సాగునీరు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఇది త్వరలోనే సాధ్యమవుతుందని పరిటాల శ్రీరామ్ అన్నారు....

# బటన్లు నొక్కి రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదు ఇది

- అన్నదాత సుఖీభవ 2వ విడత చెక్కుల పంపిణీలో పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గంలో 51,487మంది రైతులకు రూ.35.98 కోట్ల లబ్ది
- రైతులకు ఉలవలు పంపిణీ, రైతులతో ముఖాముఖి
- గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే
- మనకు జరిగిన మంచిని పదిమందికి చెప్పాలన్న పరిటాల సునీత



ప్రజా భూమి, ధర్మవరం

గత ప్రభుత్వంలో లాగా ఓవైపు బటన్లు నొక్కి.. ఇంకోవైపు రైతులను మోసం చేసే ప్రభుత్వం ఇది కాదని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2వ విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు రైతులు, నాయకులు అంతా ఆకుపచ్చ కండువాలు ధరించి పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. అనంతరం రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రైతు నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో చెరువుకు నీరు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే చెరువు నిండటం వలన పొలాలకు వెళ్లే దారుల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. కల్వర్టులు నిర్మిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. అనంతరం ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు సబ్సిడీపై ఉలవలు అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇటీవల ప్రధాని చేతుల మీదుగా సత్కారం అందుకున్న బత్తలపల్లి మండలం రాఘవపల్లికి చెందిన గంగమ్మకు అనే మహిళా రైతును ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడే గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ వంటి పంటలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రస్తుతం పంటల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈరోజు రైతుల కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇటీవల 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అందించామని.. ఇప్పుడు మరోసారి 7వేలు అందుతుండటంపై రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరో 6వేలు కూడా వారికి అందుతుందన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి పథకాలు అందించారన్నారు. ముఖ్యంగా రైతులకు చేసే సాయం విషయంలో చాలా నిబంధనలు పెట్టడమే కాకుండా కాగితాల్లో చూపి వారిని మోసం చేశారని అన్నారు. ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ అందుతోందన్నారు. రైతు సోదరులకు జరిగిన ఈ సహాయాన్ని ఎవరు మర్చిపోవద్దని.. పదిమందికి చెప్పాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రైతులంతా ఒకే రకమైన పంటలు సాగు చేసి నష్టపోతున్నారని.. అలా అంతా ఒకే పంట వేయకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉలవలు సబ్సిడీతో అందిస్తోందని... అవసరమైన రైతులు తీసుకోవాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు కావాలని వ్యవసాయ శాఖ మంత్రిని అడిగామని.. త్వరలోనే వాటిని అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వల్ల నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లోని చెరువులకు నీరు అందాయని భూగర్భ జలాలు కూడా గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. మేడాపురం గ్రామానికి సాగునీరు ఇచ్చేందుకు భూమి కూడా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడ రైతు భూమి ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని అభినందించారు. ప్రస్తుతం కొంతమంది రైతులకు ఈ పథకం అందలేదన్న ఆందోళన ఉందని.. అయితే ఇది గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే జరిగిందన్నారు. త్వరలోనే రీ సర్వే చేసి అందరికీ పథకం వర్తించేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు...

# శ్రీ సత్యసాయి బాబా సమాజానికి సూచించిన మార్గం స్ఫూర్తిదాయకం

## శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడి

ప్రజాభూమి, అనంతపురము



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సూచించిన మార్గం సమాజంలోని మానవాళి అంతటికీ స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పుట్టపర్తికి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హిల్ వ్యూ స్టేడియంలో కనువిందుగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశంలో సామాన్య భక్తుని వద్ద నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు కొలిచే ఏకైక దైవం సత్యసాయి బాబానే అని అన్నారు. సత్య సాయి బాబా సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను ఎప్పటికీ మరువలేమన్నారు. లక్షలాది మందికి బాబా సేవా కార్యక్రమాలు అందుతున్నాయన్నారు. ఆ మహనీయుని ఆశీస్సులు మనందరిపై ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

# విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## -శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోటీ తత్వానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా చైతన్య పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో వైజ్ఞానిక, శాస్త్ర విభాగాలదే అగ్రస్థానమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఆయా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కొనియాడారు. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్ ప్రోగ్రాంకు ఎంపిక కావడం పట్ల అభినందించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు నాసాకిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, ఏ.ఓ. ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, నాసా ఇన్చార్జ శ్రీనివాసరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం నుండి పాదయాత్ర మొదలుపెట్టిన గురుస్వామి శ్రీనివాసరెడ్డి

## అయ్యప్పస్వామి మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి





ప్రజాభూమి,పులివెందుల

లింగాల మండలం అంబకపల్లె గ్రామ వైకాపా నాయ కులు బండి శ్రీనివాసుల రెడ్డి మహా పాద యాత్ర గురుస్వామి బృందం తెలంగాణ,గద్వాల్ జిల్లా జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం నుంచి శబరిమల కు మహా పాదయాత్ర ప్రారంభించారు. బుధవారం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠంలో గురుస్వాములు బండి శ్రీనివాస రెడ్డి, కామ సముద్రం చంద్ర ఓబుల్ రెడ్డి లు వారి శిష్య బృందంతో పాటు ఇరుముడి కట్టుకొని పాద యాత్రను ప్రారంభించారు. ఈ మహా పాదయాత్రలో పులివెందుల నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ వైయస్ భాస్కర్ రెడ్డి, వైకాపా నాయకులు దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి, తాలూకా రైతు విభాగపు అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు ఎగువపల్లె గంగాధర్ రెడ్డి,కేతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి లతో తోపాటు పులివెందుల అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబరిమలకు తొమ్మిదవ సారి పాదయాత్ర చేపట్టిన బండి శ్రీనివాస రెడ్డిని ముందుగా వారు అభినందిం చారు. మహా పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని వారు ఆకాంక్షించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి స్వామి మాట్లాడు తూ అయ్యప్పస్వామి ఆశీస్సు లతో పాదయాత్ర చేపడుతూ వస్తున్నానని, ఈ మహా పాదయాత్ర 29వ తేదీ అంబకపల్లె ఆవుల స్వామి ఆలయం వద్దకు చేరుకొని, మరుసటి రోజు పులివెందులలో కోతి సమాధి సమీపంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్దకు చేరుకుంటానని ఆయన తెలిపారు. మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో ఒకటో తేదీ జరిగే మండల పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం తిరిగి పాదయా త్ర కదిరి, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా 24 రోజుల అనంతరం శబరిమల చేరు కొని ఆ అయ్యప్ప స్వామిని దర్శించుకుంటామని ఆయన తెలిపారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిడిపి నేతలు

## మా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం - టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం రైతులకు ఒక్కో లబ్ధిదారునికి ఏడు వేల రూపాయలు జమ కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని పోలీస్ లైన్ క్రాస్ వద్ద బుధవారం రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సూచన మేరకు టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ పీఎం, కిసాన్ అన్నదాత సుఖీభవ సొమ్ము విడుదల సందర్భంగా ప్రతి రైతుకు లబ్ధి చేరే విధంగా రెండో విడతగా కేంద్రం, 2, వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు కలిపి ప్రతి రైతు అకౌంట్లో 7, వేల రూపాయలు నగదు జమ చేయడంపై రాష్ట్ర అభివృద్ధి నేత రైతుల పక్షపాతి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశామని చెప్పిన వాగ్దానాలు ప్రతి ఒకటి అమలై రైతులు, అటు ప్రజలు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం చూపుతున్నారని రాబోయే స్థానిక ఎలక్షన్లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ టిడిపి నేత మల్లు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రాష్ట్ర బడ్జెట్ లోటుగా ఉన్న రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలై ప్రతి రైతు సంతోషంగా ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ సొమ్మును రాష్ట్రవ్యాప్తంగా, 47 లక్షల ఖాతాల కు 3,135 కోట్లు, కోయంబత్తూరులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ కమలాపురం



నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు విడుదల చేయడంపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించామని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ఖజానా లోటు బడ్జెట్ లో ఉన్న ప్రతి సంక్షేమ పథకాలు అమలైపోతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్, టిడిపి మండల యువనేత అక్కి శెట్టి, మణి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి ,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి, పార్ల శ్రీనివాసులు ఎద్దుల శ్రీనివాసులు, అయ్యప్ప నాయుడు తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

## అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ రెండవ విడత పంపిణీ - పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బిటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల





అన్నదాతలకు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఈనాడు మాట నిలబెట్టుకుని రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు జమ చేయడం జరిగిందని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పట్టణంలో ని వైయస్సార్ ఇస్తాలో అన్నదాత సుఖీభవ' రెండో విడత కార్యక్రమంను సహాయ వ్యవసాయ సంచా లకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, జెడ్పిటిసి లతా రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి, వేంపల్లి మండల పరిశీ లకులు రఘునాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్,రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్ర క్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ?ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయాన్ని నేరుగా అందిస్తోస్తున్నారన్నారు.నాడు రైతు కంట కన్నీరు పెట్టించిన పాలన చూశాం అని, నేడు రైతు కళ్ళల్లో ఆనందం నింపే మన కూటమి ప్రభుత్వం పాలన చూస్తున్నాంఅన్నారు.గతంలో లాగా ఇబ్బందులు లేకుండా, రైతుకు భరోసా కల్పించడ మే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం లో రైతులకు రూ 13, 500 పెట్టుబడి సాయం అందించే వారన్నారు. చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కింద రూ 20, 000 అందిస్తామని ఆనాడు చెప్పడం జరిగిందని ఈనాడు మొదటగా 7000 రూపాయ లు రైతులు ఖాతాలో జమ చేశారని ఇప్పుడు రెండవ విడుత 7000 జమ చేయడం జరుగుతుం దన్నారు.పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలకు సంబంధించి 41980 రైతులకు 28.31 కోట్ల రూపాయలు నిధులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్న సేవలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 90 శాతం సబ్సిడీపై బిందు సేద్య ము సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు అదే విధంగా ఉద్యానవన శాఖ ద్వారా ప్యాక్ హౌస్, డ్రిప్ ఇరిగేషన్ అదేవిధంగా పాడి రైతులకు ఆక్వా రైతులకు మరిన్ని ప్రోత్సహాలు విద్యుత్ రాయితీ ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న ప్రేమ అభిమానం మరియు అన్నదాతలు ఆదుకో వడంలో ప్రత్యేక శ్రద్ధ అదేవిధంగా రైతుల పెన్నిధి రైతుల పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతన్న సేవలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటూ సకాలంలో ఎరువులు విత్తనాలు పంపిణీలో రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించడంలో నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ దేశంలోనే ఒక ఆదర్శమైన ముఖ్యమంత్రిగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని ఇంకా ఎవరికైనా రానట్లయితే వారు సంబం ధిత రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా రైతులను ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , రమేష్ , ఓబులేష్, రాజు,అభిలాష్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం

## - ఏపిసిసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలన్నా, ఇంటింటా సౌభాగ్యం వెల్లి విరియా లన్నా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపిసిసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లి లో స్వర్గీయ ఇందిరమ్మ 108వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరమ్మ చరిత్రకారిణి, చరితార్థురాలు అని కీర్తించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక, లౌకిక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఏడు సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలుగా సేవలందించి పార్టీని పటిష్టం, విస్తృతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ మైన భారతదేశానికి 16 సంవత్సరాలు ప్రధానిగా సేవలందించారు. గరీబీ హఠావో, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, హరిత విప్లవం, పేదలకు భూముల పంపిణీ, డ్వాక్రా పథకం అమలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, బంగ్లాదేశ్ విముక్తి ఇందిరమ్మ పరిపాలనా దక్షతకు కొన్ని మచ్చు తునకలు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ బాట లాంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాయని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రెడ్డి అలివేలమ్మ, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామిత్వ పథకం పై గ్రామసభ నిర్వహణ


ప్రజాభూమి, వేంపల్లె



మండల రెవెన్యూ గ్రామ పరిధిలోని కత్తలూరు, నందిపల్లి, మిట్టపల్లి, తాటిమాకులపల్లి గ్రామాలల్లో స్వామిత్వ పథకానికి సంబంధించి బుధవారం గ్రామ సభలు అధికారులు సజావుగా నిర్వహిం చారు. స్వామిత్వ కార్యక్రమం కింద గ్రామకం ఠంలోని గృహ నిర్మాణ స్థలాల పరిమాణాలు, భూసర్వే, మ్యాపింగ్, డ్రోన్ సర్వే వివరాలు, అలాగే ప్రతి కుటుంబానికి జారీ చేయబడే ప్రాపర్టీ కార్డుల అవసరం మరియు ప్రాధాన్యతపై అధికారులు గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం నందిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి చరణ్ మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాల (అబాది) ఆస్తులపై స్పష్టమైన యాజమాన్యాన్ని స్థాపించడం వైపు స్వామిత్వ పథకం ఒక సంస్కరణాత్మక అడుగు" అని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామ భూభాగాన్ని ఖచ్చితంగా మ్యాప్ చేసి, ప్రతి గృహ యజమానికి హక్కుల రికార్డు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా గ్రామస్తులకు చట్టబద్ధమైన యాజమాన్య కార్డులు (ఆస్తి కార్డులు/టైటిల్ డీడ్‌లు) జారీ చేయబడతాయని తెలియజేశారు. గ్రామస్థుల నుండి వచ్చిన అభ్యంతరాలు, సవరణలు, సరిహద్దుల స్పష్టీకరణ లాంటి అంశాలను గ్రామసభలో స్వీకరించి సంబంధిత అధికారులకు చేరవేశారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి వివాదాలు లేకుండా పూర్తిచేయడానికి గ్రామస్తులు సహకరించాలని అధికారులు కోరారు. స్వామిత్వ పథకం గ్రామ ఆస్తులపై స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కత్తలూరు పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ పిఆర్సి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న12వ పిఆర్సి కమిషన్ ను వెంటనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఇటీవల ఒక డి.ఏ మాత్రమే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టీ పట్టనట్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా రిటైర్ అయినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు త్వరగా ఇవ్వాలని, భోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయిచాలని కోరారు.

# పీఎం కిసాన్ 21వ విడత నిధుల విడుదల

## -దేశవ్యాప్తంగా 11 కోట్లు పైగా రైతులకు లబ్ధి

## కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు

ప్రజాభూమి,పులివెందులటౌన్



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతు కుటుంబాలకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 21వ విడత నిధులను అర్హులైన రైతుల ఖాతాలో జమ అయిందని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ విడత కింద ప్రతి అర్హులైన రైతు కుటుంబానికి 2,000 రూపాయలు చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయబడ్డాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.ఈ విడతతో దేశంలోని 11 కోట్లకుపైగా రైతు కుటుంబాలులబ్ధి పొందాయన్నారు. పీఎం కిసాన్ యోజన ప్రారంభం నుండి ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ3.70 లక్షల కోట్లకుపైగా నిధులు నేరుగా జమ చేయబడ్డాయి అన్నారు. రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడంతో రైతులు చాలాసంతోషంగా ఉన్నారన్నారు.

# వడ్డెరల అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యతగా కృషి చెయ్యాలి

## వనభోజన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

వడ్డెరల అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యతగా కృషి చెయ్యాలి అని వడ్డెర సంఘం అధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రంగనాథ స్వామి ఆలయంలో వడ్డెర కార్తీక వనభోజన కార్యక్రమాన్ని వడ్డెర సంఘం అధ్యక్షుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్తీక వనభోజన మహెూత్సవ కార్యక్రమంలో వడ్డెర సోదరులు అధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ వడ్డెరలు కలసికట్టుగా ఉంటూ సమస్యలను పరిష్కరించు కుందామన్నారుఎప్పుడు ఐకమత్యం లేకపోతే అప్పుడు వెనకబడి పోతామన్నారు. ప్రతి ఏటా ఇలా ఆహ్లాదకరంగా వనభోజనాలు నిర్వహించడం వలన ఐక్యతతో పాటు ఒకరి సమస్యలు ఒకరు చెప్పుకోవడం వలన పరిష్కారమార్గాలను అన్వేషిం చవచ్చన్నారు. రాబోయే సంవత్సరంలో వచ్చే వనభోజన కార్యక్రమంలో ఇతర ప్రాంతాల లో ఉన్న వడ్డెరలు పాల్గొనేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత వనభోజన కార్యక్రమంలో పాల్గొనడం వలన ముందు తరం వడ్డెరల అభివృద్ధికి తోడ్పడిన వారమవుతామన్నా రు. ఈ కార్యక్రమంలో వడ్డెర సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలకు కఠిన చర్యలు

## - ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

ప్రజాభూమి ఒంటిమిట్ట:




కడప-చెన్నై జాతీయ రహదారి పై ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయడానికి అదనపు చర్యలు చేపట్టినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. బుధవారం ఒంటిమిట్ట బస్టాండ్ సమీపంలో ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారు, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణించే వారు, అలాగే 18 సంవత్సరాల లోపు యువకులు వాహనాలు నడిపిన ఘటనలు గుర్తించి వారికి సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించారు. వాహన పత్రాలు-ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, కాలుష్య ధ్రువపత్రాలు-తనిఖీ చేసి లోపాలు ఉన్న వారికి నోటీసులు జారీ చేశారు ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. "ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం. ఫోర్ వీలర్ ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. వాహన రికార్డులు సక్రమంగా ఉంచుకోవడం ప్రతి డ్రైవర్ బాధ్యత," అని హెచ్చరికజారీ చేశారు.సరైన పత్రాలు లేని వాహనాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఇదొక ప్రత్యేక చర్యగా పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీసు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పర్వతారోహణ క్యాంపుకు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరపు విద్యార్థిని కె. రాజకుల్లాయమ్మ మనాలి లోని ఏబివిఐఎమ్ ఏ ఎస్ లో నవంబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్ క్యాంప్ (ఎన్ఎటిసి)కి ఎంపికయ్యారు.ఈ క్యాంపులో పాల్గొనడం వలన క్రమశిక్షణ,నాయకత్వం,టీం వర్క్, ధైర్య సాహసా లు వంటి లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందుతాయి. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత ప్రోత్సహించి పంపించారు.మా కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం మాకెంతో ఆనందం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ తెలియజేశా రు.ఈ క్యాంపుకు పదిమంది విద్యార్థులు ఎంపికై యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. లలిత ఆధ్వర్యంలో ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ లో బయలుదేరారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 20 నవంబర్ 2025


# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ 1గా ఏపీ

- రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంతో రైతుల ఖాతాల్లోకి 3135 కోట్లు
- వైసీపీ హయాంలో మూడు విడతల్లో 13,500 ఇస్తే, కూటమి పాలనలో రెండు విడతల్లోనే 14 వేలు
- అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి కడుపు మంటతో రగిలిపోతున్న వైసీపీ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి - తోటపల్లిగూడూరు





నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం 2 వేలు రూపాయిలు, రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు రూపాయిలు, రైతులకు అందిస్తున్నాయి. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 28 వేల మంది రైతులు 19 కోట్ల 57 వేలు రూపాయిలు అందుకోబోతున్నారు. ఈ పథకం ద్వారా మా రైతులు ఏడాదికి రూ.58.71 కోట్లు పొందుతున్నారు. రాష్ట్ర స్థాయిలో 3135 కోట్లు ఈ పథకం ద్వారా రైతులు అందుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి 13500/- రూపాయిలు ఇస్తే, మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు రూపాయలు ఇస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు వాయిదాల్లో 13,500/- రూపాయిలు ఇవ్వగా మేము రెండు విడతల్లోనే రూ.14 వేలు రూపాయలు ఇచ్చేశాం. మరో రూ.6 వేలు రూపాయలు మూడో విడతలో అందించబోతున్నాం. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారు. ఆ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా వెలగబెట్టిన పెద్ద మనిషికి రైతులకు మంచి చేయడం తెలియదు. సొంత ఇంటికి వ్యవసాయం చేసుకోవడమే తెలుసు. పనీపాట లేకుండా ఒక రోజు నన్ను, నా కొడుకుని, మరో రోజు చంద్రబాబు నాయుడిని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడు. అప్పుడేమో అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని అడ్డంగా దోచేశాడు. ఇప్పుడు తిన్నది అరగక నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే మా ప్రభుత్వ హయాంలో 234 కోట్లు గతంలో కంటే ఎక్కువగా రైతులకు ఇవ్వబోతున్నాం. నాలుగేళ్లకు కలిపి రాష్ట్రంలో 12 వేల 88 కోట్లు ఎక్కువగా అందిస్తాం. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంతో ఆంధ్రప్రదేశ్ రికార్డులు సృష్టిస్తోంది. వృద్ధులు, వితంతవులకు 4 వేలు రూపాయలు పింఛన్ ఇస్తూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోంది. మిగిలిన రాష్ట్రాల్లో చూస్తే తెలంగాణలో 2,016/- రూపాయలు, కర్ణాటకలో 600/- రూపాయలు, తమిళనాడులో 1000/- రూపాయలు మాత్రమే పింఛన్ గా ఇస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కోసం ఏపీ ఏటా 33 వేల కోట్లు ఖర్చుపెడుతుంటే ఆ తర్వాత 8 వేల కోట్లతో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే మా కూటమి ప్రభుత్వంలో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం. ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందుతున్నారు. రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలు, రైతులు, మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది. ప్రజలకు ఇంత మంచి జరుగుతుంటే సాక్షిలో అన్నీ వక్రీకరించే కథనాలే.. వైసీపీ నేతల నోటి వెంట పచ్చి అబద్ధాలే కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు...

## ముత్యపు పందిరి పై ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన బుధవారం ఉదయం ముత్యపు పందిరి వాహనం పై శ్రీధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో భక్తులు అడుగడుగునా



కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ముద్దులొలికించే ముత్యాలు అలిమేలు మంగకు ప్రీతిపాత్రమైనవి. స్వాతికార్తెలో వాన చినుకులు సాగరంలోని ముత్యపు చిప్పల్లో పడి మేలు ముత్యంగా రూపొందుతాయని ఏనుగుల కుంభస్థలాల్లో ఉంటాయని అంటారు. అటువంటి ముత్యాలను అమ్మవారి నవ్వులకు, చూపులకు, మాటలకు, సిగ్గులకు ప్రతీకలుగా అన్నమయ్య తన కీర్తనల్లో తెలియజేశారు. తెల్లని చల్లని ముత్యపు పందిరి పై ఊరేగుతున్న అలమేలు మంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి కైవల్యం చేకూరుతుందని విశ్వాసం. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సింహ వాహనం పై శ్రీపద్మావతి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. వాహన సేవల్లో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## మీ డబ్బు - మీ హక్కు

### -గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

పజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



మీ డబ్బు- మీ హక్కు అనే నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మౌర్య తో కలిసి మీ డబ్బు- మీ హక్కు గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించబడుతుందన్నారు. ప్రజలు బ్యాంకులో డిపాజిట్స్ చేయడం, షేర్స్, బీమా పాలసీలు మరియు ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారు అని, అయితే కొన్ని సందర్భాలలో ఈ ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తరువాత లబ్ధి దారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామినీ వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయి అని చెప్పారు. ఈ నేపద్యంలో భారత ప్రభుత్వ సమన్వయంతో 5 ప్రధాన ఆర్థిక సంస్థలు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా , సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజి బోర్డు ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్సు రెగ్యులటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా , పెన్షన్ ఫండ్ రెగ్యులటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ కలిసి మూడు నెలల ప్రచారాన్ని ప్రాంభించాయని తెలిపారు . ఈ ప్రచారం ద్వారా పౌరులు తమ పేర్లపై ఉన్న క్లెయిమ్ చేయని నిధులను గుర్తించి సరి అయిన పత్రాలతో సులభం గా క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించబడుతుందని తెలిపారు. క్లెయిమ్ చేసుకొని నిధులను ఇప్పుడే క్లెయిమ్ చేసుకొని మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను కొత్త అవకాశాలుగా మార్చుకోవాలని బ్యాంకు వినియోగదారులకు సూచించారు. జిల్లా లో గత 10 సంవత్సరాలుగా బ్యాంకు ఖాతాలో ఏ విధమైన ఆర్థికలవదేవీలు జరపకుండా ఉన్నటువంటి ఖాతాలు మరియు ఖాతాలలో నిలవ ఉన్న నగదు వివరాలు జిల్లా మొత్తం లో 5,50,632 ఖాతాలలో 112.42 కోట్లు నిల్వ ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమ లో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ జి రవి కుమార్, ఏఎల్డీఎం మధుసూదన్ రెడ్డి, కలెక్టరేట్ యూనియన్ బ్యాంకు మేనేజర్ చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## మొదటి ఘాట్‌లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి వైభవంగా ప్రత్యేక అభిషేకం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని అలిపిరి నడకమార్గం లో వెలసివున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి బుధవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో స్వాతి తిరు నక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపులతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం అడిషనల్ ఈవోను శ్రీవారి ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇతర టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## 20, 21న రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ట్రాఫిక్ ఆంక్షలు



**తిరుచానూరు సిఐ.సునీల్ కుమార్, ఎస్.ఐ సాయినాథ్ చౌదరి**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుపతి జిల్లా ఎస్పీ, ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శాంతిభద్రతలు రవి మనోహరచారి పరివేక్షణలో చంద్రగిరి డిఎస్పి, బేతపూడి ప్రసాద్ ఆదేశాల మేరకు తిరుచానూరు ఇన్స్పెక్టర్ బి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 20, 21వ తేదీలలో తిరుచానూరు పద్మావతి అమ్మవారు తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేయనున్న సందర్భంగా తిరుచానూరుకు వచ్చే పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలియజేస్తున్నాం.

**ట్రాఫిక్ ఆంక్షలు ఉండే మార్గాలు :** శ్రీకాళహస్తి నుండి వచ్చే వాహనాలు గాజుల మండ్యం కూడలి వద్ద నిలిపి వేసి రేణిగుంట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. తిరుపతి, రేణిగుంట రోడ్‌లో వాహనాలు రాకపోకలు నారాయణాద్రి హాస్పిటల్ కూడలి నుండి వార్తా క్రాస్ వరకు వాహనాలను అనుమతించబడదు. పూడి క్రాస్ నుండి వచ్చే వాహనాలు ముండ్లపూడి మీదుగా దారి మల్లింపు ఉంటుంది. తిరుచానూరు బైపాస్ నుండి అమ్మవారి ఆలయానికి వెళ్లే రంగనాథం వీధి పూర్తిగా వాహనాల రాకపోకలు నిషేధం చేయడమైనది. ఆలయ పరిసరాలల్లోని గేట్ -2, గేట్-3, హైస్కూల్ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ పూర్తిగా నిషేధం. తిరుచానూరు వాసులు, తిరుపతి ప్రజలు కూడా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరుతున్నాము...

## చిత్తూరు జిల్లా మాజి డీసీఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడుకి నివాళి

- నా సోదరుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మాది రామలక్ష్మణుల బంధం - ఎమ్మెల్యే పులివర్తి నాని
- త్రైమాసిక కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు భావోద్వేగం

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి



ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్, చంద్రగిరి మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కి త్రైమాసిక కార్యక్రమం బుధవారం ఆయన స్వగ్రామమైన గడ్డంవారిపల్లి, పనబాకం పంచాయతీలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి సతీసమేతంగా హాజరై దివంగత నేతకు ఘన నివాళులు అర్పించారు. వారు సుబ్రహ్మణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం నాయుడు కేవలం పార్టీ నేత మాత్రమే కాదని, నా సోదరుడిగా నా కుటుంబ సభ్యులలో ఒకడిగా మెలిగాము అని పేర్కొన్నారు. ఆయన ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన నిజాయితీ నాయకుడని, పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న గొప్ప నేత అని కొనియాడారు. ఆయన నా సోదరుడు. మేమిద్దరం చంద్రగిరి మండలంలో కలిసి తిరుగుతున్నప్పుడు, రామలక్ష్మణులు వచ్చారని స్థానికులు ప్రేమగా అనేవాళ్లు. నా కుటుంబ సభ్యులలో ఒకడిగా ఆయన నాతో మెలిగారు అని తమ బంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన మన మధ్య లేకపోవడం నాతో పాటు పార్టీకి తీరని లోటు. ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయి అని నాని భావోద్వేగంతో తెలిపారు. ఈ నివాళుల కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు కి అశ్రు నివాళులు అర్పించారు.

## రాయల చెరువు వరద బాధితులకు శంకర్ రెడ్డి సహకారంతో గ్యాస్ స్టవ్ లు పంపిణీ

### కలత్తూరు గ్రామంలో లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 500 గ్యాస్ స్టవ్ లు వితరణ చేశారు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం కె.వి.పురం మండలంలో నవంబర్ 5న అనుకోని ఉపద్రవం రాయల చెరువు కట్ట తెగిపోవడంతో కళాత్తురు గ్రామంతో సహా మరో మూడు గ్రామాలు నీటి మునిగి అక్కడ ప్రజలు నిరాశ్రయులు అయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సొంత నిధులతో 500 మందికి పైగ భోజన ఏర్పాట్లు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అనుకోని ఉపద్రవం వలన ఇబ్బంది పడుతున్న అక్కడ గ్రామస్తుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకున్న కూరపాటి శంకర్ రెడ్డి తన సహకారంతో లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ వారి ద్వారా జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ తో కలిసి ఈరోజు కలుత్తూరు గ్రామంలో సుమారు 500 మందికి గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు.కేవీబీ పురం మండలంలోరాయల చెరువు కట్ట తెగి నిరాశ్రయులైన వారికి లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయం అందించాలని శంకర్ రెడ్డి అభ్యర్ధన మేరకు 500 గ్యాస్ స్టవ్ లను బాధితులకు అందజేసినట్లు లక్కీస్ చారిటబుల్ ఫౌండర్స్ సాయిరాం మరియి త్రిపురలు తెలిపారు.

**కృతజ్ఞతలు... శంకర్ రెడ్డి :** ఈ నేల 5న కేవీబీపురం మండలం లో రాయల చెరువు తెగి నీట మునిగిన గ్రామాల విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తన విన్నపం మేరకు లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్స్ సాయిరాం, త్రిపుర ఉదారస్వభావంతో చేసిన సహాయానికి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

## రెండవ విడత అన్నదాత సుఖీభవ

- పి ఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ
- వరి నాట్లు వేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట:

రెండవ విడత అన్నదాత సుఖీభవ, పి ఎం కిసాన్ కార్యక్రమం సందర్భంగా సుళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వరి నాట్లు వేశారు. బుధవారం మధ్యాహ్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరస్తున్న



రెండవ విడత అన్నదాత సుఖీభవ - పి ఎం కిసాన్ లో భాగంగా పెళ్లకూరు మండలం చిన్న చావలిగ్రామం దగ్గర ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో రైతులు, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో కలిసి కలెక్టర్ ఆర్ ఎన్ ఆర్ 15048 రకం వరి నాట్లను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు, తగు సమయంలో



ఎరువులు అందుతున్నాయా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వరి నాట్లకు ఖర్చు వివరాలు తెలుసుకుని, పంటకు మందులను డ్రోన్ ద్వారా పిచకారి చేస్తే రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. కావున డ్రోన్ లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ ప్రవీణ్, అగ్రికల్చర్ జెడి ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే నెరవేల సుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు


## అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2వ విడత కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం వనజా కృష్ణ కల్యాణ మండపం నందు రైతులతో







సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2వ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. గూడూరు నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ ద్వారా 22 వేల 217 కుటుంభాలకు 14 కోట్ల 80 లక్షల 19 వేల రూపాయలు అందించాము అన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు చేస్తుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తామని చెప్పాము. మొదటి విడతలో భాగంగా 7,000 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో జమ చేసాం. ఈ రోజు రెండో విడత లో భాగంగా రాష్ట్ర ప్రభుతం 5,000 వేలు, కేంద్ర ప్రభుత్వం 2,000 వేలు రూపాయలు జమ చేస్తుంది. కోట మండలం లో 3745 మందికి గాను 2 కోట్ల 50 లక్షలు అందిస్తున్నాం. మొత్తం నియోజకవర్గం నందు 22,217 కుటుంబాలకు గాను 14 కోట్ల 80 లక్షల 19 వేలు అందిస్తున్నాం అని అన్నారు. చెప్పున మాట ప్రకారం ఒక్కో పథకం అమలు చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం లాగ మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని అన్నారు. నియోజకవర్గంలో 38 లక్షల 25 వేల రూపాయల సబ్సిడీతో 226 వ్యవసాయ పనిముట్లను అందించాము. 24 లక్షల 50 వేల రూపాయల సబ్సిడీతో 5 డ్రోన్ లను అందించాము. నియోజకవర్గంలో 26,762 ఎకరాల సాగుకు 3,532 టన్నుల యూరియాను అందించామని అన్నారు...

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదల

## -కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి నగరి:
అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పుత్తూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. బుధవారం రెండవ విడత గా నగరి నియోజకవర్గం లోని మొత్తం 20,063 రైతులకు 13.29 కోట్లు రూపాయలు మెగా చెక్కును ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్' పథకంలో భాగంగా రైతులకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్న సూపర్ సిక్స్ హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందన్నారు. 2025 ఆగస్టు 2వ తేదీన మొదటి విడత 7 వేల రూపాయలు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. బుధవారం రెండో విడత నిధులు ఒక్కో రైతుకు 7వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46.86 లక్షల మంది రైతులకు 7 వేల రూపాయల చొప్పున మొత్తం 3,135 కోట్ల రూపాయలు జమ చేయడం



జరుగుతుందన్నారు. రెండు విడతలు కలిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ' ద్వారా రైతులకు రు.6,309.44 కోట్లు ఖర్చు పెడుతున్న రైతు ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు.నగరి నియోజకవర్గం లో మొదటి విడత మొత్తం 20,063 రైతులకు 13.40 కోట్లు,రెండవ విడతగా మొత్తం 20,063 రైతులకు 13.29 కోట్లరూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం 2 విడతల్లో 26.69 కోట్లు రైతులకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయయాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయపనిముట్లు ఇవ్వడంజరిగింది. ఈ పథకంలో 203 మందిరైతులకు 35.36 లక్షల రూపాయలు లబ్ధిపొందారు. విత్తనాలుపంపిణీ 2025 26 సంవత్సరంలో 50% రాయితీతో జనుము,జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీచేయడం జరిగింది.దీని యొక్క ముఖ్యఉద్దేశం భూసారాన్ని పెంపొందించడం, ఇప్పటివరకునియోజకవర్గంలో544క్వింటాళ్లవిత్తనాలు 1222మంది రైతులకు ఇచ్చామన్నారు.పొలంపిలుస్తుంది.వ్యవసాయ అనుబంధ శాఖల పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తూ క్షేత్రస్థాయిలో రైతు సమస్యలను.పరిష్కరించడానికి ప్రతి మంగళ, బుధవారంలో రోజుకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.మామిడి రైతులకు ప్రోత్సాహకాలు. మామిడి పంటకు కిలోకు అదనంగా నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నది. కంపెనీల ద్వారా కొనుగోలు చేసి మామిడి పంటకు కిలోకి నాలుగు రూపాయలు చొప్పున రైతుకు లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో 2786 మంది రైతులు772.37 లక్షలులబ్ధిపొందారు. యూరియా సరఫరా నియోజకవర్గంలో పుత్తూరు. వడమాల పేట మండలాల్లో రబీ సీజనులో బుధవారం వరకు 246 ఎకరాలలో వ్యవసాయ పంటలు సాగుచేస్తున్నారు. దీనికి 738 బస్తాలు అవసరమైతే మనం 2780 బస్తాలు రైతులకు అందబాటులో ఉంచా మన్నారు..అదేవిధంగా నగిరి ,నింద్ర ,విజయపురం మండలాల్లో నేటి వరకు 1053 ఎకరాలలో వ్యవసాయ పంటలు సాగుచేస్తున్నారు. దీనికి 3159 బస్తాలు అవసరమైతే మనం 5584 బస్తాలు రైతులకు అందబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముళ్ళ కంపలతో మూసుకుపోయిన వడ్డికండ్రిగకకు వెళ్లే మార్గం

- ముళ్ళకంపల తగిలి స్కూల్ బస్సులు అద్దాలు పగిలిపోతున్న వైనం
- అద్దాలే పగిలిపోతుంటే పొరపాటున విద్యార్థులు చేతులు బయట ఉంటే పరిస్థితి ఏంటి
- తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు

ప్రజాభూమిప్రతినిధి (కోకొల్ల సురేష్) - దొరవారిసత్రం
దొరవారిసత్రం మండలం పూలతోట పంచాయితీలోని వడ్డికండ్రిగ గ్రామంకు పంచాయితీ సిమెంట్ రోడ్డు ముల్లకంపలు చెట్లతో పూర్తిగా మూసుకుపోయి ఉంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళకంప చెట్లు పూర్తిగా రోడ్డుపైకి అల్లుకుపోవడంతో ఆమార్గం గుండా వెళ్లే గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో సిమెంటు రోడ్డులు లేక వర్షం పడితే వీధులన్నీ బురదమయంతో నిండిపోతున్నాయి. పూలతోట పంచాయతీలో మారుమూల ప్రాంతంగా ఉండే వడ్డికండ్రిగ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలా పరిస్థితి దావరించింది. గ్రామంలో ఎందరో ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, అన్ని పార్టీల ప్రముఖ నాయకుల ముఖ్య అనుచరులు ఉన్న గ్రామం వడ్డికండ్రిగ కాని అభివృద్ధి మాత్రం శూన్యమని గ్రామంలో వినిపిస్తున్న మాటలు. అంతేకాకుండా గ్రామంలో వీధికొకరు మీడియా ప్రతినిధులుగా కూడా ఉండటం ఈ ఊరి ప్రత్యేకత. ఎందరున్నా గొడవలతో రాజకీయ కక్షలతో గ్రూపు తగాదాలతో కాలం గడుపుతున్నారు కానీ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే ఆలోచన ఎవరికీ లేదని గ్రామంలో ఎక్కడ నలుగురు చేరిన వినపడుతున్న మాటలు. అంతేకాకుండా పంచాయతీ అధికారులు గాని సర్పంచ్ గాని ఆ గ్రామాన్ని పూర్తిగా మరిచిపోయారంటూ గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎందరో సంపాదించేవారు ఉన్న ఊరిలో గుడి కూడా లేకపోవడం విడ్డూరం.



**విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం :** వడ్డికండ్రిగ గ్రామంలో రోజువారి కూలీ పనిచేసిన ఊరూరు తిరిగి ఆటోలో టమాటో వ్యాపారం చేసిన తమ పిల్లలని ఉన్నతంగా చదివించాలని ప్రతి తల్లి తండ్రి ప్రైవేట్ స్కూల్ కి పంపించి చదివిస్తున్నారు. అందులో గ్రామానికి అందుబాటులో ఉన్న కల్లూరు ప్రైవేట్ స్కూల్, చిట్టమూరు టిఎంఆర్ ప్రైవేట్ స్కూల్ బస్సులు గ్రామానికి వచ్చి విద్యార్థులని తీసుకొని వెళుతుంటాయి. ఈ బస్సులు వచ్చే మార్గం పూర్తిగా ముల్లకంపలతో మూసుకుపోయి ఉండటం వలన ముళ్లకంపలు తగిలి బస్సు అద్దాలు పగిలిపోయిన ఘటనలు ఈమధ్య చాలా చోటు చేసున్నాయి. చిన్న చిన్న పిల్లలు ఆ బస్సులలో చదువులు కోసం వెళుతుంటారు పొరపాటున వారు చేతులు బయటికి పెడితే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. పొరపాటున పిల్లలు తెలియక తల బయటపెట్టిన పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించుకోడానికే భయమేస్తుందని తల్లిదండ్రులు భయపడుతున్నారు .బస్సు అద్దమే పగిలిపోయిందంటే ఇంకా చిన్న పిల్లలు పరిస్థితి ఏంటని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ముళ్ళకంపలను తొలగించాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. చిట్టమూరు టియంఆర్ స్కూలు బస్సు డ్రైవర్ ఆదివారం నేనైనా వచ్చి ముళ్ల కంపలు కత్తితో నరికి తొలగిస్తానని అంటున్నాడంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**వర్షం వస్తే గ్రామం అంధకారమే :** చిన్న వర్షం పడిన గ్రామంలో రాత్రి సమయంలో కరెంటు లేక చిన్న పిల్లలు, ముసలి వాళ్లు ఆరోగ్యం సరి లేని వాళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ గ్రామం పై సీత కన్ను వేశారా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యే ట్రాన్స్ఫారం పెద్ద భారీ నీటి గుంటలో ఉందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పూలతోట సబ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు మద్యం షాపులలో, ట్యాంక్ దగ్గర బెల్టు షాపులు దగ్గర కాలక్షేపం చెయ్యడం తప్పా మా గోడు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

# నాయుడుపేట వద్ద వాహన తనిఖీల్లో 12 ఎర్రచందనం దుంగలు లభ్యం

## - ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు, కారు స్వాధీనం



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి
తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలోని బోధనం టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 12ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. రవాణాకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐలు సి. వినోద్ కుమార్, కేఎస్కే. లింగాధర్ టీమ్ లు మంగళవారం నాయుడుపేట చేరుకుని, గూడూరు, రాపూరు అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారు జామున కడివేడు ఫారెస్ట్ బీటు పరిధిలోని బోధనం టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనఖీ చేయసాగారు. ఒక వాహనం పోలీసులను చూసి కొద్ది దూరంలోనే ఆపి, అందులోనుంచి ఇద్దరు వ్యక్తులు కారు దిగి పారిపోవడాన్ని టాస్క్ ఫోర్సు సిబ్బంది గమనించారు. వెంటనే వారిని వెంబడించి పట్టుకుని కారులో తనిఖీ చేశారు. కారులో 12ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమళనాడులోని వేలూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసీఎఫ్ జె. శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోటలో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోటలోని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగా మురళీధర్ ఆదేశాల మేరకు కోట మండల పార్టీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కోట గాంధీ బొమ్మ సెంటర్ నుండి క్రాస్ రోడ్ వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించిన వైసీపీ యువత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 17 మెడికల్ కాలేజీలను అందులో ఏడు మెడికల్ కాలేజీలను పూర్తి చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు లక్షల్లో ఖర్చుయేటువంటి మెడికల్ విద్య వైద్యాన్ని కేవలం సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలుగాను 75 వేల రూపాయలతో మెడికల్ విద్యను పూర్తి చేస్తుండగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పిపిపి పద్ధతి ద్వారా మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేసి పేదలకు అన్యాయం చేస్తున్నందుకు గాను గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ ఆదేశాలతో మరియు కోట మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ నిర్వహిస్తున్నాం అని అన్నారు. కోట పట్టణంలో ప్రతి దుకాణం దారుల వద్దకు వెళ్లి వారికి క్షుణ్ణంగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని వివరించి వారి మద్దతు ద్వారా సంతకాలు సేకరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి ఉపసర్పంచ్ కస్తూరయ్యయాదవ్, మద్దూరు స్వరూప్, గంప.కోటేశ్వరరావు, వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ కనుపూరు.జగదీష్, ముంతల.ముని కుమార్ యాదవ్, దార.శ్రావణ్ కుమార్, షేక్.మస్తాన్, పల్లమాల.శ్రీనాథ్, ఏంబేటి.శ్రీహర్ష, మద్దూరు.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# ఆదర్శ వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు
తిరుపతి జిల్లా వికృతమల గ్రామం లో ఉన్న నీలాద్రి బిల్డిన్స్ లో శ్రీలక్ష్మి నరసింహ చరటబుల్ ట్రస్ట్ ఆదర్శ వృధా ఆశ్రమంలో ఉన్న వృదులకు వికలాంగులకు స్వేచ్ఛ ఫౌండేషన్ వాలంటీర్ ఈసకు.అన్నమ్మ ఆధ్వర్యంలో అన్నదానం చేసారు.






ఈ సందర్భంగా స్వేచ్ఛ ఫౌండేషన్ వంశీ మాట్లాడుతూ..ఈ వర్ష కాలంలో ఎంతో మంది వికలాంగులు వృద్ధులు రోడ్ లపై పడుకుంటా అన్నం కూడ చేసుకోలేని వాళ్ళు ఉన్నారు. వాళ్ళకి ఒక్కపూట అయినా అన్నదానం చేద్దాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల
తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన డార్లింగ్ క్లాసిక్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ సంస్థ డైరెక్టర్ మురళి వెంకటసుబ్బు అనే భక్తుడు బుధవారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు డీడీని అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న వ్యాసరాయ మఠం పీఠాధిపతి విద్యాశ్రీశ తీర్థ స్వామీజీ



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల
వ్యాసరాయ మఠం 41వ పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యాశ్రీశ తీర్థ స్వామీజీ బుధవారం తిరుమల ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు అర్చకులు అన్నప్రసాదం కాంప్లెక్స్ సమీపంలో ఉన్న పవిత్ర అంజూర చెట్టు వద్ద ఆయనకు స్వాగతం పలికారు. తరువాత టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి స్వామివారిని స్వాగతించారు. అర్చకులు పీఠాధిపతిని ఇస్తికాపలా గౌరవాలతో బేడి ఆంజనేయ స్వామి ఆలయానికి తీసుకెళ్లారు.ఆలయ పేష్కార్ రామకృష్ణ ఇతరులు కూడా హాజరయ్యారు.

## అయ్యప్ప కుటుంబానికి అండగా అంబేడ్కర్ యూత్ సేవా సమితి



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు
తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం గునపాడు గ్రామంలోని గిరిజన కాలనీ నందు గుండె పోటుతో మరణించిన అయ్యప్ప కుటుంబాన్ని బుధవారం పరామర్శించి వాళ్ళ కుటుంబానికి అంత్యక్రియలు నిమిత్తం అంబేద్కర్ యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు 5000/- రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న మా కుటుంబానికి అండగా నిలిచిన అంబేడ్కర్ యూత్ సేవా సమితి సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం.శివ ప్రసాద్, న్యాయవాది అశోక్ కాంబ్లే, పర్రి వెంకట రమణయ్య, టీచర్ కర్లపూడి.వెంకట రమణయ్య, పనబాక.హేమంత్, పిండి.కేశవ్, నిరంజన్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## మహిళల స్వీయ రక్షణకు శక్తీ యాప్ కీలకం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో బహదూర్ పేట సచివాలయం అలాగే పోలీస్ కోటర్స్ 4, 5, 7, 8వ వార్డుల్లో 'శక్తీ యాప్' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు సులోచన, శ్రీహిత బృందం పాల్గొని స్థానిక మహిళలకు శక్తీ యాప్ వినియోగం గురించి అత్యవసర సమయాల్లో ఎలా ఉపయోగపడుతుందో అందుబాటులో ఉండే భద్రతా సేవలను వివరించారు. మహిళల రక్షణ, వెంటనే స్పందించే పోలీస్ సేవలు, ఎస్.ఓ.ఎస్ ఫీచర్ వంటి అంశాల పై ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు. సమాజంలో మహిళల భద్రతకు శక్తీ యాప్ ఎంత ముఖ్యమో సిబ్బంది వివరించడం స్థానిక మహిళల్లో మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2వ విడత కార్యక్రమం

## - ఏర్పేడు లో రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే బొజ్జల



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం ఏర్పేడు గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నగదు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హాజరై రైతులతో సమావేశమై మాట్లాడారు. 22,552 కుటుంబాలకు 18.64 కోట్ల పంపిణీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 22,552 కుటుంబాలకు మొత్తం 18 కోట్లు 64 లక్షల రూపాయలు అందించామని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ 6 పథకాలన్నీ మాట ప్రకారం అమలు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ 6 పథకాలలో ఒక్కో పథకాన్ని మాట ప్రకారం అమలు చేస్తూనే ఉన్నామని అన్నారు. గత ప్రభుత్వంలా మేము మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని బొజ్జల స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకు 20 వేల రూపాయలు పథకం కింద రైతుకు మొత్తం 20 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పామని ఎమ్మెల్యే గుర్తు చేశారు మొదటి విడతలో 7,000



రూపాయలు ఇప్పటికే ప్రతి రైతు ఖాతాలో జమయ్యాయని బుధవారం రెండో విడతలో 7,000 రూపాయల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున 5,000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం తరఫున 2,000 రూపాయలు జమ అవుతున్నాయని వివరించారు. చెప్పిన మాట ప్రకారం ప్రతి పథకం అమలవుతోంది. రైతు సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండవ దఫా నిధులు విడుదల

- కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మంచి జరుగుతుంది
- రైతుల ఖాతాల్లో నగదు జమ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ప్రజాభూమిబ్యూరో – చిత్తూరు

రైతు బిడ్డ, రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే కూటమి ప్రభుత్వంలో రైతులకు మంచి జరుగుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన రెండవ దఫా నిధులు విడుదల కార్యక్రమం బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ నిధులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంయుక్త వాటా కింద ఏటా రైతుల ఖాతాల్లో రూ.20 వేలు జమవుతాయని, ఇప్పటికే తొలి విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమకాగా, ఈ ఏడాది రెండవ విడతగా ఈ రోజు మరో రూ.7 వేలు జమ చేయడం జరిగిందని చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు చిత్తూరు ఎమ్మెల్యే అధ్యక్షతన అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ పథకం కింద ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ కష్టకాలంలో రైతులను ఆదుకున్న చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని, జిల్లాలో మామిడి రైతులకు రూ.4 గిట్టుబాటు ధర కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని, మామిడి గుజ్జు పరిశ్రమల నుంచి రావాల్సిన బకాయిలను ఖచ్చితంగా రైతులకు ఇప్పిస్తామన్నారు. ప్రస్తుత సీజన్ లో రైతులకు పెట్టుబడిగా



అన్నదాత సుఖీభవ ద్వారా రూ.5 వేలు, పిఎం కిసాన్ యోజన ద్వారా రూ.2 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం 20,326 మంది రైతులకు రూ.7.46 కోట్ల నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి మంచి రోజులు వస్తాయని, కార్పొరేట్ స్థాయిలో వ్యవసాయం చేసేలా పరిస్థితుల్లో మార్పు వస్తుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ పరికరాలు, పనిముట్లు అందించిందన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకాల ప్రారంభోత్సవాన్ని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్షంగా రైతులు తిలకించారు. అనంతరం రైతులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున జిల్లాలోని 2,05,753 మంది రైతుల ఖాతాల్లో రూ.102.88 కోట్లు జమకానుండగా పీఎం కిసాన్ కింద రెండవ విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున 1,67,900 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.33.58 కోట్లు జమ చేయడం జరిగింది. మొత్తంగా 3,73,653 మంది రైతుల ఖాతాల్లో రూ.136.46 కోట్లు జమ చేయడం జరిగింది, చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి చిత్తూరు పట్టణం నందు గల జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతులకు అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ పథకం అందించనున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరమునకు రూ.20,000/– (ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం కోసం 'అన్నదాత సుఖీభవ– పిఎం కిసాన్' పథకం అమలు చేయనుందన్నారు. అర్హులైన రైతు కుటుంబాలకు ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000/–కేంద్రం వాటా రూ.2,000/– చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరిగినది. ప్రస్తుతం నవంబర్ 19 వ తేదీన రెండవ విడతలో రాష్ట్రం వాటా రూ.5,000/–కేంద్రం వాలా రూ.2,000/– చొప్పున విడుదల చేయడం జరుగుతుంది. ప్రస్తుతం చిత్తూరు నియోజకవర్గములో 20,326 రైతు కుటుంబాలకు రూ.7.46 కోట్లు ఆర్థిక సహాయం రైతు ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చూడా చైర్మన్ కటారి హేమలత, ఎక్స్ ఎం ఎల్ సి దొరబాబు, టి డి పి స్టేట్ అఫిసియల్ సురేంద్ర కుమార్, చిత్తూరు మేయర్ అముద, చిత్తూరు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్, ఎక్స్ ఎం పి పి చంద్ర నాయుడు, ఎక్స్ జెట్ పి ఆర్ చంద్ర ప్రకాష్, టౌన్ బ్యాంక్ చైర్మన్ రమేష్ నాయుడు, ఎక్స్ జెడ్ పి ఎం బాలాజీ నాయుడు, మొదలియార్ చైర్మన్ త్యాగరాజన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జన సేన పార్టీ ఆది కేశవులు, ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, మొదలియార్ కో డైరెక్టర్ గోపాలకృష్ణ, రైతు సంగం ప్రెసిడెంట్ కాశి, చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ వెంకటేష్ యాదవ్, నాయకులు చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, అట్లూరి శ్రీనివాసులు, చిట్టిబాబు, సుబ్బానాయుడు, రఘు, జయచంద్ర నాయుడు, ప్రతాప్ నాయుడు,బాలాజీ నాయుడు, రైతు సంఘం నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు, రైతులు, జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది, అన్ని మండల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

### -తలపా దామోదరం రెడ్డి


ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



భారతరత్న, భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన తిరుపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ.. గరీబ్ హఠావో రోటీ, మకాన్, కపడ. అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు అదేవిధంగా అంటరానితనం రూపుమాపి హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ గృహాలు పేరిట పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఏకైక గొప్ప మహనీయురాలని ఆయన కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..అతి చిన్న వయసులోనే భారతదేశ తొలి మహిళా ప్రధానిగా భారతరత్న పొందిన తొలి మహిళగా భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినటువంటి ముఖ్యనేత, దేశంలో పేదరిక నిర్మూలన కొరకు 20 సూత్రాల పథకం అమలు చేసిన ఏకైక వ్యక్తి, బ్యాంకులను జాతీయ చేసి దేశ ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టిన గొప్ప నాయకురాలు, దేశంలోని ఆనాడు ఉన్నటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం కనుగొన్న ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి.రాంభూపాల్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం.వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల.లోకేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివశంకర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కృష్ణమూర్తి, నరేంద్రబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మూసీనా బేగం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## అధ్యాత్మిక మహా పాదయాత్రకు ఆహ్వానం..!

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (తురక అమరనాథ్): తిరుపతి.



సిరుల తల్లి తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారికి ప్రతి ఏటా కార్తీక మాసంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో గజ వాహన సేవకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఆ మేరకు ఈనెల 21 వ తేదీన శుక్రవారం అమ్మవారి గజ వాహన సేవకు తుడా మాజీ ఛైర్మన్, టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పణ చేయనున్నారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల నుంచి అమ్మవారి భక్తులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సారె సమర్పణలో భాగ స్వామ్యం కావాలని మోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక మహా పాద యాత్ర సాగే మార్గం ఉదయం 6 గంటలకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం ఉదయం 7 గం – గాంధీపురం ఉదయం 8 గం – అవిలాల ఉదయం 8.30 గం – లింగేశ్వర నగర్ ఉదయం 9 గంటలకు శ్రీనివాస పురం ఉదయం 9.30 గం – పద్మావతీపురం ఉదయం 10.30 గం – యోగి మల్లవరం ఉదయం 11 గం – తిరుచానూరు ఉదయం 11.30 గం– అమ్మవారి ఆలయం మధ్యాహ్నం 12 గం – ఆలయంలో అమ్మవారికి సారె సమర్పణ జరుగుతుంది అని తెలిపారు.

## అలేటిపాడు-ఆరూరులో చైతన్య భారతి బృందం సందడి

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



అలేటిపాడు, ఆరూరు గ్రామ పంచాయతీల పరంగా చైతన్య భారతి కళాజాత బృందం ఆధ్వర్యంలో జనజాగరణ ఊపందుకుంది. పల్లె వీధులలో కళాజాత ప్రదర్శనలతో ప్రభుత్వ పథకాలు, సేవలు, మరియు చెత్త సేకరణ ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.పాటలతో, నాటకాలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు ఉత్సాహంగా స్పందించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు,విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని, పరిశుభ్ర గ్రామం–ఆరోగ్యమైన జీవనం అనే సందేశాన్ని బలంగా ప్రతిధ్వనింపజేశారు. ప్రతి ఇంటి వద్ద తడి చెత్త–పొడి చెత్త విడిగా సేకరించడం, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత సాధ్యమని కళాజాత బృందం చెప్పిన సందేశం అందరినీ ఆకట్టుకుంది. ఈ అవగాహన కార్యక్రమాలు గ్రామస్థులలో మరింత చైతన్యం తీసుకువస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే దిశగా కీలకంగా నిలుస్తున్నాయని సర్పంచులు తెలిపారు. పల్లెల పరిశుభ్రతతో పాటు పౌర సేవల్లో ప్రజల సహకారం, అభివృద్ధికి పునాది అవుతుందని అధికారులు పేర్కొన్నారు.

## యర్రపోతు.గోపి నాయుడు మృతి పార్టీకి తీరని లోటు

### వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు కే.మణి నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని వేణుగోపాల పురం పంచాయతీ, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన గోపి నాయుడు పార్టీకి అంకిత భావంతో పని చేసిన నేతగా పేరుగాంచారు. ఈ వార్త తెలిసిన వెంటనే వైయస్సార్ పార్టీ సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి.రాజేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి నాయుడు పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలు చిర స్థాయిగా నిలిచిపోతాయని ఆయన కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని నూకతోటి.రాజేష్ పేర్కొన్నారు. చరవాణి ద్వారా గోపి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యర్రపోతు.గోపి నాయుడు సేవలను స్మరించుకుంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వారి ఇంటికి చేరుకొని నివాళులు అర్పించారు...

## పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు ప్రత్యేక శిక్షణ

### -ఎంపీడీవో ఉమ మహేశ్వరావు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



లిచిట్టమూరు మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్‌లో బుధవారం మొదటి రోజు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల కింద క్లీన్ %ఆ% గ్రీన్ విలేజ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన సంతరించుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి యొక్క ఆధ్వర్యంలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు.గ్రామాల్లో పర్యావరణాన్ని కాపాడండి, పచ్చదనం పెంచండి అనే మూల సూత్రాలతో ఈ శిక్షణ మరింత ఒత్తిడి అందించింది. పంచాయతీ ప్రతినిధులు తమ గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సంకల్పించారు. సుస్థిర అభివృద్ధికి పంచాయతీల స్వచ్ఛత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు అమలు చేయవలసిందని స్పష్టమైన సందేశం ఇచ్చారు.పంచాయతీ భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి పటిష్టం కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ పర్యావరణ సంరక్షణకు మైలురాయి అవుతుంది. స్థానిక స్వచ్ఛతపై, వ్యర్థాల సముచిత నిర్వహణపై ప్రాముఖ్యత పెంచుతుంది. పంచాయతీ నాయకులు, సభ్యులు తమ బాధ్యతలపై మరింత దృష్టి పెట్టాలని ప్రేరేపించింది.ఈ శిక్షణ కార్యకలాపాల ద్వారా గ్రామాలు పచ్చదనం, శుభ్రత వైపు మరింత ముందుకు పోతాయని గ్రామ ప్రజలు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ స్థాయిలో సుస్థిరాభివృద్ధి కార్యక్రమాలలో పంచాయతీలు కీలక పాత్ర పోషించనున్నాయి.పరిసరాల పర్యావరణ శుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో క్లీన్ %ఆ% గ్రీన్ విలేజ్ విధానం ప్రాముఖ్యతనుసరిస్తూ ఈ శిక్షణ కార్యక్రమం సరైన మార్గంలో సాగిందని పోలీస్ గ్రామ ప్రజాస్వామ్యంలో మంచి చైతన్యం ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారు.ఇలాంటి శిక్షణలు గ్రామాభివృద్ధికి మునవడిగా ఉంటాయి. గ్రామాలకు పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య సాధన కోసం పంచాయతీలు చర్య తీసుకోవాలి. అందరూ కలసి బాధ్యతలు ఆచరణలో తీసుకురానివ్వాలని పేర్కొన్నారు.శిక్షణ ముగింపు సదస్సులో పంచాయతీ ప్రతినిధులు గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి సాధనలో తమ సహకారం ఇవ్వనున్నట్టు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇతర అధికారులు కార్యక్రమ విజయాన్ని స్వాగతించారు.ఈ శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రంగంలో చిట్టమూరు మండలానికి మార్గదర్శకం అవుతుందని తెలియజేసారు.

## అన్నదాత సుఖీభవ పథకం తో రైతన్నలకు చేయూత

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- వెంకటరాజుల కండ్రిగ వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే
- పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ లో నెట్ బాల్ సెలక్షన్ పోటీలు ప్రారంభం
- అయ్యప్ప భక్తుల ఇరుముడి పూజల్లో ఎమ్మెల్యే
- సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :





అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం రైతులకు చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు ఎమ్మెల్యే పిచ్చాటూరులోని శ్రీ వీరబ్రహ్మ స్వామి ఆలయానికి చేరుకుని అయ్యప్ప భక్తుల ఇరుముడి పూజలో పాల్గొని తరించారు. అక్కడ నుండి పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ కు ఎమ్మెల్యే చేరుకొని ఉమ్మడి చిత్తూరు జిల్లా నెట్ బాల్ సెలక్షన్ పోటీలను ప్రారంభించారు. అనంతరం సత్యవేడు లోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి చేరుకొని అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. తదుపరి సత్యవేడు మండలంలోని వెంకటరాజుల కండ్రిగ సమీపంలో ఉన్న వంతెనను ఎమ్మెల్యే పరిశీలించారు. వంతెన దుస్థితిని ఆర్ అండ్ బి అధికారులకు వివరించి త్వరగా వంతెన ను బాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. .అనంతరం సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో సమస్యలను విద్యార్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కంప్యూటర్ విద్యకు అధ్యాపకులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతులతో కలెక్టర్ సుమిత్ కుమార్

### ఏపీఐఐసీ అధికారులు ముఖాముఖి -నగరి ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి – నగరి:





విజయపురం మండలం కోసలనగరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయడమే ప్రభుత్వం లక్ష్యమని నగరి ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోసలనగరంలో జిల్లా కలెక్టర్ సుమిత్, ఏపీఐఐసీ అధికారులు రైతులతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులతో చర్చల అనంతరం ఎకరా భూమి రూ.14 లక్షలుగా ఒప్పందం కుదుర్చుకున్నామని, పండ్ల చెట్టు ఉంటే అధనంగా వస్తుందన్నారు. పరిశ్రమ స్థాపనకు విద్యుత్, తాగునీరు సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, పరిశ్రమ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించి ముందుకు రావాలన్నారు. పరిశ్రమల రాకతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతుందన్నారు. అనంతరం రూ.67 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టిన తొమ్మిది సిమెంటు రోడ్లను ప్రారంభించారు. అనంతరం పలువురు సమస్యలపై కలెక్టర్కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఆర్డీవో అనుపమ, ఎంపీడీవో రాజేంద్ర, ఏఈలు, ఏపీఐఐసీ అధికారులు, రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల డైరెక్టరు చిన బాబు, ఏఎంసీ చైర్మన్ రాజమ్మ, జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్, చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు గాదిరాజు రమేష్ రాజు, సింగల్ విండో అధ్యక్షులు బాబు యాదవ్, నాయకులు దశరథ రాజు సుధాకర్ రాజు, పలువురు టిడిపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ శ్రీకాళహస్తి ఆర్.సి పట్టణంలోని బాయ్స్ జడ్పీ హై స్కూల్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పి.ముని శ్రావణి పిడియాట్రిజిస్ట్ పిల్లల పోషకాహారం గురించి మరియు పిల్లల మానసిక ఆరోగ్యం గురించి వారి ఎదుగుదల గురించి ప్రస్తావించడం జరిగింది. పిల్లలకి అమలు చేయబడిన ప్రధానమైన నాలుగు హక్కులు జీవించే హక్కు, అభివృద్ధి హక్కు, పాల్గొనే హక్కు, గురించి వివరించడం జరిగింది. పిల్లల రక్షణ కొరకు జిల్లాస్థాయిలో బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేయబడడం జరిగిందని పిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియపరిచారు. మిషన్ కో - ఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ..పిల్లలందరూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఆశించడం జరిగింది.



ఈ రోజుల్లో పిల్లలకు చదువుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని టెక్నాలజీని దుర్వినియోగం కాకుండా మంచి విషయాల కోసం వాడాలని పిల్లలకు హితబోధ చేయడం జరిగింది. పి.ఓ.ఐ.సి కల్పన మరియు ఎల్పిపిఓ శోభా రాణి మాట్లాడుతూ..పిల్లల సంరక్షణ చట్టాల గురించి, పిల్లలకు రాజ్యాంగ పరంగా ఉన్న హక్కుల గురించి, ముఖ్యంగా ఫోక్సో ఏక్ట్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు ఎటువంటి సమస్యలు ఉన్నా రక్షణ కొరకు 1098 డిసిపియు వ్యవస్థ పని చేయడం జరుగుతుందని బాల కార్మికులు, బాల్య వివాహాల గురించి సమాచారం తెలియపరచాలని పిల్లలందరూ సురక్షితమైన వాతావరణంలో ఎదుగుతూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని దేశాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని తీగల వెంకటయ్య మాట్లాడుతూ..జిల్లా స్థాయి అధికారులు తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది కల్పనా పి ఓ ఐ సి, శోభారాణి ఎల్పిపిఓ ఐసిడిఎస్ సిబ్బంది భాగ్యలక్ష్మి సూపర్వైజర్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## సూళ్లూరుపేట ఎంపిడిఓ కార్యాలయంలో
# థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటరూరల్

సూళ్లూరుపేట ఎంపీడీవో కార్యాలయము నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణా కార్యక్రమం సూళ్లూరుపేట మండల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో పేదరికం లేని,మెరుగైన జీవనోపాదులు, ఆరోగ్యకరమైన గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామంగా, పరిశుభ్రమైన, హరిత గ్రామంగా, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన, సుపరి పాలన, మహిళా స్నేహపూర్వక గ్రామంగా ఉండాలనేదే థీమ్ ముఖ్య నిర్వచనం అని అధికారులు అవగాహన కల్పించారు. పారిశుధ్యంలో చెత్త ను తొలగించడం మాత్రమే కాదని ఆ చెత్తను ఎస్డబ్ల్యూపిసి ద్వారా సక్రమైన రీతిలో సంపదగా మార్చడం, మురుగు నీటి పారుదల వ్యవస్థ పనితీరు ఎల్డబ్ల్యూపిసి ద్వారా బాగుపర్చడం, బహిరంగ మలవిసర్జన నిర్మూలించి అందరు ఓడిపిప్లస్ వ్యక్తి గత మరుగుదొడ్లు సక్రమ మైన రీతిలో వాడుకొనేలా ప్రజలను చైతన్య పరచడం ద్వారా, కార్యాచరణపూర్తి చేయడం వంటి అంశాలపై ఆధారపడి వుంటుందని, ఇవి సక్రమంగా లేనపుడు, మనం చేయలేనపుడు, దీని యొక్క ప్రభావం మానవ మనుగడపై దుష్ప్రభావాలు చూపి ఆరోగ్య,ఆర్థిక,ఉత్పత్తి రంగాలపై ప్రభావం చూపుతాయని అని తెలిపారు. ఎక్కడ శుభ్రత ఉంటుందో అక్కడ ఆరోగ్యం,అభివృద్ధి ఉంటుందని, పారిశుధ్యం అనేది వ్యక్తి నుండి వ్యవస్థ వరకు చేపట్టవలసిన ఉన్నతమైన బాధ్యత అని గ్రామాల పచ్చదనం కొరకు, ప్రజల ఆహ్లాదం ఆనందం ఆరోగ్యం,కొరకు పర్యావరణ పరి రక్షణ కొరకు గ్రామాలలో మొక్కలు విరివిగా నాటి వాటిని పెంచడం ఒక్కటే మనకు వున్న మార్గం, లక్ష్యం అని అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్ లకు తెలియజేశారు.

# ఎల్‌పీఎం నెంబర్లు సబ్ డివిజన్‌కు అవకాశం

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:

రీ సర్వేలో ఇదివరలో కేటాయించిన ఎల్పిఎం నెంబర్లలో జాయింటుగా ఉన్న ఎల్పిఎం నెంబర్లను సబ్‌డివిజన్ చేసుకునేందుకు ప్రస్తుతం అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్డీవో అనుపమ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాయింట్ ఎల్‌పీఎం నమోదు కాబడిన పట్టాదారులు పరస్పర అంగీకారంతో మీ భూముల విస్తీర్ణమును సబ్ డివిజన్ చేసుకొనుటకు ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు రుసుము రూ.50/%-% మాత్రమే చెల్లించి సబ్ డివిజన్ చేసుకోవచ్చన్నారు. సబ్‌డివిజన్ విభజన కారణంగా భూమికి ఖచ్చితమైన హద్దులు, విస్తీర్ణం నిర్దారించబడుతుందని, 1బి కేటాయించడం జరుగుతుందని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి ప్రభుత్వ పథకములు లభించుట సులభతరమవుతుందన్నారు. క్రయ విక్రయాలకు, బ్యాంకు ఋణములు పొందుటకు అవకాశం ఉంటుందన్నారు. జాయింటు ఎల్‌పీఎంలు ఉన్నవారు వాటిని గుర్తించి సబ్‌డివిజన్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.యన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం మధ్యాహ్నం జరిగిన కబడ్డీ అండర్ - 14 బాలురు మరియు బాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేయడం జరిగింది. ఈ పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఏడు డివిజన్ల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. వీరికి పోటీలు నిర్వహించి అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టుకి ఎంపిక చేయడం జరిగింది. వీరు ఈ నెల 22, 23, 24వ తేదీలలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రమణయ్య, టిడిపి మండల ప్రెసెండెంట్ ఎం.సుధాకర్ నాయుడు, ఏ.మ్.సి చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు. మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ మరియు ముని సుబ్రహ్మణ్యం బి.యన్ కండ్రిగ ఎస్ఐ హరి ప్రసాద్, స్కూల్ గేమ్స్ సెక్రటరీలు పి.కిషోర్ కుమార్, భార్గవి మరియు జిల్లాలోని వ్యాయామ దర్శకులందరూ పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## గత వైసిపి ప్రభుత్వ పాలనలో
# రైతాంగాన్ని సర్వనాశనం చేశారు

- రైతులను నమ్మించి నట్టేట ముంచారు ఎమ్మెల్యే పులివర్తి నాని
- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్రం ఇచ్చిన డబ్బులను కూడా వైసిపి దోచేసింది.
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలు అమలు

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి
(తురక అమరనాథ్) - తిరుపతి.



గత వైసిపి పాలనలో ప్రతి రంగాన్ని నాయకులు నిర్వీర్యం చేశారు అని కూటమి ప్రభుత్వం రాకతో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం ఎమ్మెల్యే పులి నాని అన్నారు. రైతులకు నిధులిస్తున్నాం, నీళ్లిస్తున్నాం, యంత్రపరికరాలు, యూరియా , సేంద్రియ విత్తనాలు, పంపిణీ చేస్తూ రైతులను అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. పార్టీ మూల సిద్ధాంతంలో రైతు సంక్షేమం ఉంది పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉంది అని ఎమ్మెల్యే,ఎంపి ఉద్ఘాటించారు. ఎలక్షన్ సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ ముందుకు వెళుతున్న సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడప జిల్లా కమలాపురం నియోజవర్గం పెండ్లిమర్రి మండలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం సూరావారిపల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ గుడి, కళ్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ , ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అధోగతి పాలు పట్టిస్తూ పాలను కొనసాగించారని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా కేంద్ర ప్రభుత్వం రైతులకు విడుదల చేసిన నిధులను వైసిపి నాయకులు దోచేసారని ఎద్దేవా చేశారు. అయితే కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాతలను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఒక్క రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున మూడు విడతలుగా నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సాదారణ రైతు కుటుంబం నుంచి బయటకు వచ్చి రాజకీయంలో తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రెండవ విడతలో అన్నదాత సుఖీభవ పథకంలో చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 26062 మంది రైతులకు 17.61 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అని ఎమ్మెల్యే, ఎంపీ ఇరువురు తెలియజేశారు. బుధవారం అన్నదాత సుఖీభవ పథకం రెండో విడతను చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో పాకాల మండలంలో 5029 మంది రైతులకు 3.47, చంద్రగిరి 4594 మందికి 2.92, రామచంద్రాపురం 4397 మందికి 2.91, తిరుపతి రూరల్ 2919 మందికి 1.93, చిన్నగొట్టిగల్లు 4359 మందికి 3.01 మందికి, యర్రావారిపలెం 4944 మందికి 3.37 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే ఎంపీ ఇరువురు కార్యక్రమం ఉద్దేశించి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, సింగిల్ విండో చైర్మన్ లు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

## -నివాళులర్పించిన జనసేన వీర మహిళలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



మన భారతదేశం లో 1857వ సంవత్సరంలో ఎన్నో కోట్ల మంది మహిళలకు గుండెల్లో ధైర్యాన్ని నింపినటువంటి ఒక గొప్ప మహిళ వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినం, అతి తక్కువ వయసులో మన స్వాతంత్రం కోసం పోరాడి, మన దేశం కోసం ప్రాణాలర్పించడం జరిగింది. అంతటి గొప్ప ధైర్య సాహసాలు కలిగినటువంటి మహిళ యొక్క స్ఫూర్తితో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ వీర మహిళ విభాగం ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ రోజు మహిళలంతా కూడా ధైర్యంగా రాజకీయాల్లోకి రాగలుగుతున్నామంటే దానికి గల కారణం ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి మహిళ యొక్క ధైర్య సాహసాలు, స్ఫూర్తి మహిళలకు వీర మహిళా విభాగం అని నామకరణం చేసి ప్రత్యేక స్థానం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు. వీర మహిళా విభాగం యొక్క ప్రఖ్యాతిని అభివృద్ధిపరిచే విధంగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు పేట.శారద, నారాయణ గాయత్రి, పవిత్ర, బత్తెమ్మ, పద్మ, జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట.చిరంజీవి, మనీ, నవీన్, దినేష్, మహేష్, భాను ప్రకాష్, ముని చంద్ర, రాజా, సాయి, లోకేష్ , తదితరులు పాల్గొన్నారు...

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## -డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:




గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ అన్నారు. బుధవారం కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలాన్ని వృధాచేయక విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. కళాశాలలో పోటీ పరీక్షలకు సంబంధిత పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని చదివి పోటీ పరీక్షలకు సంసిద్ధం కావాలన్నారు. వివిధ అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రాజు, ఐక్యూ కోఆర్డినేటర్ ఇందిరా ప్రియదర్శిని, అధ్యాపకులు రామాంజులు, నవీన్, లాల్‌బాషా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని శాఖా గ్రంథాలయం వారు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం బహుమతులు అందజేశారు. ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం ముఖ్యఅతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. గ్రంథాలయ అధికారి గురుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజా భూమి ప్రతినిధి - చిత్తూరు:



అంగవైకల్యం ఉన్న వారికి ఉపకరణాలను అందించేందుకు ఈ నెల 19 నుంచి 25 వతేదీ వరకు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాల్లో క్యాంపులు, ఆధార్ కార్డుల నమోదు కార్యక్రమాలు ఉంటాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఉంటాయన్నారు. బుధవారం చిత్తూరులోని ప్రభుత్వ పి.వి.కే.యన్ కళాశాలలో నిర్వహించిన క్యాంపును పరిశీలించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, నగర మేయర్ కుమారి అముద, తుడా చైర్పర్సన్ కఠారి హేమలత, విభిన్న ప్రతిభావంతులతో ముఖాముఖి మాట్లాడడం జరిగినది. హాజరు అయినటువంటి విభిన్న ప్రతిభావంతులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాతృమూర్తి నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్

మాజి ఎంపి, మాజి ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం జీవిత భాగస్వామి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి, భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఇంటి వద్ద ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సోమవారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో జరిగిన భీమవరం సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల అమృత సరళ కు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల అమృత సరళ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య తదితరులు అమృతసరళ కు శాలువాలు కప్పి, సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి మహిళా భాగస్వామ్యం తో మహిళా ఉద్యమంగా మన డబ్బులు మన లెక్కలు చేపట్టా



నారాయణ వనం ప్రజాభూమి ప్రతినిధి

బుధవారం ఈ నారీ ల ఆధ్వర్యంలో నారాయణ వనం లోని సన్నిధివీధి నందు మన డబ్బులు మన లెక్కలు పై బుధవారం అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం లో ఏ పి ఎం మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు పై అవగాహన కల్పించారు. అందరితో ప్రతిజ్ఞ చేపించారు. యాప్ ద్వారా సభ్యులు లెక్కలు చూచుకొనే విధంగా ఈ నారి లు స్వచ్ఛందంగా అవగాహణ కల్పించాలన్నారు. ఈ నారి యాప్ ప్రతి మహిళా డౌన్లోడ్ చేసుకొని లెక్కలు చూసుకొనే విదంగా నేర్పించాలని చెప్పారు. ప్రతి డ్వాక్రా మహిళా చైతన్య వంతులై వారి సంఘాన్ని ఒక బ్యాంకు లా తయారుచేసు కొనవలెనని కోరారు. సమావేశ అనంతరం టిటిడి కల్యాణ మండపం ముందు మానవహారం చేపట్టి, సచివాలయం వరకు ర్యాలీ చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సి సి నాగేంద్రరావు,వి ఓ అధ్యక్షులు ఏ. పొంగోడి , వి ఓ ఏ బి.సుగుణ , ఈ నారి లు ఎన్ హేమలత, వి. వేండమ్మా,జి వి. భాను మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

స్థానిక శ్రీ స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏబీవీపీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మన్నూరు మల్లికార్జున పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మన్నూరు.మల్లికార్జున మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి మహిళ శక్తికి నిదర్శనం. మహిళ అనుకుంటే ఏదైనా సాధించగలదనే విషయాన్ని ఆమె తన కార్యాచరణతో నిరూపించారు అని పేర్కొన్నారు. నేటితరం అమ్మాయిలు పాశ్చాత్య సంస్కృతి వైపు ఆకర్షితులయ్యే బదులు ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయుల్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చిన్న వయస్సు నుంచే దేశభక్తిని పెంపొందించుకొని చివరి రక్తబిందువుపాటు దేశం కోసం పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం రాబోయే తరాలకు సైతం స్ఫూర్తిదాయకం అని మల్లికార్జున అభిప్రాయపడ్డారు. భారతదేశంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నదని ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూరిలో కూడా మహిళలు ముందుండి సేవలు అందించడం దేశంలోని మహిళా సాధికారతకు నిదర్శనమని అన్నారు. కేంద్ర మంత్రివర్గం, ముఖ్యమంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా మహిళలు అనేక రంగాల్లో ముందంజ వేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ..ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం అందరికీ ఆదర్శం. ఇలాంటి కార్యక్రమం మా కళాశాలలో నిర్వహించినందుకు ఏబీవీపీ గూడూరు శాఖకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, ఏబీవీపీ నగర కార్యదర్శి శివచరణ్, మహిళా కన్వీనర్లు కీర్తన, మేఘనా, సింధు, సామంత్, హాసిని, తదితరులు పాల్గొన్నారు...

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళి



ప్రజాభూమి ప్రతినిధి నగరి :

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళి అర్పించారు. టవర్ క్లాక్ సెంటర్ వద్ద మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లా పిచ్చి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబు ఇందిరాగాంధి జాతికి చేసిన సేవలను వివరించారు. అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నటరాజ మొదలియార్, చిరంజీవి రెడ్డి, నాగేశ్వరరావు, దేశయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండ స్వామి దర్శనం

### మాజీ ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు అంజూరు.తారక శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొండకావూరు గ్రామలో కోటప్పకొండ పైన వెలసిన ప్రసిద్ధి చెందిన మహిమాన్విత క్షేత్రం శ్రీత్రికోటేశ్వరుని కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుహోకుటుంబ సభ్యులకు కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తేజు రాయల్, ప్రసాద్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# సింహ వాహనంపై యోగ నరసింహుడి అలంకారంలో సిరులతల్లి

ప్రజాభూమిప్రతినిధి, తిరుపతి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం రాత్రి సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో అమ్మవారు భక్తులను కటాక్షించారు. సింహం పరాక్రమానికి, శీఘ్రగమనానికి, వాహనశక్తికి ప్రతీక. అమ్మవారికి సింహం వాహనంగా సమకూరిన వేళ దుష్టశిక్షణ, శిష్టరక్షణ అవలీలగా చేస్తుంది. భగవతి పద్మావతి ఐశ్వర్యం, వీరత్వం , యశస్సు, శ్రీ (ప్రభ), జ్ఞానం, వైరా గ్యం అనే ఆరు గుణాలను భక్తులకు ప్రసాది స్తుంది. శ్రీ వేంకటేశ్వర హృదయేశ్వరిని స్వామితో మమేకమైన శక్తిగా ధ్యానించడం సంప్రదాయం. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సిరులతల్లికి వేడుకగా స్నపన తిరుమంజనం

- ప్రత్యేక ఆకర్షణగా నెమలి ఈకల మాల, ద్రాక్ష మాలలు
- భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం అమ్మవారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో ప్రత్యేకంగా ఫల పుష్పాలతో రూపొందించిన మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర చామర, వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను నిర్వహించారు.ఏడు రకాల మాలలు ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుష సూక్తం, శ్రీప్రశ్నసంహిత మంత్రాలను అర్చకు లు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక మాల వంతున ఏడు రకాల మాలలను అమ్మవారికి అలంకరించారు. నెమలి ఈకల మాల, ద్రాక్ష, రోజ్ పెటల్స్, వట్టివేరు, తులసి, రంగురాళ్లతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరించారు.భక్తులను విశేషంగా ఆకట్టు కున్న పుష్పాలంకరణ శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలోని ధ్వజమండపం, గర్భాలయం, శ్రీకృష్ణస్వామివారి ఆలయం, శ్రీ సుందరరాజ స్వామివారి ఆలయం, వాహనమండపం, ఆస్థానమండపం టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. గార్డన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 80 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నయన మనోహరంగా శివపార్వతుల కళ్యాణం

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి





పట్టణంలోని విద్యానగర్ ధనంబోడులో వేంచేసియున్న శ్రీ నాగలక్ష్మి అమ్మవారి ఆలయంలో స్వామివారి 37 వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మాస శివరాత్రిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి స్వామి వారి పార్థివలింగానికి నమక చమకాలు తో రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం ఉమా నాగలింగేశ్వర స్వామి వారి కల్యాణాన్ని మెడ తాళాలు వేద పండితుల అంత్రోస్చారణలమధ్య వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగాఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలంకరణలతో నైన మనోహరంగా అలంకరించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించమని శివపార్వతుల వేషాలతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ , ఆలయ అర్చకులఆధ్వర్యంలో కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అభిషేకాన్ని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు



శాఖా గ్రంథాలయం, తొట్టంబేడు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొట్టంబేడు విద్యార్థిని విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో డిజిటల్ గ్రంథాలయాల ఆవశ్యకత మరియు గ్రంథాలయాల ప్రాముఖ్యత అంశముల పై వ్యాసరచన, స్వచ్ఛ భారత్ స్వర్ణాంధ్ర అంశములపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా జ్ఞాపికలు,జాతీయ ప్రముఖుల గురించిన పుస్తకాలు ప్రశంసాపత్రాలు అందించుట జరిగినది.మిగిలిన విజేతలకు ముగింపు వేడుకలలో బహుమతులు ఇవ్వడము జరుగును. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.మోహన్ బాబు మాట్లాడుతూ సమున్నతమైన సమాజ నిర్మాణానికి గ్రంథాలయాలే చక్కటి మార్గాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రానిస్తునే ఆటలలో కూడా రాణించాలని అప్పుడే శరీరము ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలు సందర్శించడము అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయకుమార్ , కుమార మోహనరావు, శ్రీధర్ , వేణుగోపాల్ , ఆశలత, గాయత్రి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఆల్ఇండియా ఓపెన్‌చెస్ టోర్నమెంట్ లో విజయవంతం చేయండి..



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ సీతా రామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో డిసెంబర్ 13 వ, 14వ తేదీలలో ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు యువర్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతి క్లినిక్ లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ చెస్ టోర్నమెంట్లు డాక్టర్ ఎస్ నాగమణి మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ జస్ట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ జరుగు రెండు రోజులు భోజన వసతి కల్పించబడునని తెలిపారు. జస్ట్ టోర్నమెంటులో మొత్తము నగదు బహుమతులు రూ.1,25,000 ఉంటుందని తెలిపారు. టోర్నమెంట్ అడ్వైజర్స్ కమిటీగా బండ్లపల్లి రంగనాథం, వై కే శ్రీనివాసులు, టి అరిఫుల్లాఖాన్, ఎన్. శ్రీనివాసులు, ఏ వన్ చెస్ అకాడమీ నిర్వాహకులు, శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణ మండపం సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు డిసెంబర్ 10వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, 61 క్యాష్ ప్రైజెస్, 118 ట్రోఫీస్, ప్రవేశ రుసుము ఎంట్రీ ఫీజు రూ.1200 డిసెంబర్ 12వ తేదీ లోపు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, ఈశ్వరప్ప, జాకీర్ హుస్సేన్, షీలా నాగేంద్ర, జయరాం, బండ్లపల్లి రంగనాథ్, రాధాకృష్ణ, వైకే శ్రీనివాసులు, బాలం ఆదిశేషులు, కర్రే రమేష్ బాబు, ఎస్ వాసు పాల్గొన్నారు. మరిన్ని చెస్ వివరాల కోసం సెల్ నెంబర్ 9912647370కు సంప్రదించాలని తెలిపారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, పావులూరి శ్రీనివాసరావు, బాలాజీ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని చిలమత్తూరు వ్యవసాయ కార్యా లయం వద్ద రెండో విడత అన్న దాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో 21,287 మంది రైతులకు సంబంధించి రూ.14 కో ట్ల 68 లక్షలు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ, 100 శాఖల అధికా రులు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు తదితర అంశాల గురించి వివరించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం



అమలు చేస్తున్న పథకాలను అర్హులైన రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణయ్య, ఉద్యానవన శాఖ అధికారి మహేష్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి రాజు, చిలమత్తూరు, హిందూపురం, లేపాక్షి మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ప్రవల్లిక ఎంపిక

## కొడవండ్లపల్లి ZPHS విద్యార్థినికి అరుదైన గౌరవం

ప్రజాభూమి, ముదిగుబ్బ:

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించిన అండర్–17 ఖోఖో పోటీల్లో మెరిసి కొడవండ్లపల్లి



ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎన్.ప్రవల్లిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రవల్లిక అత్యుత్తమ ప్రదర్శనతో ప్రత్యేక గుర్తింపు పొందింది. చురుకుదనం, స్ఫూర్తి, కసితో ఆడిన ప్రవల్లిక ప్రదర్శన ఎంపిక కమిటీని ఆకట్టుకుంది. రాష్ట్ర పోటీల్లో జిల్లాకు నిలకడైన ప్రతిష్ఠ తీసుకురాగలదన్న ఆశలు క్రీడా వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రాశినేని రామానాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు శాంతలింగం, ఉపాధ్యాయులు ప్రవల్లికను అభినందించారు. కఠోర శ్రమ, నియమిత సాధనతో రాష్ట్రస్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు ఈనెల 23వ తేదీ నుండి విజయనగరంలో జరగనున్నాయి. పోటీలకు సిద్ధమవుతున్న ప్రవల్లిక రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించాలని పాఠశాల సిబ్బంది సహ విద్యార్థులు ఆశ భాగం వ్యక్తం చేశారు.

# కమిటీని రద్దుచేసి విచారణ జరిపించాలి

## -ముస్లిం మైనార్టీ యువకులు డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని మేళాపురం సర్కిల్ సమీపంలో ఉన్న మస్జిద్ ఏ కౌసర్ కమిటీని రద్దు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ ప్రాంత ముస్లిం మైనారిటీ యువకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ విషయంపై జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్ పెక్టర్ కు అన్ని ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అదేవిధంగా జామీయా మసీదు కమిటీతో బుధవారం రాత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత యువకులు మాట్లాడుతూ, పట్టణంలోని మేళాపురం ప్రాంతంలోని ముబారక్ నగర్ లో గత 26 సంవత్సరాల క్రితం దాతల సహకారంతో మసీదు నిర్మాణం కోసం రూ. 4 లక్షలు వెచ్చించి 10 సెట్ల స్థలాన్ని కొనుగోలు చేసి ఆ భూమిని మస్జిద్ ఏ ముజాహిద్ పేరున ముతవల్లి సమీవుల్లా పేరుతో రిజిస్టర్ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఆ స్థలంలో మసీదు నిర్మాణం చేపట్టకుండా మేళాపురం సర్కిల్ సమీపంలో దాతల సహకారంతో ఐదు సెట్ల స్థలంలో కౌసర్ మజీద్ నిర్మాణం చేయడానికి పదిమందితో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. అయితే ఆ కమిటీ ఇప్పటివరకు ఎటువంటి లావాదేవీలు చూపించడం లేదని, వెంటనే కమిటీని రద్దుచేసి, కమిటీ చేపట్టిన లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని జామీయా మసీదు ముతవల్లీ అస్లాంను కోరారు. లేని పక్షంలో యువకులంతా పోరాటానికి సిద్ధమవుతామన్నారు. దీనిపై స్పందించిన ముతవల్లీ యువకులు ఆవేశపడకుం డా ఉండాలని, ప్రత్యేక కమిటీ వేసి విచారణ చేపడతామని సూచించారు. ఈ సమావేశంలో జామీయా మసీదు కమిటీ తో పాటు యువకులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా రైతులు ఉద్యమించాలి



## -ఆదాయం ఉన్న పట్టు రైతులును ఆదుకోని ప్రభుత్వం

## -పట్టు రైతులు, రైతు సంఘం నాయకుల సలహా మేరకే మార్కెట్ నిర్మాణం చేయాలి

## -పట్టు రైతు సమావేశంలో నాయకులు


ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పంజాబ్ రైతులు ఉద్యమించిన ఉద్యమ స్ఫూర్తితో పార్టీలకతీతంగా రైతులు సమస్యలపై ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పట్టుగూళ్ళ మార్కెట్ లో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి అధ్యక్షతన పట్టు రైతు సంఘం జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న , పట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోంకుమార్, సిద్ధారెడ్డి లు పాల్గొన్నారు. తొలుత రైతులతో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పట్టు పరిశ్రమ పూర్తిగా పట్టు రైతుల మీదనే ఆధారపడి ఉందన్నారు. ఇలాంటి పట్టు రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కుదేలు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పట్టు రైతుల సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేయడంతో ఆ సమయంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కిలో సిబికి రూ.10, బైవోల్టిన్ కు రూ. 50 ప్రోత్సాహక రూపంలో ఇవ్వడంతో పాటు షెడ్ల నిర్మాణాలతో పాటు ఇతర వ్యవసాయ పరికరాలను పట్టు రైతులకు సబ్సిడీ రూపంలో అందించి ఆదుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి పట్టు రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. అనంతరం 2019లో ఎన్నికల సమయంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పట్టు రైతులతో పాటు పాడి రైతులకు సబ్సిడీలు అందించి ఆదుకుంటామని హామీలు ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం వైసీపీ ప్రభుత్వం పట్టు, పాడి రైతులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. దీంతో 2019 నుంచి కోట్లాది రూపాయలు పెండింగ్ లో ఉందన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడంతో పాటు ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సైతం రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ నుంచి సంవత్సరానికి రూ. 1. 50 కోట్లు ఆదాయం వస్తున్నప్పటికీ రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. పాలన పూర్తిగా అధికారుల చేతుల్లో ఉండాల్సి ఉన్నప్పటికీ రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలు బొమ్మల మారిపోయారన్నారు. ప్రోత్సాహకాలతో పాటు సబ్సిడీ కోసం పట్టు రైతులు అలుపెరుగని ఉద్యమాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రైతులను ప్రభుత్వాలు ఆదుకోకపోగా భూసేకరణ చట్టాన్ని అడ్డుపెట్టుకొని బలవంతపు భూసేకరణకు సిద్ధమైయిందన్నారు. ఈ భూ సేకరణ సైతం పెద్దల జోలికి వెళ్లకుండా పేదలు, దళిత, గిరిజనుల భూములనే సేకరిస్తున్నదన్నారు. అభివృద్ధికి రైతులు, రైతు సంఘం నాయకులు అడ్డు చెప్పడం లేదని, ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల భూమిని భూసేకరణ చట్టాన్ని అడ్డుపెట్టుకొని పరిశ్రమల పేరిట సేకరించారని తెలిపారు. ఆ భూముల్లో పరిశ్రమలను తీసుకుని వచ్చి స్థానిక యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పంటలు పండే భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడం, వీరు ఆ భూమిని వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకుని చేతులు దులుపుకోవడం పరిపాటిగా జిల్లాలో మారిపోయిందన్నారు. సేకరించిన భూములు బీడు భూములుగా మారిపోవడంతో పాటు భూమిని కోల్పోయిన రైతులు కూలీలుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూపురం పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న పట్టుగూళ్ల మార్కెట్ ను రూ. 8 కోట్లతో నూతనంగా నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అయితే ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చిన విధంగా నిర్మాణం చేయకుండా పట్టు రైతులను, రైతు సంఘం నాయకుల సలహాలు తీసుకుని నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ విషయాన్ని మార్కెట్ అధికారి మకి వివరించారు. పట్టు రైతుల సమస్యలపై త్వరలో జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టి రైతుల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. త్వరలో కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాలు చేపడతామని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో నాయకులు రామకృష్ణ రెడ్డి, నవీన్, జయరామిరెడ్డి, చైతన్య గంగిరెడ్డి, గోవిందప్ప, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరీ వెంకటరెడ్డి

# అక్రమ అరెస్టును ఖండించిన పొన్నపాటి

ప్రజాభూమి, పుట్లూరు



టీటీడీ పరకామణి కేసులో అత్యానసం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించినందుకు అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం అక్కడనుండి తాడిపత్రికి తీసుకుని వెళ్లి అక్కడినుండి గుంతకల్లు కోర్టుకు హాజరు పరచడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించడం జరిగింది. కోర్టులో హాజరపరచగా ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఇప్పటికైనా రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని వదిలి రాష్ట్రానికి సూపర్ పాలన అందించాలని ఆయన కోరారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలా నెరవేర్చకపోతే నెరవేర్చేంతవరకు ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన తెలిపారు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ గారి నాయకత్వంలో నాయకులను కార్యకర్తలను ప్రజలను కలుపుకొని పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# శ్రీనివాసునాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ సవాల్

- నిడదవోలు 100 పడకల ఆసుపత్రి అనుమతుల విషయంలో ఆధారాలు చూపించాలని డిమాండ్
- ప్రజలకున్న అనుమానాలు తీర్చడానికి ఏ వేదికపై అయినా చర్చకు సిద్ధమని సవాల్
- ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఉమ్మడి వేదికపై చర్చిద్దామని స్పష్టం
- పరిపాలన, ఆర్థిక అనుమతులు వస్తేనే పూర్తిస్థాయి అనుమతులు వచ్చినట్లని వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దే విషయమై ప్రజలకున్న అనుమానాలు తీర్చడానికి ఏ వేదికపై అయినా చర్చకు సిద్ధమని మంత్రి కందుల దుర్గేష్ మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసులు నాయుడుకు సవాల్ విసిరారు. బుధవారం నిడదవోలులోని రోటరీ ఆడిటోరియం నందు పీఎం కిసాన్ యోజన- అన్నదాత సుఖీభవ క్రింద నిధులు విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల నిడదవోలు ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా చేసే విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాలపై వివరణనిచ్చారు. కొందరు అజ్ఞానులు తాము గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు... నిజంగా మీరు పూర్తి స్థాయి అనుమతులు తీసుకొస్తే సంబంధిత పత్రాలను చూపించాలని మంత్రి దుర్గేష్ డిమాండ్ చేశారు. ప్రజలకున్న అనుమానాలు తీర్చడానికి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పేందుకు ఏ వేదికపై అయినా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా కలిసి ఉమ్మడి వేదికపై చర్చిద్దామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో మిడిమిడి జ్ఞానంతో మాట్లాడే నాయకులు ఎక్కువయ్యారని సెటైర్ వేశారు. ఒక హాస్పిటల్ ను అప్ గ్రేడ్ చేయాలంటే అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్స్ తో పాటు ఫైనాన్స్ శాంక్షన్స్ రావాల్సి ఉంటుందన్నారు. కేవలం పరిపాలన అనుమతులు మాత్రమే వస్తే సరిపోదని, ఆర్థిక అనుమతులు కూడా రావాలని స్పష్టం చేశారు. అంతే తప్ప ఒక రాయి వేసి బిల్డింగ్ కట్టేశాం వంద పడకలుగా మార్చేశామని ప్రజలను మభ్య పెట్టడం సరికాదని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి బిల్డింగ్ నిర్మిస్తే సరిపోదని, పూర్తి స్థాయి అనుమతులు తెచ్చుకోవాల్సి ఉంటుందని వివరణనిచ్చారు. నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేయాలంటే బిల్డింగ్ నిర్మాణం చేయడంతో పాటు బెడ్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని, వాటితో పాటు హెచ్ ఆర్ పాలసీలో భాగంగా హెచ్ ఆర్ ఎక్స్పెండేచర్ మంజూరు అవ్వాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా డాక్టర్లు, వైద్య సిబ్బందితో పాటు పారా మెడికల్ సిబ్బంది అవసరం ఉంటుందన్నారు. జీతాలు చెల్లించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినప్పుడే పూర్తిస్థాయి అనుమతులు వచ్చినట్లు అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు పంచిపెట్టేందుకు, ఇతరత్రా కార్యక్రమాలు చేసేందుకు అనుమతులు తెచ్చామంటే సరిపోదని హెచ్చరించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే తాను కొత్తగా ఎమ్మెల్యేను అయ్యాయని మాట్లాడిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ తాను విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఉన్నానన్న విషయం మీకు తెలిసి కూడా ఇష్టానుసారం మాట్లాడడం సరికాదన్నారు. ఆయన 2019లో ఎమ్మెల్యే అయ్యేనాటికే తాను 2007లో ఎమ్మెల్సీని అయి చట్టసభలకు వెళ్లానన్న విషయం మర్చిపోయినట్లున్నారన్నారు. 2013 వరకు పూర్తిస్థాయి ఎమ్మెల్సీ గా 6 ఏళ్లు పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదుల సంఖ్యలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. వ్యాపారం చేసుకునే శ్రీనివాసులు నాయుడుకు రాజకీయాలను అర్థం చేసుకునే శక్తి లేదనుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ అన్నారు. విద్యార్థి దశలోనే తాను స్టేట్ డ్రైనేజీ బోర్డు డైరెక్టర్ గా, అనంతరం జిల్లా స్థాయి అధ్యక్షుడిగా వివిధ రకాల హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించానని గుర్తుచేశారు. నాటి నుండి నేటి వరకు రాజకీయాలే పరమావధిగా పనిచేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ఘాటుగా చెప్పారు. నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో తాను మంత్రిని అయ్యానని అన్నారు. దార్శనికుడైన సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ లో మంత్రిగా పని చేస్తున్నానని ఇది తన రాజకీయ పరంపరకు ఉదాహరణ అని మంత్రి దుర్గేష్ ఘాటుగా వివరించారు. కొత్తగా వచ్చానని, కొత్తగా ఎమ్మెల్యేనయ్యాననే లాంటి మాటలు వినియోగించడం అవివేకం, అజ్ఞానం బయటపెట్టుకోవడమే అని విమర్శించారు. మీచుట్టూ ఉన్న మనుషులను అడిగితే తానెలాంటి వాడినో అర్థమవుతుందని, తాను ఏ రకమైన రాజకీయ సలహాలు ఇచ్చేవాడినో అడిగి తెలుసుకోవాలని సూచించారు. అజ్ఞానంగా మాట్లాడొద్దని మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాసులు నాయుడుకు మంత్రి దుర్గేష్ హితవు పలికారు.

## ఎ పి సి సి.జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ తో రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకుల భేటీ.



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడజిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జడ్.రాగంపేట కి చెందిన ఎ.పి.సి.సి.జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ హార్ట్ కి స్టెంట్స్ వైద్యం చేయించుకున్న కారణంగా వారిని పలుకురించ డానికి ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ మల్లిపూడి శ్రీ రామచంద్రమూర్తి, డి సి సి అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు, కాకినాడ సిటీ అధ్యక్షులు చెక్క నూకరాజు, ఎం.ఎం పళ్ళంరాజు ప్రత్యేక కార్యదర్శి కోటగిరి రంగారావు తదితరులు భేటీ అయ్యారు. డాక్టర్ నక్క సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపీసీసీ సభ్యులు శ్రీ వత్సవాయి సత్యనారాయణరాజు అనే బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు గొంప కొండబాబు, జిల్లా ఎస్ సి.సెల్ ప్రధాన కార్యదర్శి జోడ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధులు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ

ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాలు రైతుల ఆదాయాన్ని పెంచడం, పంట సాగు సమయంలో అవసరమయ్యే పెట్టుబడి సహాయాన్ని అందించడం ఈ పథకాల ప్రధాన లక్ష్య మని విశాఖపట్నం పార్ల మెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ తెలిపారు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమ లాపురం నియోజకవర్గ పెండ్లిమర్రి నుంచి రైతుల బ్యాంకు ఖాతాలలో అన్న దాత సుఖీభవ రెండో విడత నిధులు, 21 వ పీఎం కిసాన్ నిధులను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని ఆ దిశగా రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్య క్రమాన్ని స్థానిక శ్రీ పళ్ళ వెంకట్రావు కోకోనట్ సొసైటీ నుండి వర్చు వల్ విధానంలో ఎంపీ శ్రీ భరత్ స్థానిక శాసనస భ్యులు అయితా బత్తుల ఆనందరావు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, అమ్ముడా చైర్మన్ మల్లాడ స్వామి నాయుడు జిల్లా అధికారులు రైతాంగం తిలకించారు. ఈ సందర్భం గా పార్లమెంట్ సభ్యులు భరత్ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వంఅన్న దాత సుఖీభవ పథకంలో రెండో విడత రూ 5 వేల నిధులను పెట్టుబడి సహాయం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో విజయవంతంగా జమ చేసింద న్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రముఖ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత కింద నిధులు కూడా అర్హు లైన రైతుల ఖాతాల్లో డిబిటి ద్వారా జమ అయ్యాయన్నారు. ఈ విడత ద్వారా అర్హులైన రైతులకు నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధా నంలో ఆర్థిక సహాయం అందించబడిందన్నారు. నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడం వల్ల మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా ప్రయోజనం అందుతోందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రాధాన్యమని, భవిష్య త్తులో కూడా ఇటువంటి సంక్షేమ చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పరమావధిగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక మద్దతును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తు న్నాయ




న్నారు. జిల్లావ్యా ప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహాయంతో మరోసారి రైతులకు చేతిలో నేరుగా నగదు జమ చేసి, వ్యవసాయ రంగాన్ని ఉత్సాహపరిచేలా కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వాలు రైతుల ఆశీ ర్వాదంగా అన్నదాత సుఖీ భవ-పీఎం కిసాన్ నిధులు విడుదల చేశాయన్నారు పథక నిధులు జమ చేసినందుకు ముఖ్యమంత్రి వర్యులకు హాజరైన రైతులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ప్రస్తావించినట్లుగా రొటీన్గా ఒకే రకమైన పంటల సాగు కాకుండా మార్కెట్లో డిమాండ్ గల వరి వంగ డాల మార్పిడి చేయాలని సూచించారు. ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని ఆ దిశగా సేంద్రియ ఉత్పత్తుల సాగు చేసి అధిక లబ్ధిని పొందాలన్నారు. డ్రోన్ టెక్నాలజీతో వరి సాగులో రెండవ దఫా నానో యూరియా వాడి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలన్నారు. అదేవిధంగా అవుట్ పుట్ అధికంగా ఉన్న వంగడాలను సాగు చేసి వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవాలన్నారు రాబోయే రోజులలో మరిన్ని నూతన వరి వంగడాలు మార్కెట్లో డిమాండ్ ఉన్నవి సాగు చేయాలని సూచిం చారు రైతు ఉత్పత్తిదారుల సంఘాలను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేసుకొని ఫ్యాక్స్ అనుసంధానంతో బలోపే తం కావాలని అదేవిధంగా మరియు నరేగా అనుసంధా నంతో ప్రతి రైతు పెట్టుబడి ఖర్చు లను గణనీయంగా తగ్గించుకోవాలన్నారు. ప్రతి రైతుకుటుంబానికి అన్నదాత సుఖీభవ క్రింద రూ 5 వేలు పిఎం కిసాన్ రూ 2 వేలు ఒక్కోసారిగా రూ.7 వేలు నేరుగా ఖాతా లోకి జమ చేయడం రైతు సంక్షేమానికి పెద్ద ఆర్థిక పరి పుష్టి గా నిలుస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,34,439 రైతులకు అన్నదాత సుఖీ భవ రెండో విడత కింద రూ 5వేలు చొప్పున రూ 67.22 కోట్లు, పీఎం కిసాన్ జిల్లా వ్యాప్తం గా 21 వ విడత కింద రూ. 2 వేలు చొప్పున 1,16,852 మంది రైతులకు రూ 23.37 కోట్లు, వెరసి రూ.90.59 కోట్లు జమ చేయడం జరిగిం దన్నారు. అర్హత గల ప్రతి రైతు కు టుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. అన్నదాత సుఖీభవ రూ 14 వేలు మూడు విడతల్లోనూ సీఎం కిసాన్ మూడు విడతల్లో రూ 6 వేలు మొత్తం రూ 20 వేల నగదును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి సంవత్సరానికి మూడు విడత లుగా జమ చేస్తారన్నారు. పెట్టుబడి మద్దతు రైతు లకు పంట పెట్టుబడి ఖర్చులైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు, కూలీ ఖర్చులు ఇతర వ్యవసాయ అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందన్నారు. పంట వేసే ముందు లేదా కోసిన తరువాత ఆర్థిక భద్రతను అందించి, రైతులపై అప్పుల భారాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ పథకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించి, వ్యవసాయంలో పెట్టుబడికి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు మెట్ల రమణబాబు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి. బోసుబాబు జిల్లా పశుసంవర్ధక అధికారి కే. వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివా సరావు, సిబ్బంది రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోనసీమలో మావోయిస్టు కదలికలు

**-రావులపాలెంలో హిడ్మా అనుచరుడి అరెస్టు**



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం. ప్రశాంతతకు నిలయంగా ఉండే కోనసీమలో మావోయిస్టుల కదలికలు వెలుగులోకి వచ్చాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన ఎన్కౌంటర్ లో హతమైన మావోయిస్టు నేత హిడ్మా అనుచరుడైన సరోజ్ మండ్వి అలియాస్ ఓండాను బుధవారం రావులపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రావులపాలెం టౌన్ సిఐ ఎం.శేఖర్ బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కిష్టారం పి.ఎస్ ఏరియాలోని బుర్గులంకకు చెందిన సరోజ్ మండ్వి అలియాస్ ఓండా ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాకలో ఉంటున్నాడు. కుంట గ్రామంలో 5వ తరగతి వరకు చదివిన ఓండా 12వ ఏటనే మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై అటుగా ప్రయాణం ప్రారంభించాడు. మావోయిస్టు సానుభూతిపరుడిగా, మిలిషియాగా, కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. ప్రస్తుతం మొచాకీ ఎర్రా అలియాస్ ఎర్రదాదా సౌత్ డివిజనల్ మావోయిస్టు కమాండర్ ఇన్చార్జిగా ఉన్న కమ్యూనికేషన్ విభాగంలో కమాండర్ గా ఉంటూ మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. 2021 నుంచి జరిగిన వివిధ సంఘటనల్లో సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లను మావోయిస్టులు దాడులు చేసి హతమార్చడంలో కీలక పాత్ర పోషించాడు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు అత్యంత సన్నిహితుడిగా ఉంటున్నాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు - మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో హిడ్మా అతని భార్యతో పాటు పలువురు మావోయిస్టులు హతమైన నేపథ్యంలో పోలీసులు పక్కా సమాచారంతో రాష్ట్ర వ్యాప్తంగా తలదాచుకున్న పలువురు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. అందులో భాగంగా రావులపాలెం గౌతమి బ్రిడ్జి సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద ముందస్తు సమాచారంతో సరోజ్ మండ్విని బుధవారం సిఐ శేఖర్ బాబు అరెస్టు చేశారు. మారేడమిల్లి ఎన్కౌంటర్ తో అప్రమత్తమై రహస్యంగా కోనసీమ ప్రాంతంలో తలదాచుకునేందుకు వస్తుండగా అతడిని పక్కా సమాచారంతో అరెస్టు చేసినట్టు సిఐ తెలిపారు. అతని వద్ద నుంచి ఒక నాటు తుపాకీ, 10 తూటాలు స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో హాజరు పరుస్తామని సిఐ చెప్పారు.

# కరవాక గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి-మామిడి కుదురు

మామిడికుదురు మండలం కరవాక గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో శాసన సభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో భాగంగా మొదటిగా రూ 2.70 లక్షల మండల పరిషత్ సాధారణ నిధులతో పోస్ట్ ఆఫీస్ దగ్గరలో ఏర్పాటు చేసిన 25 KV ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. అనంతరం రూ 22.23 లక్షల నిధులతో పోస్ట్ ఆఫీస్ దగ్గరలో నిర్మించిన 100 KL సామర్థ్యం గల సంపును ప్రారంభించారు. తదుపరి రూ 45 లక్షల ONGC CSR నిధులతో సునామీ కాలనీలో నిర్మించిన 40 KL సామర్థ్యం గల OHSR ట్యాంకును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కరవాక పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ 25 KV ట్రాన్స్ఫార్మర్ ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం వలన లో ఓల్టేజ్



సమస్యలు చాల వరకు తగ్గుతాయని అన్నారు. అదే విధముగా 22.23 లక్షల రూపాయలతో లక్ష లీటర్ల కెపాసిటీ గల సంపు ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నో ఏళ్ల నుండి పూర్తి కానీ సంపు నేడు ప్రారంభం అయ్యింది అని అన్నారు. ఎలక్షన్ల ప్రచార సమయంలో ఇక్కడ కేవలం 5 కుళాయిలు మాత్రమే ఉన్నాయని కానీ నేడు అవి 500 కు పెంచాం అని 45 లక్షల నిధులతో 40 KL సామర్థ్యం గల OHSR ట్యాంకు ను ప్రారంభోత్సవం చేసుకోవడం ద్వారా మంచినీటి ఇక్కట్లను పూర్తిగా తగ్గిస్తున్నాం అని అన్నారు. అదే విధంగా సునామీ కాలనీలోని 20 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు లేక దాదాపు 25 సంవత్సరాలు నుండి ఇబ్బంది పడుతున్నారు ఇంటి లోన్ పెట్టువడానికి కానీ కరెంట్ మీటర్లు పెట్టుకోడానికి అవకాశం లేకుండా ఉందని కానీ నేడు వారందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశాం అని అన్నారు. అనంతరం రూ 9.62 లక్షల నిధులతో 26 బోట్లకు సమకూర్చినట్రాకింగ్ ట్రాన్స్ పాండర్స్ పంపిణీ చేశారు వీటి ద్వారా బోటు లోకేషన్ మరియు అక్కడ పరిస్థితులను సులభంగా తెలుసుకోవచ్చు అన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ - కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించే 2వ విడత కార్యక్రమాన్ని రాజోలు నియోజకవర్గ పరిధిలో ప్రారంభించారు. మొదటి విడతలో 7000 రూపాయలు రెండో విడతగా 7000 రూపాయలు మొత్తంగా ఇప్పటివరకు 14000 రూపాయలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించిందని అన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందించనుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో భారీ అన్నదానం

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి పుష్కర ఘాట్ వద్ద హరిహర క్షేత్రంగా పేరుపొందిన గౌతమేశ్వర స్వామి రమా సత్యనారాయణ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్తిక వన సమారాధనలో భారీసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్తీకమాసం చివరి రోజు కావడంతో సమీప గ్రామాలనుంచి భక్తులు తరలివచ్చారు. అరిటాకులో ఉసిరి చెట్టు నీడలో భోజనాలు ఏర్పాటు చేయడం విశేషంగా చెప్పుకున్నారు. డబ్బై సంవత్సరాల క్రితం సాధువుగారు అనే ఆయన నెలకొల్పిన సంప్రదాయాన్ని కొనసాగింపులో భాగంగా ప్రతీ ఏటా వనభోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకుడు కవల శ్రీనివాస్ తెలిపారు. పురాణ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. రేకపల్లి వీరాస్వామి



మాస్టారు రమాదేవి దంపతులు పూజా సామాగ్రిని ఉచితంగా అందించారు. కవల శ్రీనివాస్, డి.వి.వి.సత్యనారా యణ,సింగం శివ రామ కృష్ణ, దూడల మునేశ్వర రావు, కిల్లాని అప్పారావు, గోలి శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## విదేశీ వద్దు స్వదేశీ ముద్దు...బిజెపి విస్తృత ప్రచారం



ప్రజా భూమి ప్రతినిధి-కాట్రేనికోన

ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలని, విదేశీ వస్తువులపై మోజు తగ్గించుకోవాలని బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి సూర్యనారాయణ గుప్త ( నానాజీ) పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఈ విషయాన్ని తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.మంగళవారం మండల నడవపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మట్ట సూరిబాబు,దొమ్మేటి పల్లవి వెంకటరావు,పాకాలపాటి త్రినాథ్ వర్మ,దొమ్మేటి గోపాలరావు,కట్ట రాజారావు, మోటిపల్లి నాని,ఉప్పలపాటి సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న హుండీ లెక్కింపులో అపచారం

### హుండీ లెక్కింపులో 60 వేలు రూపాయలు దొంగతనం చేసిన సేవకుడు

ప్రజా భూమి ప్రతినిధి- కొత్తపేట



ఆత్రేయపురం - డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి చెందిన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీ లెక్కింపు సందర్భంగా సంచలనాత్మక ఘటన వెలుగుచూసింది. హుండీ లెక్కింపులో పాల్గొన్న సేవకుల్లో ఒక సేవకుడు సుమారు రూ.60 వేల రూపాయలు అపహరించినట్లు సదేవస్థానం అధికారులు వెల్లడించారు. ద్రాక్షారామం ప్రాంతానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాసరావు అనే సేవకుడు ఈ చోరీకి పాల్పడ్డాడని, హుండీ లెక్కింపులో సమయంలో కొంత నగదు తనతో పాటు బయటికి తీసుకెళ్లాడనే అనుమానం రావడంతో అతనితో పాటు వచ్చిన సేవకులు గమనించి ఆలయ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఆలయ యాజమాన్యం అతడిని పట్టుకొని ప్రాథమిక విచారణ చెయ్యగా, అతని వద్ద నుండి 60 వేలు రూపాయలు ఉన్నట్లు గుర్తించి అతడిని స్థానిక ఆత్రేయపురం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని, దేవస్థానం సిబ్బంది ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై రాము దర్యాప్తు చేస్తున్నారు.

### పల్లంకుర్రు వైసీపీ నాతి సత్యనారాయణతోనే...

## రచ్చబండలో ఎమ్మెల్యే ప్రకటన ఊపిరి పీల్చుకున్న వైసీపీ అనుచరగణం

ప్రజా భూమి ప్రతినిధి-కాట్రేనికోన



వైసీపీ గ్రామకమిటీ నాయకులు,కార్యకర్తలు అందరూ పల్లంకుర్రు మాజీ సర్పంచ్ నాతి సత్యనారాయణ యెలుబడీలో పార్టీ కార్యక్రమాలకు హాజరుకావాలని,అయన నేతృత్వంలోనే పనిచేయాలని ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత వైసీపీ కో ఆర్డినేటర్ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు.బుధవారం పల్లంకుర్రు సర్పంచ్ నాతి అలివేణి నివాసం వద్ద వై ఎస్ ఆర్ సిపి తలపెట్టిన కోటిసంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమం జరిగింది.ఈ రచ్చబండ కార్యక్రమానికి ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు ముఖ్య అతిధిగా హాజరైన పొన్నాడ సతీష్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ పనిచేసిన ఉపేక్షించేది లేదని అన్నారు.పల్లంకుర్రు వైసిపిలో ఉన్న ప్రతిఒక్కరు నాతి సత్యనారాయణ ఆధ్వర్యంలోనే పార్టీ కార్యక్రమాలు చేయాలనీ అన్నారు. ఇప్పటికే పార్టీ అదేసించిన కోటిసంతకాల పల్లంకుర్రులో అద్భుతంగా చేసారాని మాజీ ఎమ్మెల్యే పల్లంకుర్రు వైసీపీ కేడర్ ను ప్రశంసలు తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను,కూటమి ప్రభుత్వం ప్రయివేటు రంగానికి కట్టిబెట్టడాన్ని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తీవ్రంగా వ్యతిరేకించారు.అనంతరం గ్రామ కమిటీ ఎన్నికల్లో వైసిపి గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా నాతి సత్యనారాయణ ఎంపిక చేశారు.నిన్నటి వరకు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా సేవలందించిన నాతి సత్యనారాయణను తొలగించి,సత్యనారాయణ సతీమణి నాతి అలివేణి కి ఇచ్చారు. గ్రామకమిటీ సత్యనారాయణ కు ఇవ్వడం పట్ల పల్లంకుర్రు వైసిపి క్యాడర్ పొన్నాడ సతీష్ కుమార్ చాతుర్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు నల్లా నరసింహా మూర్తి,సెంట్రల్ కమిటీ సభ్యులు పితాని బాలకృష్ణ,రాష్ట్ర నాయకులు పి చిట్టిరాజు,రాష్ట్ర సీఈసీ సభ్యులు కాశి ముని కుమారి,రాష్ట్ర నాయకులు పెయ్యిల చిట్టిబాబు,రాష్ట్ర నాయకులు వల్లభూని దొరబాబు, మండల అబ్జర్వర్ ఢిల్లీ నారాయణ,రాష్ట్ర నాయకులు ఏడిద సుబ్బు,కాట్రేనికోన జెడ్పిటిసి నేల కిషోర్, మండల ఎంపిపి కొల్లాటి సత్యం,నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు మోకా రవికుమార్, ముమ్మిడివరం నగరపంచాయతి చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, కందికుప్ప సర్పంచ్ చల్లగల అప్పారావు,పల్లం సర్పంచ్ మల్లాడి వీరబాబ్జి, యువ నాయకుడు నాతి కవి రాజు వివిధ గ్రామాల యంపిటిసిలు,సర్పంచ్లు,వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

## 'అన్నదాత సుఖీభవతో ' రైతులకు భరోసా... కూటమి నాయకులు

### మురారిలో జగ్గంపేట నియోజకవర్గం రెండో విడత రైతులకు నిధులు విడుదల.

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట.

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మురారి గ్రామంలోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జగ్గంపేట నియోజకవర్గం జనసేనఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ ప్రారంభించారు. రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పిఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని వారు అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు, కూటమి నాయకులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.ఈ సందర్భంగాపోతుల మోహనరావు, తుమ్మలపల్లి రమేష్, అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ... సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలో మొదటి విడత 30.371, రెండవ విడత 30820 మంది మొత్తం61,191 రైతులకు రైతులకు గానూ 41 కోట్ల 21 లక్షలు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ. 20 వేలు అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో తోట రవి, అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, జాస్తి వసంత్, పైడిపాల సూరిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, చావా చౌదరి, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) దాపర్తి సీతారామయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, గండేపల్లి జగ్గంపేట కిర్లంపూడి గోకవరం వ్యవసాయ అధికారులు, జగ్గంపేట ఉద్యాన అధికారిని, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

- మంత్రి నారాయణ
- రాజమహేంద్రవరంలో 180 కి.మీ. కొత్త డ్రెయిన్లు
- అక్రమ నిర్మాణాలకు రాజీ లేదు
- ఎల్ఆర్ఎస్/బిఆర్ఎస్‌కు వెంటనే దరఖాస్తు చేయాలి
- కమిషనర్ రాహుల్ మీనా

## రూ.5 వేల కోట్లతో తొలిదశ డ్రెయిన్ల నిర్మాణం

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

నియమ నిబంధనలు పాటించకుండా నిర్మించిన అక్రమ లేఅవుట్లు మరియు నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. నగర అభివృద్ధి, పుష్కర పనులపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.కమిషనర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పి నారాయణ మాట్లాడుతూ, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్ / బిఆర్ఎస్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పొరపాట్లకు తావు ఇవ్వకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డివియేషన్లతో నిర్మాణాలు చేసినవారు వెంటనే ఎల్ఆర్ఎస్/బిఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలని, లేని పక్షంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ పరిష్కారానికి విస్తృత రోడ్ల ప్రతిపాదనలు చెయ్యడం జరుగుతోందని, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. బొమ్మూరు-సరస్వతి ఘాట్ వరకు 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు అవసరం అన్నారు. మధురపూడి- కడియం వయా దివాన్ చెరువు రోడ్డు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయన్నారు.

మున్సిపాలిటీల్లో 3 దశల్లో డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా డ్రెయిన్ల నిర్మాణానికి మొత్తం రూ. 29,000 కోట్లు అవసరమని, వీటిని మూడు ప్రాధాన్యతలుగా విభజించినట్లు , అందుకు అనుసరించి కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ప్రాంతాలకు రూ. 5,000 కోట్లు , రెండో దశకు మరో రూ. 5,000 కోట్లు, మూడో దశకు రూ. 19,000 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మొదటి దశను మూడు సంవత్సరాల్లో పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. రాజమహేంద్రవరం నగరంలో 180 కి.మీ. మేర తొలి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా డ్రెయిన్ల నిర్మాణం పనులు ప్రతిపాదించినట్లు తెలిపారు. నగరానికి మొత్తం 862 కి.మీ. డ్రెయిన్లు అవసరం కాగా, ప్రస్తుతం 527 కి.మీ. నిర్మాణాలు పూర్తై ఉండగా, అమృత్ ద్వారా 30 కి.మీ. పనులు జరుగు తున్నాయన్నారు. మిగిలిన 303 కి.మీ.లో 180 కి.మీ.ను తొలి ప్రాధాన్యతగా గుర్తించి రూ.



65-75 కోట్లు అంచనా వేసినట్లు మంత్రి వెల్లడించారు. టీడీఆర్ బాండ్లలో పెండింగ్‌లో ఉన్న 40 బాండ్లు నెల రోజుల్లోగా క్లియర్ చేయాలని, ఇకపై భూసేకరణకు సంబంధించిన బాండ్లను 21 రోజుల్లో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డ్సులో జల్ సంచాయ్-జన్ భాగీదారీ విభాగంలో నాలుగో ర్యాంకు సాధించినందుకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకటరమణ, అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు.

- కోరం లేక గంట ఆలస్యంగా ప్రారంభమైన సమావేశం
- కొందరు అధికారులు తీరు మార్చుకోవాలన్న ఎంపీడీఓ చలం

## సర్పంచ్ లకు సమాచారం ఇవ్వకపోతే ఎలా?

ప్రజాభూమి ప్రతినిధి -కాట్రేనికోన

గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలకు సంబందించిన కనీస సమాచారం సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు కు ఇవ్వడం లేదని సర్పంచ్ లు చెల్లి సురేష్,ఉప్పుడి సర్పంచ్ రంభాల రమేష్ ఆరోపించారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోలాటి సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు, రెండు గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం సభ్యులు సమయానికి రాకపోవడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఎంపీపీ కోలాట సత్యవతి కోరారు. సమావేశం లో ఎంపిటిసిలు,సర్పంచ్ లు వివిధ గ్రామాలలో ఉన్న పలు శాఖలకు సంబందించిన సమస్యలను అదికారులు దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామాలలో అక్రమ విద్యుత్ మోటార్ లను తొలగించేందుకు సర్పంచ్‌లు సహకారం ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ జే ఈ సుబ్రమణ్యం తెలిపారు. రబీ పంటకు యూరియా కొరత లేకుండా చూడాలని కందికుప్ప ఎంపీటీసీ సభ్యులు గెడ్డాడి గుణ వేణు ఏ ఓ మృదుల దృష్టికి తీసుకు వచ్చారు. మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి సర్టిఫికెట్లన్నీ సకాలంలో అందిస్తున్నామని తాసిల్దార్ రవికిరణ్ తెలిపారు. 65 సంవత్సరాల వయసు మళ్ళిన వారికి రేషన్ ఇంటికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ తెలియజేస్తామని ఆయన తెలిపారు. కుటుంబంలో 65 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారి విషయంలో ఈ నిబంధన వర్తించదని ఆయన తెలిపారు. మండలంలో ఆక్వా చెరువులకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని ఎఫ్ డి ఓ చలపతి తెలిపారు. మండలంలో మొత్తం 7213 ఎకరాలకు గాను 2144 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగిందని మిగిలిన వాటికి పూర్తి చేస్తామన్నారు ప్రభుత్వం అందించే సబ్సిడీ రావాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. ఈనెల 21వ తేదీ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు మండలానికి వచ్చే అవకాశం ఉందన్నారు గ్రీన్ క్లైమేట్ ఫండ్ ద్వారా సముద్రపు నాచు పెంచే కార్యక్రమం జరుగుతుందని పల్లం, చిర్రయాణం గ్రామాలలో పీతల పెంపకం చేపల పెంపకం చేయడం జరుగుతుందని ఎఫ్ డి ఓ తెలిపారు . పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభాలు పడిపోయేలా ఉన్నాయని వాటిని వెంటనే మార్చాలని సర్పంచ్ నాటి అలివేణి విద్యుత్ ఏ ఈ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ తీర్మానం ఇచ్చినట్లయితే పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కందికుప్ప వెటర్నరీ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ పశువుల దాన 50 కేజీలు 1020 రూపాయలకు సొసైటీల ద్వారా అందించడం జరుగుతుందని , పెయ్య దూడలు పుట్టే విధంగా సేమన్ ఇంజక్షన్ లు అందుబాటులో ఉంచామని తెలిపారు. గెద్దనాపల్లి పశువైద్యశాలను తొందరగా ప్రారంభించాలని పాడి రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని గెద్దనాపల్లి సొసైటీ అధ్యక్షులు వనచర్ల నాగేశ్వరరావు గెద్దనాపల్లి పశువైద్యాధికారి దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా వైద్యాధికారి బదులిస్తూ కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు పూర్తయినప్పటికీ ప్రారంభించకుండా ఉంచారాని, కాంట్రాక్టర్ తమకు కూడా సరిగా స్పందించడం లేదని, సుమారు రెండు సంవత్సరాల నుండి అద్దె భవనంలో సేవలు అందిస్తున్నామని అద్దె కూడా తానే కడుతున్నానని సభలో తెలిపారు. ,గ్రామాలలో నూతనంగా గృహ నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారుల పేర్లు నమోదు చేసుకోవాలని ఏఈ వేణు తెలిపారు,

కాట్రేనికోన పంచాయతీ పరిధిలో ఇటీవల అక్రమణ గురైన ప్రదేశంపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ అదికారులకు సూచించారు,సమావేశానికి హాజరు కాని అధికారులపై కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు ఎంపిటిసి సభ్యుడు సంగాని మునింద్ర ఎంపీడీవోను కోరారు. తాను బాధ్యతతో సమావేశానికి సంబంధించిన సమాచారం వ్యక్తిగతంగా సిబ్బంది ద్వారా అందజేస్తూ, అధికారులకు ఫోన్లో కూడా సమాచారం తెలుపుతున్నామ ని ఎంపీడీవో చలం తెలిపారు. ప్రతి అధికారికి బాధ్యత ఉండాలన్నారు పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని మొల్లటి మొగ ఆరోగ్య కేంద్రంలో తలుపులు పగిలిపోవడం ఆరోగ్య కేంద్రం నిర్వహణపై మీడియాలో కథనాలు రావడం వైద్యాధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని సర్పంచ్ చెల్లి సురేష్ వైద్యాధికారులను నిలదీశారు. వైద్యాధికారిణి బదిలిస్తూ తలుపును స్థానికంగా అక తాయలు ఎవరో పగలగొట్టార ని తమ సొంత ఖర్చులు తో దానిని బాగు చేయించామని ఆ స్థానిక గ్రామ ప్రజలు ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. సూపర్వైజర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటింటి సర్వే చేస్తున్నామని నోటి, రొమ్ము, గర్భాసయ క్యాన్సర్లు బయటపడుతున్నాయని అటువంటి వారిని కాకినాడ జి జి హెచ్ కు సిఫార్సు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 21 న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సక్రమంగా నిర్వహించడం లేదని సర్పంచులు ఎంపీటీసీలు సమావేశంలో ప్రస్తావించారు. ముమ్మిడివరం నుండి అయినాపురం వరకు ఐదు కిలోమీటర్ల మేర మూడు కోట్ల 90 లక్షల రూపాయలతో రోడ్డును అభివృద్ధి చేస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు రోడ్ల వెంబడి ప్రజలకు ఇబ్బందులుగా ఉన్న చెట్లు కొమ్ములు తొలగించాలని ఎంపిటిసి సభ్యుడు వేణు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.



ముమ్మిడివరం హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూ కొబ్బరి పంటలో అంతర పంటలుగా కోకో ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని, ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐ కే పి ఏ పి ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మన డబ్బులు- మన లెక్కలు కార్యక్రమం జరుగుతుందని, గ్రూపు సభ్యుల ఆధార్ కార్డులు, వారి ఐ డి నెంబర్ ద్వారా వారి లోన్ వివరాలు, పొదుపు వివరాలు తెలుసుకోవచ్చని సంఘాలకు విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పల్లంకుర్రు లో డ్వాక్రా గ్రూపులలో కొన్ని సమావేశాలు పార్టీ కార్యకర్తల ఇంటి వద్ద పెడుతున్నట్లు తెలుస్తోందని ఇది మంచి పద్ధతి కాదని ప్రభుత్వ కార్యాలయంలో మాత్రమే అటువంటి సమావేశాలు పెట్టాలని, డ్వాక్రా గ్రూపు లకు సంబంధించి సమస్యలు ఉంటే స్థానికంగా పరిష్కరించుకోవాలి కానీ పోలీస్ స్టేషన్ కు వెళ్లే వరకు చేయడం మంచి పద్ధతి కాదని సర్పంచ్ అలివేణి కోరారు. అమలాపురం- పల్లంకుర్రు రూట్ లో ప్రయాణికులకు రద్దీ కి తగ్గట్టుగా సకాలంలో బస్సులు నడపాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ప్రాధాన్యత కలిగిన అంశాలైన ఖరీఫ్ దాన్యం కొనుగోలు, రబీలో వాడే విత్తనాలు గురించి, రబి పంటకు సాగునీటి సరఫరా, ముంపు సమస్య దాని పరిష్కారాలు వంటి వాటి గురించి పూర్తిస్థాయిలో చర్చించకుండా వచ్చామా వెళ్ళామా అన్నట్లు మాట్లాడడం జరిగిందని సభ్యులు మాట్లాడుకోవడం జరిగింది. కొంతమంది అధికారులు సమావేశాలకు రావాలి కనుక వస్తున్నాం అన్నధోరణి లో ఉన్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్న భావన ఎంత మాత్రం ఉండడం లేదు. అటవీశాఖ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చిన దాఖలాలు కూడా కనిపించలేదు. ఎన్ని సమావేశాల్లో ఎంపీడీఓ చలం అధికారులను హెచ్చరిస్తున్న సమావేశం పూర్తి కాకుండా నే అధికారులు వెళ్లిపోతున్నారు. దింతో సమావేశపు హాలు ఖాళీ కుర్చీలతో దర్శనం ఇస్తుంది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వెంకట చలం,తహసిల్దార్ రవి కిరణ్ ఏఈలు శ్రీనివాస్ సుబ్రమణ్యం,వేణు, పవన్, మాధవ్,ఏపీఎం శ్రీనివాస్ రాజు, ఎం ఈ ఓ లు, నామాల కృష్ణ మోహన్, ఎం వెంకటరమణ, డిప్యూటీ ఎంపిడిఓ నున్న శంకర్ నారాయణ, పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి లు, ఐ సి డి ఎస్ సిబ్బంది కార్యదర్శులు సొసైటీ అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి
జనరల్ 15
గురువారం 20, నవంబర్ 2025

## రైతుల ఖాతాల్లోకి రూ. 4.14 కోట్లు అన్నదాత సుఖీభవ నిధులు

**ఐటిడిఎ పి ఓ కె.రాములు నాయక్**



ప్రజాభూమి - బుట్టాయగూడెం

రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అన్నదాత సుఖీభవ నిధులు రూ. 4.14కోట్లు జమ అయ్యాయని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. బుట్టాయిగూడెం రైతు భరోసా కేంద్రంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ మండలంలోని 6096 మంది రైతులకు అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లో భాగంగా 4.14 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతీ రైతు కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 20,000 రూపాయలు సంవత్సరానికి జను చేస్తున్నట్లు వివరించారు. 2వ విడత నిధుల విడుదల కార్య క్రమాన్ని మండలంలో గల 682 రైతు సేవాకేంద్రాల నందు లైవ్ టెలికాస్ట్ ఏర్పా టు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చలపతిరావు, మండల వ్యవసాయా ధికారిణి ప్రియాంక, ఎంపీడీవో కె. జ్యోతి , కూటమి నాయకులు, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అందర్నీ ఆకట్టుకున్న వేషధారణ పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

నవంబర్ 14 నుండి నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక మారుతి థియేటర్ వద్ద గల శాఖా గ్రంథాలయంలో 6వ రోజు బుధవారం మహిళా సాధికారత కార్యక్రమంలో భారత ప్రధానిగా మన దేశానికి సేవలందించిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక డిఎన్ఆర్ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు గ్రంథాలయానికి విచ్చేసి తమ సందేశాలను అందించారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వేషధారణ ( ఫ్యాన్సీ డ్రెస్ ) పోటీలు నిర్వహించారు. స్థానిక బి వి ఆర్ ఎం గర్ల్స్ హైస్కూల్, పి ఎల్ కే హైస్కూల్స్, చింతలగరువు ప్రాథమిక పాఠశాల తదితర విద్యాసంస్థల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, గోపికమ్మ, సోదెమ్మ, రైతు బిడ్డ, పేపర్ గర్ల్, డాక్టర్ తదితర వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్, లైబ్రేరియన్ వర్ధనపు శాంతకుమారి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ పీతల వెంకట ఆనంద్ కుమార్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జి.సీతారాం, బైలా శ్రీధర్, సరిదే మాధవి, మజ్జి సన్యాసినాయుడు, పిఆర్ఓ ఎమ్. ఎన్. వి సాంబశివరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన మావోయిస్టుల వెంటనే విడుదల చేయాలి

**న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కె వి.రమణ**



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

అరెస్టు చేసిన మావోయిస్టులను వెంటనే కోర్టుకు హాజరపరచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కెవి. రమణ డిమాండ్ చేశారు. స్థానిక రామనర్సయ్య భవనంలో బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కెవి.రమణ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ మంగళవారం అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో జరిగిన ఎన్కౌంటర్ తరువాత విజయవాడ, ఏలూరు, కాకినాడ, కృష్ణాజిల్లాలలో 50 మంది వరకు మావోయిస్టులు, వారి సానుభూతి పరులను పోలీసులు అరెస్ట్ చేశారని, వారిని వెంటనే కోర్టులో హాజరపరచాలని డిమాండ్ చేశారు. గత రెండురోజులుగా జరిగిన రెండు ఎన్కౌంటర్లు అనుమానస్పదంగా ఉన్నాయని వాటిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బూటకపు ఎన్కౌంటర్లకు తావు లేకుండా చేయాలని, అరెస్ట్ చేసిన మావోయిస్టు నాయకులు సానుభూతిపరులు అమాయక ఆదివాసీలను వెంటనే కోర్టులో హాజరపరచాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు కారం రాఘవ, పిడిఎస్యు నాయకులు ఇ.భూషణం, బన్నే వినోద్, పి వై ఎల్ నాయకులు తగరం బాబురావు, కట్టం నాగేశ్వరరావు, అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి, ఉప సర్పంచ్ చింతల కృష్ణ, భాషా శ్యామ్, కె. రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

## దెందులూరులో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

దెందులూరు గ్రామంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో భాగంగా మండల రైతులకు మొత్తం నగదు రూపంగా గౌరవ దెందులూరు మండల శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు పాల్గొనగా బిజెపి తరఫున జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ సంఘం సంచాలకులు కట్నేని లక్ష్మీప్రసాద్ , దెందులూరు మండల అధ్యక్షురాలు చీకటి లక్ష్మీప్రసన్న , మందూరి బుజ్జి గోపాల్, శేఖర్, తోట ఆంజనేయులు, ఏసేబు, చీకటి ప్రభు తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన చించినాడ బ్రిడ్జి

**గోడ ఎత్తు పెంచాలని, సెక్యూరిటీ పెట్టాలని డిమాండ్**





ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ- దిండి గ్రామాల మధ్య వశిష్ట నదిపై ఉన్న చించినాడ వంతెన ఆత్మహత్యలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారింది. ఇటు చించినాడ వైపున గల పశ్చిమగోదావరి జిల్లా నుంచి, అటు తూర్పుగోదావరి జిల్లా నుంచి ఎంతోమంది ఈ బ్రిడ్జి నిర్మించిన దగ్గర నుంచి బ్రిడ్జిపై నుంచి వశిష్ట గోదావరి లోకి దూకి మరణిస్తున్నారు. గతంలో పశ్చిమ గోదావరికి చెందిన ఒక మాజీ సొసైటీ అధ్యక్షుడు, హెూటల్ యజమాని కూడా ఈ గోదావరిలో ఈ బ్రిడ్జిపై నుంచి దూకి గల్లంతయ్యారు. అలా దూకిన వారిలో కొందరి మృత దేహాలు లభ్యమవుతుందిగా కొందరి ఆచూకీ దొరకని పరిస్థితి నెలకొంది. తాజాగా తూర్పు గోదావరి నుంచి ఓ ఫైనాన్స్ వ్యాపారి భార్యతో గొడవ కారణంగా మంగళవారం అభం శుభం ఎరుగని ఇద్దరి చిన్నారులను గోదాట్లో తోసి తాను ఇక్కడే దూకేశాడు. ఈ విధంగా ఎంతోమంది ప్రాణాలను పోగొట్టుకోవడానికి ఈ బ్రిడ్జి కారణం అవుతుంది.

**గోదావరి బ్రిడ్జి సైడ్ వాల్ ఎత్తు పెంచాలి: లేదా సెక్యూరిటీ గార్డులను పెట్టాలి:**

చించినాడా - దిండి గ్రామాల మధ్య నదిపై ఉన్న బ్రిడ్జి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వారు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు పోగొట్టుకుంటున్నప్ప టకి అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. కావున వెంటనే ఈ పక్కనే ఉన్న బ్రిడ్జి పక్కనే ఉన్న సైడ్ వాల్స్ ఎత్తు మరో ఐదు అడుగులు పెంచాలని, దీనివల్ల గోదావరిలోకి ఎవరు దూకడానికి వీలు లేకుండా ఉంటుందని సూచిస్తున్నారు. అందువల్ల యుద్ధ ప్రాతి పదికన గోడ ఎత్తున పెంచడానికి అధికారులు గాని ప్రజాప్రతిని వెంటనే కృషి చేయాలని తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు కోరుతున్నారు. అలా కాని పక్షంలో 24 గంటలు ఈ బ్రిడ్జిపై సెక్యూరిటీ గార్డులు గాని, హెూంగార్డులను గాని కాపలా పెట్టాలని ఉభయగోదావరి జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి
- అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం పొల్నాటి బాబ్జి జడ్పిటీసీ జంగారెడ్డిగూడెం



ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అని టిడిపి రాష్ట్ర అధికార డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు జంగారెడ్డిగూడెం మండల జెడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి అన్నారు. ఈరోజు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా రెండో విడత నగదు జమ కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారిద్దరూ ముందుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఉపన్యాసాలు వీక్షించారు అనంతరం రైతులతో ప్రత్యేకంగా ముచ్చటించారు అనంతరం రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా దాసరి శేషు పొల్నాటి బాబ్జిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని రైతుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతు ఖాతాలో నగదు జమ చేస్తున్నారని మొదటి విడత కేంద్రం ఇచ్చిన రెండు వేలు రూపాయలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేలు కలిపి ఆగస్టు రెండు నా తేదీన మొత్తం 46, 85, 838 రైతులకు లబ్ది చేకూరిందని అలాగే రెండో విడత కూడా నేడు రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు అని అన్నారు మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్రంలో ఉన్న దాదాపు నాలపైఏడ్ లక్షల మందికి 6, 309.44 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసారని అన్నారు అలాగే దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన నాలుగు గంటలల్లోనే రైతులకు నగదు చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక కూటమి నాయకులు రాగాని శ్రీను తడికల దావీదు రాగాని రామకృష్ణ తాళ్లూరి వెంకటేశ్వరరావు తన్నీరు రామకృష్ణ కేదాసు శ్రీను తన్నీరు వెంకటేశ్వరరావు వీరమల్ల పోసుబాబు చెల్లారావు వ్యవసాయ సహాయకుడు మాధవ్ రైతులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా లక్ష దీపోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పంచారామ క్షేత్రం అయినా శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం బుధవారం సాయంత్రం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులందరూ దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. దేవస్థానం అంత దీపాల విలువలతో కలకల్లాడింది. దేవస్థానం ట్రస్ట్ బోర్డు కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, సూపర్ండెంట్ వాసు, ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రాజగోపాల స్వామి దేవస్థానంలో 108శాలి గ్రామాలతో పూజలు



ప్రజా భూమి ప్రతినిధి - నరసాపురం

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో ఏం చేసియున్న శ్రీ రాజగోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం సాయంత్రం ఏడు గంటల నుండి ఆలయ ప్రాంగణంలో 108 మంది భక్తులతో 108 సాలిగ్రామాలు 108 తులసి తులసిమొక్కలతో కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవు స్టానా కమిటీ చైర్మన్ రామవరపు శ్రీరామ్, ఈఓ కే రామచంద్రరావు, అర్చకస్వామి అంగరశ్రీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాకాడ రాజు కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సహకారం

**ఐదు లక్షల రూపాయల చెక్కులు అందించిన యువ నేతలు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ**



ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ లోని 6 వ వార్డులో తాపీ మేస్త్రీ కాకాడ రాజు ఇటీవల సోమవారం గ్రామం వద్ద 16వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తో జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారాలతో ప్రభుత్వం అందించిన నష్టపరిహారంగా 5 లక్షలు రూపా యలు కాకాడ రాజు కుటుంబ సభ్యులకు బుధవారం ఏలేశ్వరం టౌన్ టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ మూది నారాయణస్వామి చేతులా మీదగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కోణాల వెంకటరమణ పెంద్ర శ్రీను ఎండగుండి నాగబాబు అనంతరపు రాజు సామంతుల గోపి నడిపల్లి శివ సిహెచ్ సి వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు శంకర్ గెద్ద అప్పన్న బుర్ల మణికంఠ కాకర వెంకటరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## అన్నదాత సుఖీభవ కిషన్ పథకం ద్వారా రెండో విడత నిధులు జమ



ప్రజా భూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల జమ కార్యక్రమం ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్ సమావేశపు హాల్‌లో లైవ్ కార్యక్రమం నిర్వచడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో సుమారుగా 31,634 మంది రైతులకు 20.84 కోట్ల రూపాయలు లబ్ధి దారుల ఖాతాలో జమ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గున్నారు.

## మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ప్రభుత్వం ప్రోత్సాహం



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

మహిళలు అంత ఔత్సహిక వ్యాపార వేత్తలు గాను, పారిశ్రామిక వేత్తలు గాను తయారు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చడం, నిర్వహణ విషయాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం వాణిధర రావు తాళ్లపూడి మండలం వెలుగు కార్యాలయంలో మహిళ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఏ.పి.ఎం మంగాయమ్మ అద్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో జి.ఎం మాట్లాడుతూ, ఆహార ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలకు 1 నుండి 10 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు అందించే అవకాశం ఉందని, కుటీర పరిశ్రమల స్థాపన, నిర్వహణకు అవసరమైన విధానాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రతినిధి సూర్య ప్రకాష్, డి.ఆర్.పి. రాజశేఖర్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## తూర్పులక్ష్మీపురం గ్రామంలో స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ పాల్గొన్న ఎంపీడీవో రవికుమార్ వర్మ




ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం తూర్పులక్ష్మీపురం గ్రామంలో స్వామిత్వ ప్రత్యేక గ్రామసభను కార్యదర్శి ఆర్. వీరబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి రవికుమార్ వర్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ గ్రామసభ ద్వారా గ్రాములో పలు అంశాలపై స్థానిక నాయకులు ప్రజలతో చర్చించారు. స్వామిత్వ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ స్వామిత్వ పథకం ద్వారా గ్రామ కంఠంలో గల ఇంటి యజమానులకు శాశ్వత హక్కుదారు పత్రం మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో రవికుమార్ వర్మ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇజ్జనగిరి ప్రసాద్ ఉప సర్పంచ్ బూర్లు అప్పారావు వార్డ్ సభ్యులు నైనాలశెట్టి బృహత్ రౌతు శ్రీనివాస్ తురాల అప్పలరాజు వీరంరెడ్డి తాతబ్బాయి గంగిసేటి సత్యనారాయణ, పంతం చక్రవర్తి ఐసీడీయస్ వెలుగు సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

గురువారం 20, నవంబర్ 2025

# సేంద్రీయ వ్యవసాయంతో రైతన్నలకు మేలు




- ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాలో నిధులు జమ
- రైతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి
- రాష్ట్రవ్యాప్తంగా రూ.3135కోట్లు, ఒక్క కొత్తపేట నియోజకవర్గంలో రూ.15.26 కోట్ల జమ
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం అన్నదాతలకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా రైతులతో సమావేశమై వారితో మాట్లాడారు. వారి సాధక బాధకాలను విన్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఎం కిసాన్ నిధుల విడుదల సందర్భంగా ప్రధాని మోడీ ప్రసంగాన్ని రైతులతో కలిసి తిలకించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి విన్నారు. తరువాత జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్ల రూపాయలు జమ చేసిందని తెలిపారు. రెండవ విడతలో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.792.09కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2342.92 కోట్లుగా ఉందన్నారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2వేలు, రాష్ట్ర వాటా రూ.5వేలు చొప్పున మొత్తం రూ.7 వేలు జమ చేసిందన్నారు. ఆగస్టులో మొదటి విడత, నవంబర్లో ఈ దఫా రెండో విడత మొత్తం పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.6309.44 కోట్లను రైతుల ఖాతాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేశాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలతో కలిపి రూ.14,500 జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా జగన్ కేవలం రూ.7500 మాత్రమే జమ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు సారధ్యంలో రూ.20 వేల రూపాయలు ఒక్కొక్క రైతు కుటుంబం ఖాతాలో ఏడాదికి జమ చేస్తున్నామన్నారు. ఇందులో రాష్ట్రం వాటా రూ.14వేల రూపాయలుగా తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 23,018 మంది రైతులకు గాను రూ.15.26 కోట్లు జమచేశామని తెలిపారు. ఇందులో కొత్తపేట మండలంలో 6497 మంది రైతులకు గాను రూ. 4.22 కోట్లు, రావులపాలెం మండలంలో 5003 మంది రైతులకు గాను రూ.3.22 కోట్లు, ఆత్రేయపురం మండలంలో 5243 మంది రైతులకు గాను రూ. 3.56 కోట్లు ఆలమూరు మండలంలో 6275మంది రైతులకు గాను రూ. 4.26 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ భూములు కొరత ఉన్నందున పరిశ్రమలు పెట్టడానికి ఎక్కువగా అవకాశాలు లేవని అన్నారు. వ్యవసాయాధారిత జిల్లా కావడంతో సేద్యం పైనే ఎక్కువమంది ఆధారపడి ఉన్నారని అన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు పురుగుమందులు వాడటం వల్ల క్యాన్సర్, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు పెరిగిపోతుందన్నారు. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. యూరియా అధికంగా వాడటం కూడా క్యాన్సర్ ముప్పుకు కారణం అవుతుందని ఆధునిక పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా మనం అందరం మేల్కోవాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పండించవచ్చన్నారు. అన్నదాతలు సాగులో అధునాతన పద్ధతులను అనుసరించాలన్నారు. వరి,అరటి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. అంతర పంటలను సైతం సాగు చేయాలన్నారు. డ్రోన్ల ద్వారా మందులు,ఎరువులు పిచికారీ చేయడం వల్ల వాటి వృథా తగ్గడంతో పాటు కూలీల ఖర్చు, సాగు తగ్గుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 90% బిందు సేద్యంపై సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రోన్లతో సాగు ఖర్చు తగ్గుతుందని, డ్రోన్ల కొనుగోలుపై సబ్సిడీ సైతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడు నగదు జమ ఏదో తెలిసేది కాదన్నారు. సేంద్రీయ పంటలపై అవగాహన కల్పించడానికి నియోజకవర్గంలోని 4 మండలాల్లో ప్రకృతి సేద్యంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రావులపాలెం, కొత్తపేటల్లో సేంద్రీయ ఆహార ఉత్పత్తులు అమ్మేలా రిటైల్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆక్వా జోన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ విజేతలో ఇందిరా గాంధీ జయంతి



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

భారత దేశపు 3వ ప్రధానిగా సమర్థవంతంగా పనిచేసి, దేశ సమగ్రతకు సమైక్యతకు పాటుపడి, గరీబో హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించి ఉక్కు మహిళాగా పేరుగాంచిన ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని శ్రీ విజేత హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల అకాడమీక్ ఇంచార్జి ఎం కరుణ, ఇందిరా గాంధీ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. మహిళా ప్రధానిగా దేశానికి సమర్థమైన పాలనను అందించి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్, విజయ్, గంగారత్నం, సలోమి, సాయి, కిరణ్మయి, హేమ, చంద్రిక పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రసంగం స్క్రీన్ పై ప్రదర్శన



ప్రజా భూమి ప్రతినిధి - అమలాపురం

రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ వస్తున్నాం.. ఇప్పటికే మొదటి విడతలో రైతు ఖాతాలో రూ. 7 వేలు జమ చేశాం.. రైతులకు ఏడాదికి రూ. 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం: సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని స్క్రీన్ పై ప్రదర్శించారు. ఏ కార్యక్రమం ఎర్ర వంతెన వద్ద గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీ మతుకుమిల్లి భరత్ హాజరు అయ్యారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, నాయకులు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, గోడి సత్తిబాబు రాజు, కర్రి దత్తుడు, రాజులపూడి భీముడు, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 10 అడుగుల తాసుపాము చూసి భయభ్రాంతులకు గురైన ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తాళ్లపూడి గ్రంధాలయ వీధిలో 10 అడుగుల త్రాచు పామును పట్టుకున్న సంఘటన జరిగింది. గ్రామంలో ఖాళీ స్థలాల్లో ఎక్కడికక్కడ మొక్కలు, తుప్పలు పెరిగిపోవడం, పాములకు విష జంతువులకు నెలవుగా మారుతున్నాయి. పంచాయతీ పరిధిలోని నివాసాల సమీపం లోని పలు ఖాళీ ప్రాంతాల్లో సైతం మొక్కలు చెట్లతో నిండి పోయిన ప్రదేశాలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. ఖాళీ స్థలాల్లో విష జంతువులు సంచరించే పరిస్థితులు, అలాగే దోమలు పెరిగే అవకాశాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యం లోనే అతి పెద్ద త్రాచు పాము పట్టుబడింది.

## వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారికి భారీగా హుండీ ఆదాయం

### 27 రోజులకు 1.59 కోట్ల ఆదాయం



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి మొత్తం రూ.1,30,38,579లు ఆదాయంగా లభించింది. అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.29,06,170 ల ఆదాయం లభించింది. మొత్తం 27 రోజులకు గాను రూ1,59,44,749 లు ఆదాయంగా లభించినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు. నగదుతో పాటు 15 గ్రాముల బంగారం, 910 గ్రాముల వెండి కానుకలుగా లభించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 8 దేశాలకు చెందిన 35 విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణాధికారిగా అమలాపురం దేవాదాయ శాఖ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, తనిఖీదారుగా జె రామలింగేశ్వరరావు, వై వి వి సత్యనారాయణ, వెల్ల గ్రూప్ శ్రీ దేవాలయాల తదితరులు వ్యవహరించారు. అర్చక స్వాములు, గ్రామస్తులు, పత్రికా ప్రతినిధులు, శ్రీవారి సేవకులు, దేవస్థానం సిబ్బంది, హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ వ్యాపారస్తులతో భేటీ



ప్రజా భూమి ప్రతినిధి - కుక్కునూరు

రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలనే ఉద్దేశంతో సిపిఐ ఎం ఎల్ ప్రజాపంద పార్టీ బుధవారం నాడు స్థానిక చర్చ్ హాస్టల్ లో జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ కార్యదర్శి చంద్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు పత్తి క్వింటాల్ 14 వేల రూపాయలు ఇవ్వాలని విదేశాల నుండి పత్తి దిగుమతిపై ట్రంపతో నరేంద్ర మోడీ ఒప్పందం చేసుకొని 11% పన్ను రద్దు చేశారని దీనివలన భారతదేశంలో ఉన్న పత్తిని కొనుగోలు చేసే పరిస్థితి లేదని విదేశీ దిగుమతి వలన భారతదేశంలో ఉన్న బడా కార్పొరేట్ జౌళీ పరిశ్రమలు లాభపడతాయని రైతు సమగ్ర పంటల ధరలు మద్దతు ధర చట్టం చేయడంలో విఫ్లవం అయినాయని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర క్వింటాల్ పత్తికి 8110 వరికి ఏ గ్రేడ్ 2,398 వరి సాధారణం 2389 సరిపోదని ఆన్లైన్లో పట్టా పాస్ పుస్తకం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే నిబంధన ప్రభుత్వం విధించిందని పత్తి రైతులపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వివక్షిత చూపిస్తుందని అపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట కొనుగోలులో రైతుకు అనేక కష్టాలు ఉన్నాయని ఈ క్రాప్ తో సంబంధం లేకుండా పంట మొత్తం కొనుగోలు చేయాలని సిసిఐ రేట్లు అమలు చేసేంతవరకు పత్తి కొనుగోలు ఆపాలని వ్యాపారస్తులను కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బాచినేని సత్యనారాయణ పార్టీ మండల కార్యదర్శి డివిజన్ నాయకులు కంగారు కన్నయ్య మున్ని సుభద్ర జోగయ్య వ్యాపారస్తులు ఫరీద్ బాబా వెంకటరెడ్డి రామిరెడ్డి రమణారెడ్డి రాజారావు విశ్వేశ్వరరావు గుప్తా లత తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం గ్రామంలో కోటి సంతకాల సేకరణ

### రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం జరిగింది. అనంతరం రావులపాలెం జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు విషయం తెలుసుకుని స్వచ్ఛంధంగా సంతకాలు చేయటానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, చిర్ల అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో రైతు సేవా కేంద్రం లో అన్నదాత సుఖీభవ మరియు పి. యం కిస్సాన్ ప్రత్యేక్ష ప్రసారానికి రైతులు, కూటమి నాయకులు హాజరై ప్రభుత్వం చేపడుతున్న విధానాలను తెలుసుకున్నారు. ప్రతి రైతు ఎకౌంట్లో రైతు సంక్షేమమే ధ్యేయంగా 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదలయ్యాయి. రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు రెండో విడతగా జమ చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు. ఇది రైతు ప్రభుత్వమని రైతుకి అండగా ఉంటూ రైతుకి కావలిసిన సౌకర్యాలు కల్పించటం మా ప్రభుత్వ బాధ్యతని కూటమి నాయకులు తెలిపారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మొదటి రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి - కుప్పం

మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలే కానీ అద్భుతాలు సృష్టిస్తారని నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా బలోపేతం అవడం కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా స్థాపించారని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా తొలి రోజు మహిళా పారిశ్రామిక వేత్తలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు.

**ఎలీప్ కృషి అభినందనీయం**

మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ కృషి ఎంతో ఉంది. రమాదేవి ఆమె టీం సభ్యులందరూ ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చంద్రబాబు చేతుల మీదుగా ఎలీప్ ప్రారంభమైంది. ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగింది. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారై మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. మహిళా శక్తి అనేది చాలా గొప్పది. కుప్పం నియోజకవర్గంలో ALEAP సంస్థ బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎంతోమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు.

**డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు**

చంద్రబాబు మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకొచ్చారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలనేదే ఆయన ఆశయం. మహిళా గ్రీన్ పార్క్ మరియు మహిళా శక్తి భవన్ అనే రెండు ఉమెన్ ముఖ్యమైనవి కుప్పానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు ఎదగాలి. రమాదేవి చెప్పినట్లుగా 14 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు మహిళలకు ఉపయోగపడతాయి. ఈ ప్రాసెసింగ్లో ఈ ట్రైనింగ్ ప్రాజెక్టు అనేదాన్ని రమాదేవిగారు ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో మీరు శిక్షణ పొందిన తరువాత మీకు దేనిపై ఆసక్తి ఉందో తెలిపితే వారు మీకు అందులో శిక్షణ ఇస్తారు. దీనిపై ఏకాగ్రత కనబరచాలి. అన్నీ చంద్రబాబుగారో, ఇతరులో చూసుకుంటారని మీరు అనుకోకూడదు. మీకు కూడా ఆసక్తి ఉండాలి. నాకు ఇది అవసరం, నేను ఈ పని చేయగలను అని మీరు అనుకోవాలి. ఏదో శిక్షణ తీసుకుంటున్నామంటే తీసుకుంటున్నామనే భావన మీలో కలగకూడదు. పెద్ద ప్రాజెక్టుగా తయారౌతుంది. మహిళల్లో ఆసక్తి పెరగాలి. మీలో స్ఫూర్తి రావాలి. స్ఫూర్తి వస్తేనే మహిళలు ముందుకు వెళ్లగలరు. ట్రైనింగ్ ఇచ్చినా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది. స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా మన గోల్స్ ను చేరుకోవడానికి జీవిస్ అనసూయ డెయిరీ ప్రొడెక్ట్స్ వంటివి అనేకం వచ్చాయి. ఇంకా రావాలి. ఎటువంటి పరిస్థితుల్లో మీరు డ్రాప్ అవుట్ అవ్వకూడదు. కష్టాలను ఫేస్ చేయాలి. ఫ్యామిలీలో, బిజినెస్ లో అనేక సమస్యలు ఎదురౌతుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. గృహిణిగా ఉండిపోవాలనే భావన వీడాలి. ఆ కాలం వేరు, ప్రస్తుత పరిస్థితులు వేరు. నేటి యుగంలో మహిళలు కూడా బాగా చదువుకొని ఉద్యోగాలు చేస్తూ వారి కాళ్ల మీద వారు బతుకుతున్నారు. ధైర్యంగా పని మొదలుపెట్టాలిగానీ విజయం తప్పక వరిస్తుంది అని అన్నారు... ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. అనంతరం మల్లప్పకొండపై కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

